ఇదే మన తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైంది
తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైంది

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 246 పేజీలు : 10+4 వెల : 6.50

# ఇదే మన తెలంగాణ



## మహానగరాన్ని సంకల్పించాం
## విశ్వనగరాన్ని నిర్మించాం

తెలంగాణ ప్రగతి పథంలో పయనిస్తున్నది. రాష్ట్ర ప్రగతితోనే తెలంగాణ ప్రజల అభివృద్ధి సాధ్యమని మనసా, వాచా, కర్మణా నమ్మి నడిచింది తెలంగాణ ప్రభుత్వం. దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన స్వరాష్ట్ర పోరాట సారథి, ప్రియతమ ముఖ్యమంత్రి **శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు** గారి ముందుచూపే నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష.

తెలంగాణ మారుమూల పల్లెలను కూడా రాష్ట్ర రాజధానితో అనుసంధానం చేయాలన్న ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో పెట్టింది. రహదారులు, మౌలిక వసతుల కల్పనతో నగర ప్రజల ఆశలకు రెక్కలు తొడిగింది.

సమగ్ర, సమ్మిళిత, సమీకృత, సమతుల్య అభివృద్ధే అంతిమ లక్ష్యంగా, మానవతా విలువలతో పాలన కొనసాగిస్తున్నాం.

అదే స్ఫూర్తితో, అవే విలువలతో నాలుగు వందల యేండ్ల చరిత్ర గల హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుకున్నాం.

**తెలంగాణ రాష్ట్రం సుసంపన్నమైంది**
**తెలంగాణ ప్రజల స్వప్నం సాకారమైంది**

జారీ చేసినవారు : స్పెషల్ కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



# భావితరాల భాగ్యప్రదాతగా పురోగమిస్తున్నది మన హైదరాబాద్

# ఇదే మన తెలంగాణ



## మహానగరంలో మరింత సాఫీగా ప్రయాణం

*అభివృద్ధికి ఆనవాళ్ళుగా రహదారులు*

- వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు (ఎస్.ఆర్.డి.పి) కింద 36 ప్రాజెక్టుల పూర్తి (ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు, ఆర్వోబీలు, ఆర్యూబీలు)
- అంతర్జాతీయ ప్రమాణాలతో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి
- ట్రాఫిక్ కష్టాలు తీర్చడానికి కొత్త లింక్ రోడ్లు.. మూసీ నదిపై 15 వంతెనల నిర్మాణానికి శంకుస్థాపన



## నగర రవాణా వ్యవస్థలో విప్లవాత్మక మార్పు

*హైదరాబాద్ మెట్రోరైలు*

- దేశంలోనే రెండవ అతిపెద్ద మెట్రో రైలు వ్యవస్థ
- మెట్రోరైలులో రోజూ 5 లక్షల మంది ప్రయాణం
- మూడు కారిడార్లలో 69 కిలో మీటర్ల లైను
- రాయదుర్గం నుంచి విమానాశ్రయానికి మెట్రోరైలు విస్తరణ పనులు ప్రారంభం
- 400 కిలోమీటర్ల మేరకు విస్తరణ ప్రణాళికలు



## అధునాతన పోలీసు వ్యవస్థ

*ప్రజాభద్రతే మన ప్రభుత్వ ప్రాధాన్యత*

- రాష్ట్ర ప్రజల భద్రత కోసం సమీకృత నిఘా వ్యవస్థగా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ (సీసీసీ) నిర్మాణం
- సర్వహంగులతో హైదరాబాద్ కమీషనరేట్
- విపత్తుల సమయంలో ఇతర శాఖలతో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ సమన్వయం



## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు

*అర్బన్ మిషన్ భగీరథ*

- హైదరాబాద్ త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు 62 రిజర్వాయర్లు, 2,100 కిలోమీటర్ల పైపులైన్ నిర్మాణం
- నగరానికి నిరంతర నీటిసరఫరాకు నాగార్జునసాగర్ వద్ద సుంకిశాల ఇన్‌టేక్ ప్రాజెక్ట్ నిర్మాణం
- కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుల ద్వారా జంట నగరాలకు త్రాగునీరు
- ప్రతి ఇంటికి ఉచితంగా 20,000 లీటర్ల త్రాగునీటి సరఫరా





## పెట్టుబడులకు స్వర్గధామం

*తెలంగాణ పారిశ్రామిక ప్రగతి TS ఐ-పాస్*

- టీఎస్ఐపాస్ - పరిశ్రమల అనుమతులకై సింగిల్ విండో విధానం
- 24,000 పరిశ్రమలకు అనుమతులు
- రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడుల రాక
- 9 జిల్లాలలో 109 పారిశ్రామిక వాడలు, ఆహార శుద్ధి మండలాలు
- 2014 లో రూ. 57, 258 కోట్లుగా ఉన్న ఐటీ ఎగుమతుల విలువ 2023 సరికి రూ. 2,41,275 కోట్లు




## ప్రతి పౌరుడికి రక్షణ, రాష్ట్రంలో సుస్థిర శాంతి

*ప్రశాంత హైదరాబాద్ నగరం*

- హైదరాబాద్ నగర మహిళల భద్రత కోసం 100 షీ టీమ్స్
- మహిళలు, పిల్లలపై లైంగిక, భౌతికదాడులను అరికట్టేందుకు భరోసా సహాయక కేంద్రాలు
- పోలీసులకు ఆధునిక సదుపాయాలు, శిక్షణ
- గత 9 ఏండ్లలో కర్ఫ్యూ, మత ఘర్షణలు అన్న మాటలు వినిపించని పాలన
- రోడ్డుభద్రత, ట్రాఫిక్ నిర్వహణ, షీ టీమ్స్, భరోసాకేంద్రాలు, CCTV ప్రాజెక్టులకు ప్రతిష్ఠాత్మక SKOCH అవార్డులు



## స్వచ్ఛ హైదరాబాద్

*హైదరాబాద్ మురుగుకు శాశ్వత పరిష్కారం*

- 100 శాతం మురుగు శుద్ధి వసతి కలిగిన నగరం కానున్న హైదరాబాద్
- 1,259 MLD సామర్థ్యంగల 31 మురుగు శుద్ధి ప్లాంట్లు నిర్మించనున్న హైదరాబాద్ జలమండలి
- నగరంలో పరిశుభ్రత కోసం వివిధ ప్రాజెక్టుల అమలు



## ఆవిష్కరణల గమ్యస్థానం

*అంకుర సంస్థల రాజధాని హైదరాబాద్*

- టీ హబ్, టీఎస్ఐసీ, వీ హబ్, టీ వర్క్స్, రిచ్ మరియు టాస్క్ వంటి సంస్థల ఏర్పాటుతో పటిష్ట ఆవిష్కరణల వ్యవస్థ
- సిద్ధమవుతున్న ప్రపంచపు అతి పెద్ద ఆవిష్కరణల ప్రాంగణం
- ఆవిష్కరణ సంస్కృతికి అత్యధిక ప్రోత్సాహం



## అభివృద్ధిలో ప్రపంచ నగరాలతో పోటీ

*హైదరాబాద్ నగరానికి అవార్డుల పంట*

- భారతదేశంలో అత్యంత నివాసయోగ్యమైన నగరంగా మెర్సర్ సంస్థచే వరుసగా 5 సార్లు ఎంపికైన హైదరాబాద్
- ప్రపంచ హరిత నగరంగా 2022లో AIPH గుర్తింపు
- హైదరాబాద్ ను ప్రపంచ వృక్ష నగరంగా గౌరవించిన అర్బర్ డే ఫౌండేషన్
- అంతర్జాతీయ సుందర కట్టడాల విభాగంలో ఐదు గ్రీన్ ఆపిల్ అవార్డులు

జారీ చేసినవారు : స్పెషల్ కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

16న వరంగల్లులో బిఆర్ఎస్ మేనిఫెస్టో వెల్లడి 7లో
అంగన్వాడీల సమ్మె విరమణ 9లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఖమ్మం fb.com/vaartha

PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-10-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 246 పేజీలు : 10+4 వెల : 6.50


# కృష్ణ నీటిపై రెండో ట్రిబ్యునల్


బుధవారం న్యూఢిల్లీలో కేబినెట్ నిర్ణయాలు మీడియాకు వెల్లడిస్తున్న కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అనురాగ్ ఠాకూర్


తెలంగాణ, ఏపి మధ్య జల వివాద పరిష్కారానికి కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం

రాష్ట్రంలో పసుపు బోర్డు, గిరిజన వర్సిటీకి కూడా కేంద్ర కేబినెట్ ఆమోదం

'ఉజ్వల' పథకం వంటగ్యాస్‌పై సబ్సిడీ పెంపు.. ఇక రూ.603కే సిలిండర్

కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, అనురాగ్ ఠాకూర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** బుధవారంనాడు సమావేశమైన కేంద్ర కేబినెట్ తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తెలంగాణలో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు ములుగులో సమ్మక్క సారక్క కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. తెలంగాణలో గిరిజనుల ఉన్నత విద్య కోసం ఈ వర్సిటీని రూ.889.07 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర కేబినెట్ నిర్ణయాలను కేంద్ర మంత్రులు అనురాగ్ ఠాకూర్,కిషన్‌రెడ్డి ఢిల్లీలో మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో కేంద్రం గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తోందని వివరించారు. తెలంగాణలో 9.08 శాతం మంది గిరిజనులు ఉన్నారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. 2011 గణాంకాల ప్రకారం గిరిజన అక్షరాస్యత 49.51 శాతం అని, కేంద్ర విద్యా శాఖ ద్వారా రూ.889 కోట్లతో గిరిజన వర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్లు... తద్వారా తెలంగాణలోని గిరిజనులకు లబ్ది చేకూరుతుందని చెప్పారు. విశ్వ విద్యాలయం ద్వారా గిరిజనుల హక్కులు,సంస్కృతి పరిరక్షణకు కృషి చేస్తున్నామని వెల్లడించారు.గిరిజన యూనివర్సిటీకి ≫7



## రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

క్వాంటమ్ డాట్‌లపై వినూత్న పరిశోధనలకు అత్యున్నత పురస్కారం

**స్టాక్‌హోం, అక్టోబరు 4:** వివిధ రంగాల్లో ఈ యేడాది నోబెల్ పురస్కారాలను ప్రకటిస్తున్న స్వీడిష్ అకాడమీ ఆఫ్‌సైన్సెస్స్ బుధవారం రసాయన శాస్త్రంలో నోబెల్ అవార్డును ప్రకటించింది. అయితే అధికారిక ప్రకటనకు ముందే వారు పేర్లు స్వీడన్ మీడియాలో రావడం కలకలం రేపింది. ఈ సంవత్సరం ముగ్గురు సైంటిస్టులను ఈ అవార్డు వరించింది. అమెరాకాకు చెందిన మౌంగి బవెండి, లాయిస్ ≫7

## తెలంగాణ మొత్తం ఓటర్లు.. 3,17,17,389

తుది జాబితా రెడీ

పురుషులు 1,58,71,493, మహిళలు 1,58,43,339

ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,557, సర్వీసు ఓటర్లు 15,338



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఓటర్ల తుది జాబితాను కేంద్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 3,17,17,389 మంది ఓటర్లు ఉన్నట్లు కమిషన్ వెల్లడించింది. వీరిలో పురుష ఓటర్లు 1,58,71,493 కాగా... మహిళా ఓటర్లు 1,58,43,339గా ఉన్నారు. వీరు కాకుండా ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 2,557గా ఉన్నారు. ఈ ఏడాది జనవరితో పోలిస్తే 5.8శాతం ఓటర్ల సంఖ్య పెరిగినట్లు ఈసీ తెలిపింది. సెప్టెంబర్ 28 నాటికి రాష్ట్రంలో 17,01,087 మంది కొత్తగా ఓటును నమోదు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 6.10 లక్షల మంది ఓట్లను తొలగించినట్లు కేంద్ర ఎన్నికల కమిషన్ వెల్లడించింది. ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి 998:1000గా ఉంది. మరోవైపు ఈ ఎన్నికల్లో 80 ఏళ్ల పైబడిన వయోవృద్ధులు ఇంటి వద్ద నుంచే తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు నిర్ణయం వెలువడింది. ఇంటి వద్ద నుంచే ఓటు హక్కును వినియోగించుకునే 80 ఏళ్ల పైబడిన వృద్ధులు... పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాల్సి ఉంది. ఈ విధానాన్ని వచ్చే ఐదు రాష్ట్రాల ఎన్నికల నుంచి అమలు చేయనున్నట్లు సీఈసీ తెలిపింది. 18-19 సంవత్సరాల మధ్య వయసు వారు 8,11,640 మంది ఓటర్లు నమోదయ్యారు. 6,10,694మంది మరణించినకారణంగా వారిపేర్లుతొలగించారు. 5,80,208 ఓటర్లకు ≫7

## జాకీ పెట్టినా బిజెపి లేవదు

కాంగ్రెస్, బిజెపికి ఓటేస్తే మోరీలో వేసినట్లే..

కృష్ణాజలాల పంపిణికి ట్రిబ్యునల్ ఏర్పాటు తెలంగాణ విజయం

త్వరలోనే ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే మేనిఫెస్టో

ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు


కొత్తకోట బహిరంగ సభలో మంత్రి హరీష్‌రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, అక్టోబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణలో బీజేపీకి క్యాడర్ లేదని, కాంగ్రెస్‌కు లీడర్లు లేరని బీజేపీ జాకీ పెట్టి లేపినా లేవదని ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటనలో భాగంగా కోస్గి,మక్తల్, కొత్తకోటలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపన చేశారు. వనపర్తి జిల్లా మదనాపూర్‌లో 136డబుల్ బెడ్ రూం ఇళ్లను ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవం చేశారు. కొత్తకోటలో దేవరకద్రకు సంబంధించిన 100 పడకల ఆసుపత్రి, కొత్తకోటలో 30 పడకల ఆసుప్రత్రి,కొత్తకోట మున్సిపాలిటీలో రూ.12 కోట్ల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. నారాయణపేట జిల్లా మక్తల్‌లో రూ.34కోట్లతో 150పడకల ఆసుపత్రి, అగ్నిమాపక కేంద్రం ప్రారంభం, రూ. 1.56కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రూ.72లక్షలతో మార్కెట్ కమిటీ కార్యాలయం పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. తొమ్మిదేళ్లుగా కృష్ణ ట్రిబ్యునల్ ఏర్పాటు చేసి కృష్ణ నది నికర జలాల వాటా పంచమని కేంద్ర ప్రభుత్వానికి కోరగా ఎట్టకేలకు బుధవారం కేంద్ర క్యాబినేట్ ద్వారా కృష్ణ ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికే కృష్ణా నది పై ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని ఇక పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతలకు నికర జలాలు వస్తాయని, అప్పుడు ఉమ్మడి పాలమూరులోని ప్రతి గుంట భూమికి సాగునీరు వచ్చి మరో కోనసీమగా మారబోతుందన్నారు. సంవత్సరంలోపు పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి ప్రతి గుంటకూ సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. రెండేండ్లు కరోనా ఉన్నా రైతుబంధు ఆపలే..జీతాలుబందుపెట్టయినా రైతుబంధు ఇవ్వమన్నారు. ఇవాల కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కరెంట్ బంద్ అయింది, ఉచిత బస్సులు బంద్ అయిందని, ఐదు గ్యారంటీలు అమలవుతలేవని వాపోతున్నారని చెప్పారు. కేసీఆర్ 24గంటల కరెంట్ కావాలా కాంగ్రెస్ 3గంటల కరెంట్ కావాలా చెప్పాలన్నారు. రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందన్న రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపన చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఉచిత కరెంట్ అంటే ఉత్త కరెంట్ అయింది.. చంద్రబాబు వ్యవసాయం దండగా ≫7

## ఆర్టీసీ ఉద్యోగులకు 4.8% మరో డిఎ

పెండింగ్ డిఎలు కూడా మంజూరు

**హైదరాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలు అన్నింటినీ (డీఏ) మంజూరు చేసినట్లు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ ఏడాది జూలై నుంచి ఇవ్వాల్సి ఉన్న 4.8 శాతం డీఏను కూడా సిబ్బందికి మంజూరు చేయాలని యాజమాన్యం తాజాగా నిర్ణయించిందని వెల్లడించారు. అక్టోబర్ నెల వేతనంతో కలిపి ఈ డీఏను సిబ్బందికి చెల్లిస్తున్నట్లు ప్రకటించారు. టీఎస్ఆర్టీసీ ఉద్యోగులు కష్టపడి పనిచేస్తున్నారు, ప్రయాణికులకు మెరుగైన నాణ్యమైన సేవలు అందిస్తూ వారిని క్షేమంగా సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్నారని పేర్కొన్నారు. సంస్థ వృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమనీ, ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్న సంస్థ క్లిష్ట పరిస్థితుల్లోనూ 2019 నుంచి విడతల వారీగా ఇప్పటివరకు 9 డీఏలను మంజూరు చేసిందన్నారు. తాజాగా డీఏ మంజూరుతో అన్ని డీఏలను సంస్థ ఉద్యోగులకు చెల్లించిందని తెలిపారు.

## ఆప్ ఎంపి సంజయ్ అరెస్టు

కీలక మలుపు తిరిగిన ఢిల్లీ లిక్కర్ స్కాం

**హైదరాబాద్, అక్టోబర్ 4, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం బుధవారం అనూహ్య మలుపు తిరిగింది. ఈ కేసులో మొదటి నుంచి ఢి ల్లీలో అధికారంలో వున్న ఆప్ పార్టీని టార్గెట్ చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్) తాజాగా ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు సంజయ్ సింగ్ (51)ను అ రెస్టు చేసింది. బుధవారం ఉదయం నుంచి సంజయ్ సింగ్ ఇంట్లో సోదాలు నిర్వహించిన ఈడీ అధికారులు ఈ సందర్భంగా ఆయన ఇంట్లో పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు సంజయ్ సింగ్‌ను కొన్ని గంటల పాటు విచారించారు. విచారణ అనంతరం సంజయ్ సింగ్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. ఓవైపు స ం జయ్ సింగ్ ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు చేస్తున్న సమయంలో ఆయన ఇంటి వద్ద ఈడీకి వ్యతిరేకంగా ఆప్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆప్ కార్యకర్తలను నిలువరిం చేందుకు ఢిల్లీ పోలీసులు వంద మంది వరకు అదుపులోకి తీసుకున్నారు. కాగా లిక్కర్ స్కాంలో ఈడీ అధి కారులు ఇప్పటి వరకు ≫7

## బాలీవుడ్ హీరో రణ్‌బీర్‌కపూర్‌కు ఇడి సమన్లు

ఎల్లుండి విచారణ



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు జారీ చేసింది. ఓ ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ నెల 6న విచారణకు హాజరు కావాలని ఇడి పేర్కొంది. ≫7

## కెసిఆర్ ఎన్‌డిఎలో చేరాలనుకున్న మాట వాస్తవమే

దళితుడిని సిఎం చేస్తానన్నారు..

బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్



**హైదరాబాద్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్‌డిఏలో చేరాలనుకున్న మాట వాస్తవమేనని బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విశ్వాసానికి మారుపేరు మోడి అయితే, విశ్వాస ఘాతకానికి మారుపేరు కెసిఆర్ అన్నారు. కవితను గెలిపిస్తే వంద రోజుల్లో నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. ఈ నాటికి ఫ్యాక్టరీ తెరవలేదన్నారు. కెసిఆర్ ఏ విషయాన్నైనా ప్రజలను నమ్మించే నైపుణ్యవంతుడు అన్నారు. కెసిఆర్ రెండు నాలుకల ధోరణి అవలంభిస్తున్నాడన్నారు. రామగుండ ఫ్యాక్టరీని బిజెపి మేనిఫెస్టోలో పెట్టలేదన్నారు. ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని అడగాలి తప్పితే, ప్రధాని ఫోటోను చించివేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. బిఆర్ఎస్ నేతలు సంస్కార వంతులైతే మోడి బొమ్మ ఎందుకు పెట్టలేదన్నారు. రైతులకు ఎరువుల కోరత లేకుండా చేశారన్నారు. ప్రధానిని కెటిఆర్ చీటర్ అంటూ వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. దళిత ముఖ్యమంత్రి, దళితబంధు, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తామని చెప్పింది ఎవరు అంటూ ≫7

## చంద్రబాబు అరెస్టుపై కేంద్రాన్ని కలుస్తాం

జూ. ఎన్టీఆర్ స్పందించకపోయినా.. ఐ డోంట్ కేర్

తెలంగాణలో టిడిపి లేదన్న వారికి మేమేంటో చూపిస్తాం

టిడిపి నేతలతో ఎమ్మెల్యే బాలకృష్ణ భేటీ


బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో బాలకృష్ణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** తెలంగాణలో ఎన్నికలు వస్తున్నాయని కొందరు ఇప్పుడు తన తండ్రి ఎన్టీఆర్ జపం మొదలు పెట్టారని హిందూపురం టిడిపి ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో తెలంగాణ టిడిపి కార్యకర్తలతో బాలకృష్ణ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దగ్గరలో తెలంగాణలో ఎన్నికలు ఉన్నాయని, తెలంగాణ వాదంతో గతంలో ఒక ఎన్నిక జరిగింది.తెలంగాణ అభివృద్ధిచంద్రబాబు హయాంలోజరిగింది. బీసీలకు, ఎస్సీలకు తెలంగాణలో అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. ఎన్నికలు వస్తున్నాయనే బిఆర్ఎస్ నేతలు ఎన్టీఆర్ జపం మొదలు పెట్టారని, పటేల్,పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బానిస సంకెళ్ల నుంచి ఎన్టీఆర్ విముక్తిని కల్పించారన్నారు. ఏపీ లాంటి పరిస్థితి తెలంగాణలోనూ ఉందన్నారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుపై సినిమావాళ్లు స్పందించకపోవడాన్ని పట్టించుకోబోనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ స్పందించకపోతే ఐ డోంట్ కేర్... రోజాలాంటి వారిస్పందనపై మౌనంగా ఉండటమే మేలు అని, బురద మీద రాయి వేస్తే మన మీదే పడుతుందని బాలకృష్ణ వ్యాఖ్యానించారు. కేసులకు అరెస్టులకు భయపడమని, న్యాయవ్యవస్థపై మాకు నమ్మకం ఉందని, ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని పేర్కొన్నారు. ఐటీ ఉద్యోగులు హైదరాబాద్‌లో ఉద్రిక్తత సృష్టిస్తున్నారని అనడం సరికాదని పేర్కొన్నారు. తెలంగాణ ఎన్నికల్లో పూర్తి స్థాయిలో పోరాడాలని నిర్ణయించుకున్నామన్నారు. ఇప్పుడు టైం వచ్చిందని, తప్పకుండా టిడిపి జెండా తెలంగాణలో రెపరెపలాడుతుందన్నారు. తెలంగాణలో అంతా మసిపూసి మారేడుకాయ చేస్తున్నారని తెలిపారు. పార్టీ పునర్వైభవానికి ప్రతి క్షణం పోరాడతామన్నారు.పొత్తుల గురించి ≫7

## చంద్రబాబు బెయిలు, కస్టడీ పిటిషనలపై విచారణ నేటికి వాయిదా



**విజయవాడ,అక్టోబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంటు స్కామ్ కేసులో చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్.. సీఐడీ కస్టడీ పిటిషన్లపై ఏసీబీ కోర్టులో బుధవారం విచారణ వాయిదా పడింది.ఈ కేసులో తనకు కొన్ని సందేహాలు ఉన్నందున విచారణను రేపటికి(ఈనెల5వ తేదికి) వాయిదా వేస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబె వాదనలు వినిపించారు.సీఐడీ తరపున ఏఏజీ పొన్నవేలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.ఈ కేసులో నేరారోపణను ఎదుర్కొంటున్న చంద్రబాబు తరపు సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబె వాదనలను వినిపించారు.చంద్రబాబుకు ఈ కేసుతో సంబంధం లేనందున ఆయనకు బెయిల్ మంజూరు చేయాలని దూబె వాదించారు.సీఐడీ సరైన ఆధారాలు లేకుండా.ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చంద్రబాబును అరెస్ట్ చేసిందని,ఈ కేసులో ఎటువంటి తప్పిదాలు లేవన్నారు.చంద్రబాబుకు బెయిల్ ఇవ్వాలని వాధించారు.చంద్రబాబుకె బెయిల్ ఇస్తే సాక్షులను ప్రభావితం చేస్తారని సీఐడీ తరపున ఏఏజీ పొన్నవోలు వాదించారు.,ఈ కేసులో వాంగ్మూలం ఇచ్చిన పీవీ రమేష్ మాట మార్చారన్నారు.ఆయనను కస్టడీకిఅనుమతించాలని కోరారు.ఈ కేసులో చంద్రబాబుకు కీలకంగా సహకరించిన పెండ్యాల శ్రీనివాస్, మనోజ్ వాసుదేవ్ విదేశాలకుపరారయ్యారని ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.వీరిద్దరు ఐటి దర్యాప్తులో ఉన్న వాళ్ళేనా? అని ఏఏజీని న్యాయమూర్తి ప్రశ్నించారు.స్కిల్ కేసులో వాళ్ళు చంద్రబాబుతో ఆర్థిక లావాదేవిలు జరపటంతోనే వాళ్ళిద్దరు విదేశాలకు వెళ్ళారని పొన్నవోలు తెలిపారు.ఈ దశలో చంద్రబాబు న్యాయవాది దూబె కల్పించుకుని వాళ్ళు విదేశాలకు వెళ్ళడానికి,బాబుకు బెయిల్‌కు అభ్యంతరం చెప్పడమేమిటని,ఇది ఉద్దేశ పూరిత కుట్ర అన్పిస్తోందని ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. సీఐడీ తరపున పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదిస్తూ ఈ కేసు మొత్తం చంద్రబాబు చుట్టూ తిరిగింది.ఈ కేసులో కీలక నిందితులంతా నేరానికి పాల్పడిన వారే,2018లో అప్పటి ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు నామమాత్రపు విచారణ జరిపిందన్నారు. ఉభయపక్షాల వాదనల నేపథ్యంలో చంద్రబాబు న్యాయవాది దూబే వెంటనే తమ క్లయింట్‌కు బెయిల్ వెంటనే ఇవ్వాలని వాదించారు.దాంతో న్యాయమూర్తి స్పందిస్తూ ఈ కేసులో తనకు సందేహాలున్నాయన్నారు.ఈ విషయంలో కొంత అధ్యయనం అవసరమనన్నారు.విచారణను రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

వార్త

బలహీనమైన మనస్సు సంపద కిందనేగాక,
పేదరికం కింద కూడా కృశించిపోతుంది.

- హేర్

# నేర రాజకీయాలను నిరోధించలేరా?

రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల గురించి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మధనపడుతుంటారు. కాలానుగుణంగా చోటు చేసుకున్న మార్పులు, ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం వైపు ఎలా అడుగులు వేయాలో రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలి? ఎలా ఉపయోగించుకోవాలి? అని రాజకీయనాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. ఏనాటి నుంచోఉంది. అప్పట్లో రాజకీయ నాయకుల ఆలోచనలు ఎలావున్నా తమ వ్యూహాలను, అభిప్రాయాలను అంతరంగాల్లో దాచుకొని విశాల హృదయంతో సమాజ సమస్యల పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నట్లు కన్పించేవారు. ఏనాటి నుంచో నేరస్తులను రాజకీయాల దూరంగా ఉంచాలని అన్ని పార్టీల నేతలు ఎలుగెత్తి చాటుతూనే ఉన్నారు. మనసులో ఎలావున్నా అందరు నేతలు నేరచరితుల పట్ల వ్యతిరేక వైఖరిలో ఉన్నట్లు కన్పిస్తుంటారు. కానీ ఆచరణకు వచ్చేసరికి నేరచరితులను అడ్డుకునేందుకు ప్రయత్నం చేయకపోగా రెడ్‌కార్పెట్ వేసి స్వాగతం పలుకుతున్నారు. అందుకే నేరచరితులు అవకాశాలను బట్టి ఆయా పరిస్థితులకు అనుగుణంగా ఆయాపార్టీల్లో చేరి ప్రజాప్రతినిధులుగా ఎన్నికై మంత్రులుగా ఎదిగినవారు కూడా ఉన్నారు. ఈ విషయంలో దేశ అత్యున్నత న్యాయస్థానం కూడా నాలుగేళ్ల క్రితమే తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. కొన్ని మార్గదర్శకాలను కూడా సూచించింది. తీవ్రమైన క్రిమినల్ కేసుల అభియోగాలను ఎదుర్కొంటున్నవారిని ఎన్నికల్లో పోటీకి అనర్హులను చేసే విషయంలో పార్లమెంటులో చట్టం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. దేశ అత్యున్నత న్యాయస్థానం 2019 సెప్టెంబరులో వ్యాఖ్యానించింది. భారతదేశంలో నేరమయరాజకీయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టం తెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీం వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హతవేటు వేయాలని పబ్లిక్ ఇన్‌ట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ బిజెపి నాయకుడు అశ్వనీకుమార్ ఉపాధ్యాయ తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ విచారిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు పలువ్యాఖ్యలు చేశారు. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్త చట్టం కోసం భారత ప్రజలు ఎదురుచూస్తున్నారన్నది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగబద్ధమైన పాలనలో జీవించాలని ఆకాంక్షతో సమాజం ఎంతో ఆశలు పెట్టుకున్నదని ఐదుగురు సభ్యులతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. అంతే కాదు రాజకీయాలు నేరమయం కావడంతో ప్రజాస్వామ్యవెన్నులో వణుకు పుట్టిస్తుందని రాజ్యాంగపరమైన ఆదర్శాలను దెబ్బతీస్తున్నదని చివరకు ప్రభుత్వ మూలాలపై కూడా దాడి చేసే అవకాశాలున్నాయని రాజకీయాల్లోకి నేరచరితులను నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్టవేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం అన్నింటికంటే గొప్పశక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందని ఈ విషయంలో చట్టం చేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలిపెట్టింది. ఆ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలు సుప్రీం జారీ చేసింది. కానీ నేరచరితులను రాజకీయాల్లోకి అడుగుపెట్టకుండా నిరోధించలేకపోతున్నారు. ఇప్పుడు ఎలక్షన్ కమిషన్ మరొక అడుగు ముందుకు వేసి నేరచరిత్ర ఉన్నవారిని అభ్యర్థులుగా ఎంపిక చేసిన పార్టీలు ఎందుకు వారిని తమ పార్టీ తరపున పోటీకి నిలబెడుతున్నారో వివరించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఇలా ఎన్నో సూచనలు, నిబంధనలు పెడుతున్నా నేరచరితుల ప్రవేశాన్ని అడ్డుకోలేకపోతున్నారు. వాస్తవంగా చూస్తే 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టడానికి కూడా భయపడుతూ ప్రజలు ఏమనుకుంటున్నారోనని జంకు ఆనాటి నేతల్లో ఉండేది. కాలంతోపాటు పరిస్థితులు మారిపోయాయి. నేరచరితులు నేరుగా ప్రత్యక్ష రాజకీయాల్లో దిగే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఎన్నికల సమయంలో నేరచరితులను దూరంగా పెట్టాలనే విషయం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒకదశలో ఏకాభిప్రాయానికి వచ్చాయి. ఆనాడు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కొందరి పేర్లుకూడా ప్రకటించారు. కానీ పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. ఎప్పటికప్పుడు ఎన్నిమాటలు చెప్తున్నా రాజకీయాల్లో నేరచరితులు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. మొన్న రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసిన ఎంపిలు, ఎమ్మెల్యేల్లో 43శాతం మందికిపైగా క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్‌రిఫామ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్ పేర్కొన్నాయి. 28 శాతం మందికిపైగా తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదయ్యాయని తెలిపాయి. మొత్తం నాలుగువేల ఏడువందల యాభై తొమ్మిది మంది ఎంపిలు, ఎమ్మెల్యేల ఆస్తుల వివరాలు సంయుక్తంగా పరిశీలించి నివేదిక రూపొందించాయి. ఆంధ్రప్రదేశ్‌లో 175 మంది ఎమ్మెల్యేలు కానీ, 174 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్‌లు పరిశీలించినా95మందిపై క్రిమినల్ కేసులున్నాయని, 54మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయి. తెలంగాణలో 119 ఎమ్మెల్యేలకుగాను 72 మందిపై క్రిమినల్ కేసులుండగా 47మందిపై తీవ్రమైన నేరారోపణలతో కేసులు నమోదయ్యాయి. ఇప్పటికైనా అన్ని పార్టీలు రాజకీయాలకు అతీతంగా మనసు పెట్టి ఆలోచించాల్సిన తరుణమిది. నేరచరితులను నిరోధించకపోతే విజృంభించి రాజకీయాలను శాసించేస్థాయికి చేరుకుంటే ప్రజాస్వామ్యమే అపహాస్యం పాలవుతుంది.

పాలు విరిగితే ఎంత చిలికినా వెన్నరాదు. అలానే మనసు విరిగిన మిత్రులలో ప్రేమ జనించదు.



రహీమ్‌ఖాన్

గురువులేని బడి, దేవుడు లేని గుడి, మనసులేని మనిషి సమానం.



సత్యసాయి బాబా

## ప్రజావాక్కు



### డబ్బులు ఊరికే రావు!

కష్టపడి సంపాదించేవారికి మాత్రమే డబ్బు విలువ తెలుస్తుంది. అక్రమంగా అడ్డదారిలో సంపాదించేవారికి దాని విలువ తెలియదు. డబ్బులు ఊరికే రావనేది అక్షర సత్యం. అది అర్థం అయితే మనం డబ్బుకు విలువ ఇస్తాం. డబ్బులు ఊరికే రావు అనే కనీస అవగాహన జీవితంలో ఉండాలి. డబ్బుది సున్నితమనస్తత్వం. ఆర్థికవ్యవహారాల్లో ఆచితూచి వ్యవహరించాలి. మనం కష్టపడి సంపాదించిన డబ్బును కాజేయడానికి కిలాడీలు, మోసగాళ్లు రకరకాల ఎత్తులువేస్తుంటారు. అందుకే డబ్బును సంపాదిచడం కన్నా దాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. దీన్ని గ్రహించి చేతికి వచ్చిన డబ్బును జాగ్రత్తగా చూసుకోవాలి. మన చేతికొచ్చిన డబ్బుకు తగిన గౌరవం ఇవ్వాలి. ఏమాత్రంనిర్లక్ష్యం వహించినా మనవద్ద నిలవదని గ్రహించాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### నిబంధనలు పాటించాలి

తెలంగాణ రాష్ట్రంలో ఒకటి లేదా రెండు నెలల్లో ఎప్పుడైనా ఎన్నికల షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. ఈ తరుణంలో కేంద్ర ఎన్నికల సంఘం నేటి నుంచి మూడు రోజుల పాటు రాష్ట్రంలో పర్యటించి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించే దిశగా తమకసరత్తును ముమ్మరం చేయనుంది. అయితే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు అందరూ కూడా తమ మీద ఉన్నటువంటి నేరాలకు సంబంధించిన వివరాలను పత్రికప్రకటనల ద్వారా ప్రజలందరికి తెలియచేయాలని కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ తీసుకున్న నిర్ణయం హర్షణీయం. దీనివల్ల ఓటు వేసే ప్రజలందరికీ రాజకీయ నాయకుల పూర్తి వివరాలు బహిర్గతం అవుతాయి. అప్పుడు పౌరులందరూ తమకి నచ్చిన అభ్యర్థికి ఓటువేసే అవకాశం ఉంటుంది.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### మహిళా బిల్లు

చట్టసభల్లో మహిళల ప్రాధాన్యత పెంచడం కోసం మొట్టమొదటిసారిగా మొదలుపెట్టింది. రాజీవ్‌గాంధీ ఆ తరువాత పి.వి మన్మోహన్ సింగ్‌లు. అంతేకాని బిజెపి చేసిందేమీ లేదు. పైగా లోక్‌సభలో మహిళా బిల్లు పాస్ కాకుండా ఆ పార్టీ అడ్డుపడింది. ఇంతకాలానికి ఆ పార్టీకి మహిళలపై హఠాత్తుగా ప్రేమపుట్టుకురావడానికికారణమేంటి? త్వరలో జరగబోతున్న ఐదు రాష్ట్రాలఎన్నికలు. తాము ఏం చేసినా ఓటు కోసమేనని బిజెపి మరోసారి రుజువు చేసుకుంది.

-శ్రీదివ్య, హైదరాబాద్

### మత్తు జీవితాలు చిత్తు!

ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంమద్యం అమ్మకాలకు పెట్టింది పేరుగా మారింది. దీనికి ముఖ్యకారణం మద్యం సేవించడం గౌరవప్రదంగాభావించడమే. సంతోషంలోనూ, బాధలోనూ నిత్య నైవేదంగా భావిస్తుంది నేటి యువత. మత్తుపానీయాల వల్ల కుటుంబ కలహాలకుదారితీస్తోంది. మర్యాదలకు భంగం వాటిల్లుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితిమరి దారుణంగా తయారైంది. స్నేహితులతో సరదాగా మొదలై మత్తుకు బానిసలై పలువురిని ప్రోత్సహించి వారిని అదే దారిలో నడిపిస్తోంది నేటి యువత. పాఠశాలస్థాయి నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరి దారుణంగా తయారైంది. స్నేహితులతో సరదాగా మొదలై మత్తుకు బానిసలై పలువురిని ప్రోత్సహించి వారిని అదే దారిలో నడిపిస్తోంది నేటి యువత. ఆధునిక సంస్కృతిలో భాగంగా అందరు మొబైల్ ఫోన్‌కు అలవాటుపడి పిల్లల విషయంలో స్వల్ప అజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.

-వుప్పాల నవీన్ పటేల్, మహబూబాబాద్‌జిల్లా

### కులగణనం

బీహార్ రాష్ట్రం స్వాతంత్ర్య భారతంలో కులాల లెక్కలు తీసిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. 1931 తర్వాత జనాభా లెక్కల్లో కులం నమోదు కాలేదు. బీహార్ అందుకు పూనుకొని పూర్తి చేసిన జనాభా లెక్కల్ని బహిర్గతపర్చింది. వాటి ప్రకారం ఆ రాష్ట్రంలో 63 శాతం మంది బిసిలు. అందులో 36 శాతం మంది అత్యంత వెనుకబడిన వర్గాలు. సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎనభైఐదు శాతం మందిని బలహీనులుగా గుర్తించాయి. ఈ తరహా గణన ద్వారా రాజకీయ పార్టీల ప్రాధాన్యతలు మారడం ఖాయం. ఇంతవరకూదేశంలో వెనుకబడినకులాలు 52 శాతంగా ఉజ్జాయింపు లెక్కలున్నాయి. దేశవ్యాప్తంగా కులగణన జరిగితే ఆ శాతం పెరిగే అవకాశం ఎక్కువ. అప్పుడు వాటిననుసరించి విధానాలుఅమలుచేయాలని డిమాండ్స్ పెరుగుతాయి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### సనాతన ధర్మంపై చర్చెందుకు

తమిళనాడు ముఖ్యమంత్రి కుమారుడు సనాతన ధర్మం గురించి చేసిన వ్యాఖ్యలు రాజకీయం కోసం, ఓటు బ్యాంకు కోసంచేసినప్పటికీ కొంచెం అతిగా అనిపించినప్పటికీ కొంత నిజం లేకపోలేదు. అవన్నీ గాల్లోకి వదిలేయలేదా వదిలేయకపోతే అక్కడ ఉండగలరా? సనాతన ధర్మం నిజంగా గొప్పదే. సూర్యుడిని, చంద్రుడిని గ్రహాలు అనుకునేవాళ్లు చంద్రయానం చేయలేదా? అద్భుతాలు సాధించడం లేదా?

-వి. భాస్కర్‌రావు, బొబ్బిలి

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అదుపుతప్పుతున్న పొదుపు-ఆర్థిక వ్యవస్థ కుదుపు

ప్రపవంచీకరణ ప్రభావంతో వినిమయ సంస్కృతిని ప్రోత్సహించి,ప్రభుత్వాలు ప్రజలలో స్వతహాగా ఉన్న పొదుపు గుణాన్ని నిరుత్సాహపరిచి ఆ పొదుపును ఆర్థికవ్యవస్థలో చెలామణిలోకి తేవడం ద్వారా వృద్ధిరేటును సాధించాలనే లక్ష్యం కుటుంబాల పొదుపు రేటుపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. కుటుంబాల అప్పులు పెరిగి పొదుపురేటు క్షీణించడం సమాజంలో పెరుగుతున్న అసమానతలకు సంకేతం. ద్రవ్యోల్బ ణాన్ని నియంత్రించడం, ఉపాధి అవకాశాలను పెంచడం, వడ్డీ రేట్ల భారాన్ని సామాన్యులపై పడకుండా చూడడం, ప్రజల కనుగోలు శక్తి పెంచేందుకు ప్రత్యామ్నాయ ఆర్థికవిధానాలను అమలుపర్చడం, ద్రవ్యలోటును కట్టడిచేయడం వంటి చర్యలుచేపట్టడం ఆవశ్యకం.

**జి.కిషోర్ కుమార్**

దేశస్థూల జాతీయ ఆదాయంలో 2022-23 ఆర్థిక సంవత్సరానికి నికర కుటుంబ పొదుపు 5.1శాతంగా నమోదై 5 దశాబ్దాల కనిష్ఠస్థాయికి పడిపోవడం ఆందోళనకర పరిణామం. మరొక పక్క కుటుంబాల వార్షిక ఆర్థిక అప్పు గత ఆర్థిక సంవత్సరంలో ఉన్న 3.8శాతం కంటే మించి 2022-23 నాటికి 5.8శాతానికి చేరడం కుటుంబాలలో పెరుగుతున్న రుణభారానికి నిదర్శనం. ఆర్థిక వ్యవస్థలో ఆర్థిక వృద్ధిరేటును లేదా పురోగతిని కుటుంబ ఆదాయరంగం, ప్రభుత్వరంగం, కార్పొరేట్ రంగం అనే ప్రమాణాల ప్రాతిపదికగా నిర్ధారించవచ్చు. కుటుంబాలలో వినియోగిత ఆదాయ ప్రాతిపదికగా పొదుపు సమీకరించబడుతుంది. నగదు, బ్యాంకు డిపాజిట్లు, డెట్ సెక్యూరిటీలు, మ్యూచువల్ ఫండ్స్, ఇన్సూరెన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, చిన్నమొత్తాల పొదుపు పథకాలు వంటి వాటన్నింటిని కలిపి మొత్తంగా చేసే పొదుపును స్థూల కుటుంబ పొదుపుగా పరిగణిస్తారు. దీని నుంచి వివిధ బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, హౌసింగ్ ఫైనాన్స్ సంస్థలు ఇచ్చిన రుణాలను తీసివేయగా వచ్చేది నికర హౌస్ హోల్డ్ సేవింగ్స్‌గా పరిగణిస్తారు. 2012 నుంచి 2017కు ఆర్థిక వ్యవస్థలో పొదుపుతీరును విశ్లేషిస్తే మొత్తం ఆర్థిక వ్యవస్థ పొదుపులో హౌస్‌హోల్డ్ సెక్టార్ నుంచి 60.93శాతం, ప్రైవేటు కార్పొరేషన్ల నుండి 35శాతం, పబ్లిక్ సెక్టార్ నుంచి 4.7శాతంగా ఉంది. నికర ఆర్థిక పొదుపురేటు 2023 మార్చినాటికి దాదాపు 55శాతం క్షీణించి దేశస్థూల జాతీయోత్పత్తి (జీడీపి)లో 5.15 శాతానికి పడిపోవడం ప్రస్తుతం చర్చనీయాంశమయింది. గడిచిన 50 సంవత్సరాలలో ఇంత తక్కువస్థాయిలో పొదుపురేటు నమోదుకావడం ఇదే ప్రథమం. ఆదాయస్థాయిలో స్తబ్ధత ఏర్పడి ద్రవ్యోల్బణం పెరగటం వలన కూడా ఇటువంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆదాయస్థాయి, పంపిణీ, వినియోగదారుని అంచనాలు, వడ్డీరేటు వంటి అంశాలు వినియోగదారుని అభిరుచులు, ప్రాధాన్యతలు, సంపద నిలువ ఉన్న పరిమాణం, వినియోగిత వస్తువుల పరిమాణం, పన్నుల విధానం, వివిధ వ్యాపార సంస్థలు అమ్మకాలు పెంచుకునేందుకు చేసే ప్రయత్నాలు, వినియోగదారునికి రుణం లభించే విధివిధానాలు వంటి వివిధ అంశాలు కుటుంబ ఆదాయ వినియోగాన్ని, పొదుపును ప్రభావితం చేస్తాయి. కుటుంబాల వినియోగిత అనేది సమకూరే ఆదాయం మీద ఆధారపడే అంశం. వ్యక్తి ఆదాయస్థాయి ఎక్కువగా ఉంటే వినియోగిత పరిమాణం కూడా ఎక్కువగానే ఉంటుంది. వినియోగదారుని ఖర్చులను రూపాయి విలువ, అధిక ధరలు, నిరుద్యోగిత, అందుబాటులో ఉండే ఆదాయం వంటి వివిధ భవిష్యత్ అంచనాలు కూడా ప్రభావితం చేస్తాయి. పొదుపుకు ప్రతిఫలంగా ఇచ్చే వడ్డీరేట్ల ప్రభావం పొదుపుపై ఎక్కువగా ఉంటుంది. ఎక్కువ వడ్డీరేట్లు కొనసాగుతున్న సమయంలో పొదుపు వృద్ధిరేటు కూడా పెరుగుతుంది. ప్రజల అభిరుచులు, వారి సంకల్పం, ప్రాధాన్యతల తీరుతెన్నులు పొదుపురేటును నిర్ధారిస్తాయి. సంపదను పొదుపు చేసి భవిష్యత్ తరానికి అందించాలనే దృక్పథం ఉన్న పాతతరానికి, అందుబాటులో ఉన్న సౌకర్యాలకు, విలాసాలకు ఖర్చుచేయాలన్న కొత్త తరానికి మధ్య పొదుపుగుణంలో చోటు చేసుకున్న వైరుధ్యాల ప్రభావం కుటుంబాల పొదుపు వృద్ధిరేటుపై పడుతోంది. ఆర్థిక వృద్ధి లక్ష్యానికి పొదుపుసూత్రం అనివార్యమని



భావించినపుడు, వృద్ధిరేటు పెరుగుదలలో కుటుంబ పొదుపు ముఖ్యభూమిక పోషిస్తుందనేది వాస్తవం. ప్రభుత్వం ద్రవ్యలోటును పూడ్చుకోవడానికి, ఇతర రంగాల అభివృద్ధికి రేశీయ పొదుపు కీలకం. నోట్ల రద్దు, చిన్నమొత్తాల పొదుపు పథకాలమీద ఉద్దేశపూర్వకంగా వడ్డీరేట్లను తగ్గించడం, కరోనా విపత్తుకాలంలో ప్రజలు నిజ ఆదాయాన్ని కోల్పోవటం, ఇన్సూరెన్స్ వంటి సామాజిక భద్రతా పొదుపు పథకాలపై కూడా జీఎస్‌టి భారాన్ని మోపడం, బ్యాంకు డిపాజిట్ల మెచ్చురిటీ మొత్తాల మీద ఇన్‌కమ్ ట్యాక్స్ విధించడం వంటి అనేక కారణాల వలన కుటుంబాల పొదుపు రేటు తగ్గుదలకు ఆస్కారం ఏర్పడింది. కుటుంబ ఆదాయం అంటే ఒక కుటుంబంలోని అందరి వ్యక్తుల ఆదాయంగా పరిగణించాలి. రిజర్వ్‌బ్యాంకు గణాంకాల ప్రకారం, జీడీపిలో అప్పును శాతంగా చూసినట్లయితే 2023-5.8శాతం, 2022-3.8శాతం, 2021-3.9శాతం, 2020-3.9శాతం, 2019-4.1శాతంగా ఉన్నది. గతమూడు సంవత్సరాలలో కుటుంబాలు బ్యాంకులలో తీసుకున్న రుణాలను జీడీపిలో శాతంగా చూసినపుడు 2023లో 4.4శాతం, 2022లో 3.3శాతం, 2021లో 3.2శాతంగా ఉంది. కుటుంబాలు తమ వినియోగితా అవసరాలకు అప్పుపై ఆధారపడే పరిస్థితిని ఇది ప్రతిబింబిస్తోంది. కానీ ఒక దేశంలో ఎక్కువ పొదుపు మొత్తాలు ఉంటే ఆ దేశ అభివృద్ధికి ఎక్కువగా ఉంటుందనేది ప్రాథమిక నిర్ధారణ. తూర్పు ఆసియా దేశాలు అభివృద్ధి చెందటానికి ఆయా దేశాలలో పొదుపురేటు ఎక్కువగా ఉండడమే కారణం. చైనాలో ఒకదశలో పొదుపు 50 శాతానికి కూడా చేరింది. కుటుంబ ఆదాయంలో చోటు చేసుకుంటున్న ఈ పరిణామాలు ఆర్థిక వ్యవస్థ యొక్క స్వల్పకాలిక వృద్ధి అంచనాలపై ప్రభావాన్ని చూపే పరిస్థితి నెలకొని ఉంది. అయినప్పటికీ ప్రభుత్వం వినియోగదారులు ఆర్థిక వ్యవస్థమీద పెరిగిన విశ్వాసంతో గృహ, వాహన రుణాలను తీసుకోవడం ప్రారంభించారని, మొత్తం బ్యాంకులు ఇచ్చిన వ్యక్తిగత రుణాలలో రియల్ ఎస్టేట్, వాహన రుణాలు 62శాతంగా ఉన్నాయని, ఇది కేవలం వినియోగదారుని ప్రాధ్యాతలలో వచ్చిన మార్పు తప్ప రుణభారం పెరుగుదల కాదని వాదన చేయడం హాస్యాస్పదం. 2014 సంవత్సరం నుండి 2022 మధ్యకాలంలో హౌస్‌హోల్డ్ సేవింగ్స్ 9.2 శాతం కాంపౌండెడ్ యాన్యువల్ గ్రోత్‌రేటును సాధించాయని, ఇదే సమయంలో జీడీపి 9.55శాతంగా ఉందని కాబట్టి దేశస్థూల జాతీయోత్పత్తిలో భాగంగా హౌస్‌హోల్డ్ సేవింగ్స్‌గా పోలిస్తే దాదాపు స్థిరంగా ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంటోంది. కానీ కుటుంబ పొదుపు వృద్ధిరేటు కుంగుబాటుకు గురైతే, వివిధ రకాల ప్రభుత్వ పెట్టుబడులకు, పథకాల అమలుకు విదేశీ పెట్టుబడులపై ఆధారపడే పరిస్థితులు ఏర్పడుతాయన్న వాస్తవాన్ని విస్మరిస్తోంది. అంతర్జాతీయ ఆర్థిక సంక్షోభ ప్రభావం నుండి గతంలో దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడినది కూడా దేశ ప్రజలలో ఇమిడి ఉన్న ఈ పొదుపు గుణమే అన్నది గమనార్హం. విదేశ పెట్టుబడులు, స్వదేశీ పొదుపుకు ప్రత్యామ్నాయం కాజాలవు. ప్రపంచీకరణ ప్రభావంతో వినిమయ సంస్కృతిని ప్రోత్సహించి,ప్రభుత్వాలు ప్రజలలో స్వతహాగా ఉన్న పొదుపు గుణాన్ని నిరుత్సాహపరిచి ఆ పొదుపును ఆర్థికవ్యవస్థలో చెలామణిలోకి తేవడం ద్వారా వృద్ధిరేటును సాధించాలనే లక్ష్యం కుటుంబాల పొదుపు రేటుపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. కుటుంబాల అప్పులు పెరిగి పొదుపురేటు క్షీణించడం సమాజంలో పెరుగుతున్న అసమానతలకు సంకేతం. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఉపాధి అవకాశలను పెంచడం, వడ్డీ రేట్ల భారాన్ని సామాన్యులపై పడకుండా చూడడం, ప్రజల కను గోలు శక్తి పెంచేందుకు ప్రత్యామ్నాయఆర్థికవిధానాలను అమలుపర్చడం, ద్రవ్యలోటును కట్టడిచేయడం వంటి చర్యలుచేపట్టడం ఆవశ్యకం. ●

# అవకాశాల లేమితోనే అనర్థాలు!

**రావుశ్రీ**

ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా వివిధ సమస్యలకు ప్రధాన కారణం అవకాశాలు లేకపోవడమే. మనిషికి మూడుపూటలా తిండి లేకపోవడమే. దీంతో వలసలు మొదలవుతాయి. తన అవసరతలు తీర్చుకునే క్రమంలో ప్రజలు వివిధ మార్గాలు అన్వేషిస్తూ ముందుకు సాగుతారు. ఈ మార్గాలు మంచివైనా కావచ్చు లేదా అసాంఘిక కార్యకలాపాలు అయినా కావచ్చు. కావునప్రతీ ప్రభుత్వం తన ప్రజల అవసరతలు తీర్చే విధంగా నిర్ణయాలు తీసుకుని సాగాలి. ముఖ్యంగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రస్తుతం మనదేశానికి మూడు దశాబ్దాల క్రితం కనుమరుగైన ఖలీస్థాన్ సమస్య నేడు తెర మీదకు రావడంతో మనతోపాటు అనేక దేశాలు దృష్టి సారించే పరిస్థితి. ముఖ్యంగా భారత్, కెనడా దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, వాణిజ్య సంబంధాలు కూడా బెడిసి కొడుతున్నాయి. అసలు భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచే పంజాబ్ ప్రత్యేక దేశంగా ఉండాలనే కోరిక కలిగింది. అయితే ఆ లక్ష్యం ఆదిలోనే ఆనాటి మన మేధావులు అణచివేసారు. తదుపరి పంజాబ్‌ను హర్యానా, హిమాచల్‌ప్రదేశ్‌గా మూడు రాష్ట్రాలుగా ఏర్పాటు చేశారు. దీంతో ఖలీస్థాన్ ఉద్యమం బలహీన పడింది. దీనికితోడు ఆనాటి ప్రభుత్వాలు కృషితో పంజాబ్ రాష్ట్రం అనేక రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ, ఆ రాష్ట్ర ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంతో ఖలీస్థాన్ ఉద్యమం మరింత బలహీనపడింది. అ తే 1970-80 మధ్యకాలంలో బింద్రన్ వాలే కార్యక్రమాలు, నాయకత్వంలో ఖలీస్థాన్ ఉద్యమం, ప్రత్యేక దేశంగా వేర్పాటువాదంబలం పుంజుకుంది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ బ్లూస్టార్ ఆపరేషన్ ద్వారా సైన్యాన్ని పంపి అనేక మందివేర్పాటు వాదులతోపాటు బింద్రన్ వాలే మరణంతో దాదాపు ఖలీస్థాన్ ఉద్యమం తెర మరుగుఅయింది. అయితే ఈ పరిణామాలు చివరికి ఇందిరా గాంధీ మరణానికి కారణం అయ్యాయి. ఆ తరువాత పంజాబ్



రాష్ట్రం అనేక రంగాల్లో వెనుకబడి ఉండడంవలన, గత నాలుగు దశాబ్దాలుగా అనేక లక్షలమంది పంజాబ్ నుంచి వివిధ దేశాలకు వలస వెళ్లారు. ముఖ్యంగా కెనడా, అమెరికా, బ్రిటన్ వంటి దేశాలకు వెళ్లి స్థిరపడ్డారు. ఆయా ఆర్థిక, రాజకీయ రంగాల్లో కీలకంగా మారి, ఖలీస్థాన్ ఉద్యమానికి మద్దతుగా నిలిచారు. ముఖ్యంగా కెనడా దేశంలో సుమారు 8లక్షల మంది పంజాబీలు ఉన్నారు. నేటి కెనడియన్ చట్టసభలో 18 మంది యమ్‌పిలు పంజాబీ వారే. దీంతో కెనడాలో ఏ పార్టీ అయినా అధికారం చేపట్టినా పంజాబీ ఎంపిల సహకారం అవసరం ఉంది. దీంతో పంజాబీలకు మద్దతుగా ఆదేశ ప్రభుత్వాలు నడవవలసిన పరిస్థితి గత నాలుగు దశాబ్దాలుగా ఉంది. భారత్‌కు వ్యతిరేకంగా కెనడాలో పంజాబీలుచేపట్టే ఖలీస్థాన్ ఉద్యమం వంటి కార్యక్రమాలను నియంత్రణ చేయలేనిస్థితిలో కెనడా ప్రభుత్వం ఉండడంతో ఇటీవల కాలంలో ఖలీస్థాన్ ఉద్యమం వంటి కార్యక్రమాలను నియంత్రణ చేయలేనిస్థితిలో కెనడా ప్రభుత్వం ఉండటంతో ఇటీవల కాలంలో ఖలీస్థాన్ ఉద్యమం ఊపందుకుంది. అదే సందర్భంలో వివిధ దేశాలకు వలస వెళ్లిన పంజాబీలు నేడు మనదేశానికి వ్యతిరేకంగా, ఖలీస్థాన్ ఉద్యమానికి మద్దతుగా చేతులు కలుపుతున్నారు. దీంతో మూడు దశాబ్దాల క్రితం కనుమరుగైన ఖలీస్థాన ఉద్యమం నేటి మనదేశానికి పాలకులకు సవాల్‌గా మారనుంది. అయితే ఏదిఏమైనా, మనదేశానికి చేటు తెచ్చే ఏ అంశాన్నినైనా దేశంలోనైనా, దేశం వెలుపలైనా కూకటి వేళ్లతో పెకలించే పనిచేయడమే ప్రస్తుతం మన పాలకులపైఉన్న ప్రాధాన్యతా అంశం. దీనికిఅందరూ సహకరించాలి కూడా. దేశంలో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆయా రాష్ట్రప్రజలకువిద్య, వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. లేకపోతే వివిధ రాష్ట్రాల్లో కూడా ఇటువంటి సమస్యలు ఉద్భవించవచ్చు. కావున రాష్ట్ర ప్రభుత్వాలు ముఖ్యంగా తమ ఆదాయంలో అనగా బడ్జెట్లో నిధులు ఎక్కువగా ఉత్పత్తి రంగాల బలోపేతానికి కృషి చేయాలి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. అంతేకాని ఉచితాలకు, ఎక్కువగా సంక్షేమ పథకాలకు ఖర్చు చేయరాదు. ఓట్లు దండుకునే క్రమంలో పాలకులు అవసరతలకు మించి సంక్షేమ పథకాలు ఉచిత పథకాలు అమలు చేస్తున్నారు. విపరీతంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ●

# జి20 నూతన పరిణామాలకు నాంది అవుతుందా?

**బి.లలితానంద ప్రసాద్**

అంతర్జాతీయ రాజకీయ కూటముల సమావేశాలు సహజంగా ఊహించనలవిగాని ఫలితాలకు, పరిణామాలకు దారి తీయవు. దీనికి మరో తాజా ఉదాహరణ ఇటీవల మన దేశంలో ముగిసిన జి20 సమావేశం. ఇది గతంలో వాటికి ఏ మాత్రం మినహాయింపు కాదు. ఎంతో ప్రయాస పడిన సంప్రదింపుల అనంతరం అతి జాగ్రత్తగా రూపొందించిన సంయుక్త ప్రకటన కూడా గతంలోని ఇలాంటి అనేకములైన ప్రకటనల లాగానే కాలం తన గర్భంలో కలుపుకుంటుంది. ఎంతో మెలకువతో సునిశితమైన పదజాలం ప్రయోగించి తయారు చేసినా ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా పాత్ర ఎవరు కాదనలేనిది. పూర్తిగా సమర్థించలేనిది. అలాగే జి20లోని ఆహ్వానించిన 'ఆఫ్రికన్ యూనియన్' రాబోయే సమావేశాల్లో పాల్గొనవచ్చు. అంతకుమించి ప్రపంచ పరిణామాల్లో దీని ప్రభావం అంతగా ఉండకపోవచ్చు అని నిపుణులు భావిస్తున్నారు. ఈ జి20 సమావేశం మన దేశంలో ఎంత హడావుడి, అట్టహాసం, ఆడంబరంగా, సమర్థవంతంగా చేసినప్పటికీ ప్రపంచ చరిత్రలో ఇది ఏమి మైలురాయి కాబోయేది లేదు అనేది వాస్తవం. అయితే ఈ సమావేశం అనంతరం ప్రపంచ వ్యాప్తంగా మూడు ముఖ్య మార్పులు ఉండవచ్చు. వాటిలో ఒకటి అమెరికాకు ఎంతో కొంత ప్రయోజనకారి కాగలదు. అయితే మిగతా రెండు మాత్రం వారికి మరింత సవాళ్ల విసిరేటి వంటివి. అమెరికా దృష్టిలో వారికి అత్యంత ప్రయోజనకర మార్పు మన దేశం అంతకంతకు శక్తివంతం కావడమే గాక వారికి సన్నిహితం కావటం సర్వదా వారికి మోదం కలిగిస్తుంది. పైగా చైనా, రష్యా అధినేత గైర్హాజరు మన ప్రధానికి అదనపు దౌత్యప్రతిష్ఠ పెంచింది. మొత్తం సమావేశాల్లో తనంత తానుగా తానే అయి కేంద్ర స్థానం ఆక్రమించారు. అందుకు సందర్భం కూడా అందివచ్చి కలిసివచ్చింది. మన చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో మన దేశం అంతరిక్ష ప్రయోగాల్లో విజయవంతమైన అతి తక్కువ ప్రపంచ ఎలైట్ గ్రూప్‌లో చేరటం గమనార్హం, విశేషం. ఈ విజయంతో ఇలాంటి ప్రయోగాలు కేవలం వారికే పరిమితం కాదని నిరూపింతమైంది. మన శాస్త్రజ్ఞుల సత్తా ప్రపంచానికి ఎలుగెత్తి చాటినట్లు అయింది. బహు రూపాలలో మన ప్రత్యేకత, ఎదుగుదల అన్ని విధాల అమెరికాకు సానకూలం. అయితే ఇక్కడ మరో చిక్కుఉంది. ఇదే సమయంలో రెండో ప్రపంచ యుద్ధానంతరం అమెరికాకి గల ఆధిపత్య ధోరణి పట్ల చైనా, రష్యా మద్దతుదారుల వ్యతిరేకత నానాటికి పెరుగుతుంది. కరడు కడుతుంది. వారిఏకైక లక్ష్యం అహంకార పూరిత, ఆధిపత్య, ద్వంద్వ ప్రమాణాల అమెరికా వ్యతిరేక దక్షిణ ప్రపంచ కూటమి ఏర్పరచడం. వీటిలో అనేక బడుగు దేశాలు ఉండటం గమనించదగిన అంశం. రష్యా, చైనాలు దీనిలో భాగంగానే బ్రిక్స్‌ప్లస్ ద్వారా జి20, జి7ల ప్రత్యామ్నాయాలుగా ప్రపంచ రాజకీయాలలో తెరపైకి తెస్తున్నారు. ఈ నేపథ్యంలో మన దేశపు ధోరణి, విదేశీ విధాన ప్రక్రియ కీలకమవుతుంది. ఈ పరిస్థితుల్లో మన దౌత్య విధానం యథాస్థితిని కోరుతున్నప్పటికి కొంత చైనా, రష్యాలతో కొన్నిట్ల ఏకీభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో మన దేశపు ధోరణి, విదేశీ విధాన ప్రక్రియ కీలకమవుతుంది. ఈ పరిస్థితుల్లో మన దౌత్య విధానం యథాస్థితిని కోరుతున్నప్పటికీ కొంత చైనా, రష్యాలతో కొన్నిట్లో ఏకీభావం చూపుతుంది. అదే సమయంలో అంతిమంగా యథాస్థితిలో కొన్ని సంస్కరణలు ఆశించినా ప్రస్తుతం ఉన్న నిర్మాణాన్ని ధ్వంసం గావించదలచలేదు. అయితే రష్యా, చైనా సాన్నిహిత్యం పెరిగేకొద్దీ చైనా ప్రాబల్యం పెరుగుతుందని, వారి ఎజెండాలో చైనా వాణిజ్య పొత్తుదారులు, ఇండియా మద్దతుదారుల మధ్యదక్షిణ ప్రపంచంలో సాంద్రీకరణ జరగవచ్చని అంచనా వేస్తున్నారు. ఇది అంతిమంగా ఎలాంటి పరిణామాలకు దారి తీస్తుందోఅనేది అంచనాలకు అందని విషయం. వీటికి మించి అంతర్జాతీయంగా ఐరోపా ప్రతిష్ఠ 'నానాటికీ తీసికట్టు..' అన్నట్లు ఉండటం అమెరికాకి మరింత పెద్ద సవాలుగా మారింది. ప్రపంచ పరిణామ పరిశీలకుల ప్రకారం అక్కడ మందగించిన ఆర్థిక వృద్ధి, జనాభా తగ్గుదల, సైనిక బలహీనతతో పాటు ప్రపంచ రాజకీయాల పట్ల, ఆయా సమూహాల ధోరణిలో తన పాత్రతగ్గిపోవడం, ఢిల్లీ సమావేశం అంతిమ నిర్ణయాలలో గణనీయ పాత్ర లేకపోవడం ఎంతోకాలంగా పట్టించుకోని ఇక పట్టించుకోకతప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ సంవత్సరం ఐరోపాకి ప్రపంచంలో అత్యంత విషాదకరంగా పరిణమించింది. దక్షిణాఫ్రికాలో అనేక ప్రాంతాల్లో సాధికారం, ప్రభావంగల ఫ్రాన్స్ గెంటివేయబడింది. ఉక్రెయిన్, రష్యా యుద్ధ కాలంలో ఐరోపా శక్తి సామర్థ్యాలు ఎంతటివో పుతిన్ ప్రపంచానికి తెలిపాడు. టర్కీ విదేశీ విధానం ప్రాథమిక లక్ష్యం యూరోపియన్ యూనియన్లో చేరటం. అలాంటి టర్కీ ఇప్పుడు ఎరికి వెన్ను చూపింది. మధ్య ప్రాచ్యంలో ఐరోపా ప్రాబల్యం అట్టడుగు దిశగా పాతాళానికి చేరింది. ఆటో రంగంలో రారాజు అయిన జర్మనీకి చైనా పోటీదారునిగా ఎదిగింది. ఐరోపాలో పెరుగుతున్న ఇంధన ధరలు అక్కడి పారిశ్రామిక రంగానికి తీరని ఉపద్రవంగా పరిణమించి విపారిశ్రామికంగా(డిఇండస్ట్రియలైజేషన్) పయనింపచేస్తుంది. విశ్వవ్యాప్త ప్రపంచీకరణకు వ్యతిరేక దిశలో 'బ్రెక్సిట్' పేరుతో యూరోపియన్ యూనియన్ నుంచి వైదొలిగిన బ్రిటన్ దాని ఫలితాలను చవిచూస్తూ ఉంది. ఇలాంటి కారణాలు ఎన్ని అయితేనేమి ఐరోపా ఈ సమావేశాలలో పక్కకు వైదొలగి సమావేశాలకు రానటువంటి, పాల్గొనని జింపింగ్, పుతిన్ల గురించే విచ్చేసిన ఐరోపా దేశాల నేతల కన్నా ఎక్కువ పరోక్ష ప్రాతినిధ్యం కలిగి వుండటం జి7 దేశాలతో పాటు ఇతర సునిశిత పరిశీలకులు గమనించారు. అనేక అంతర్జాతీయ సంస్థలలో ఐరోపావారు ఎంతో కాలంగా దామాషామించి ప్రపంచ చట్రంలో అత్యధికంగా ఉండటం అనేక దేశాలవారు అనుచితంగా భావిస్తుంటారు. దీనిపై పునః వివేచన పునఃపంపిణీ జరగాలి అంటున్నారు. అయితే ఇలాంటి విషయాలలో చారిత్రకపరిణామాలను తప్పక పరిగణలోకి తీసుకోవాలి. ఎవరైనా వాటాలు అడిగేముందు, కోరే ముందు, ఆశించటంతో పాటుఅర్హతలు పెంపొందించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది ఎవరికైనా. అంతిమంగా వారి కృషి ఫలితాలు ప్రపంచ మానవాళి అందరికీ అందాలి. దీనికి ప్రతిగా ఐరోపా కోల్పోతున్న ప్రభావాన్ని, ప్రాచుర్యాన్ని ఆసియాలో, ఇతరప్రాంతాల్లో ఎదుగుతున్న ఇతర దేశాలతోసఖ్యతతో అమెరికా తన ఆధిక్యతను, ప్రభావాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తుంది. ఇందులో భాగంగానే ఈ సమావేశంలో ప్రతిపాదించిన రూపొందుతున్న ఐఎంఈసి (ఇండియా, మిడిల్ ఈస్ట్ యూరోప్ ఎకనామిక్ కారిడార్). దీనికి సంబంధించిన కార్యాచరణ, పర్యవసానాలు భవిష్యత్తు కాలం తెలుపుతుంది. ఇది బైడెన్‌కు విషమ పరీక్ష. ఒక పక్క ఇండియాతో కలిసి ఇండో-పసిఫిక్, ఇతర ప్రాంతాల్లో పలు సున్నిత అంశాల్లో మద్దతు ఇవ్వాలి. అవి నూతన సంస్కరణలో భాగం అవ్వాలి. వేగ వంతంగా మారుతున్న ప్రపంచ బహుముఖ పరిణామాలలో ఇది మరింత కష్టం. సంస్కరణలు, మార్పులు ఫలితం ఎలా వున్నపటికీ అమెరికాకి ఐరోపా విశ్వసనీయ చిరకాల పొత్తుదారు. వారితో మరెవరు ఈ విషయంలో పోటీ పడలేరు. ●

# 1000 సోదాలు చేసినా ఒక్క పైసా దొరకలేదు



## అరవింద్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** మద్యం కుంభకోణం కేసుఏకు సంబంధించి ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు బుధవారం సోదాలు చేపట్టారు. ఈ తనిఖీలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ, బిజెపి, కేంద్ర ప్రభుత్వంపై పరోక్షంగా ఘాటు విమర్శలు గుప్పించారు. 2024 ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఇలాంటి తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఇప్పటివరకు 1000సార్లు సోదాలు జరిపినా, ఒక్క పైసా కూడా అక్రమమని తేల్చలేకపోయారని ఎద్దేవా చేశారు. ‘ గత యేడాది కాలంగా మద్యం కుంభకోణం జరిగిందంటూ దర్యాప్తు చేస్తూనే ఉన్నారు. ఇప్పటి వరకు వెయ్యికిపైగా సోదాలు జరిగాయి. కానీ ఎందులోనూ వారికి ఏదీ లభించలేదు. అక్రమంగా ఒక్క పైసాను కూడా గుర్తించి స్వాధీనం చేసుకోలేదు. ఇప్పుడు సంజయ్ సింగ్ నివాసంలోనూ వారికి ఏమీ దొరకదు. ఓటమి ఎదురవుతున్నప్పుడే ఇలాంటి తీవ్ర చర్యలకు పాల్పడుతారు. ఇప్పుడు జరుగుతున్నది అదే’ అంటూ బిజెపిపై కేజ్రీవాల్ పరోక్షంగా విమర్శలు చేశారు. ‘ ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్దీ సిబిఐ, ఇడి, ఐటి, పోలీసులు ఇలా అన్ని విభాఇగాలు మరింత యాక్టివ్‌గా పనిచేస్తాయి.

మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో ఇప్పటికే ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను అరెస్టు చేసిన విషయం విదితమే. అటు కేజ్రీవాల్‌ను కూడా ఈ కేసులో తొమ్మిది గంటల పాటు విచారించారు., తాజాగా ఆఫ్ ఎంపీ సంజయ్ సింగ్ నివాసంలో ఈడీ అధికారులు బుధవారం తెల్లవారు జాము నుంచి సోదాలు జరుపుతున్నారు.

# ఇడి ప్రతీకార చర్యలకు పాల్పడకూడదు

## సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌పై సుప్రీంకోరస్టు కీలక వ్యాఖ్యలు చేసింది. కేసుల దర్యాప్తుల సమయంలో ఈడీ ప్రతీకార చర్యలకు పాల్పడకూడదని, చట్టప్రకారం వ్యవహరించాలని సూచించింది. గురుగావ్‌కు చెందిన ఎం3ఎం కంపెనీపై మనీలాండరింగ్ కేసులో ఆ కంపెనీ డైరెక్టర్లు బసంత్ బన్సల్, పంకజ్ బన్సల్ అరెస్టును కొట్టివేస్తూ సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఓ అవినీతికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎం3ఎం డైరెక్టర్లు బసంత్ బన్సల్, పంకజ్ బన్సల్‌పై ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలోనే జూన్ 1వ తేదీన ఈడీ అధికారులు ఎం3ఎం గ్రూప్, బన్సల్ సోదరుల ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు జరిపారు. దీంతో వీరు జూన్ 9న పంజాబ్-హర్యానా హైకోర్టును ఆశ్రయించగా, జులై 5 వరకు వారికి అరెసుటన నుంచి మధ్యంతర రక్షణ కల్పించింది. అయితే జూన్ 14న వారిని ఈడీ అరెస్టు చేసింది. ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో కస్టడీలోకి తీసుకుంది. ఈ అరెస్టును సవాలు చేస్తూ బన్సల్ సోదరులు పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించగా, వారి పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. దీంతో వారు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఈ పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం మంగళవారం విచారణ జరిపి వీరికి బెయిల్ మంజూరు చేసింది. ఆ ఉత్తర్వులు కాపీ తాజాగా బయటికొచ్చింది. కాగా విచారణ సమయంలో ఈడీ అధికారుల చర్యలపై సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది.‘ ఈడీ ప్రతి చర్య పాదర్శకంగా, ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. కానీ ఈ కేసులో దర్యాప్తు సంస్థ తన అధికారులను, విధులను అనుసరించడంలో విఫలమైనట్లు తేలింది. ఈడీ ప్రతీకారపూరిత చర్యలకు పాల్పడకూడదు. అత్యంత పాదర్శకంగా, న్యాయంగా వ్యవహ రించాలి. ఈడీ అడిగిన ప్రశ్నలకు నిందితులు సమాధానాలు చెప్పలేదన్న కారణంతో వారిని అరెస్ట్ చేయడం సరికాదు. మనీలాండరింగ్ చట్టం కింద వారు నేరానికి పాల్పడ్డారని చెప్పేందుకు కచ్చితమైన ఆధారాలను సేకరించి అరెస్టు చేయాలి. అంతేకానీ, సమన్లకు సరిగా స్పందించలేదని ఎవరినీ అరెస్టు చేయకూడదు. అంతేకాకుండా అరెస్టు సమయంలో అందుకు గల కారణాలను కూడా నిందితులకు లిఃతపూర్వకంగా అందించాలి’ అని ధర్మాసనం ఈ సందర్భంగా వ్యాఖ్యానించింది.



## అంతరిక్షంలో చెత్త వదిలినందుకు రూ.1.24 కోట్ల పెనాల్టీ

**వాషింగ్టన్, అక్టోబరు 4:** అంతరిక్షంలో చెత్తను వదిలేసినందుకు డిష్ నెట్‌వర్క్ కంపెనీకి అమెరికా ప్రభుత్వానికి చెందిన ఫెడరల్ కమ్యూనికేషన్స్ కమిషన్ (ఎఫ్‌సిసి) 1,50,000 డాలర్ల అంటే రూ.1.24 కోట్లు పెనాల్టీ విధించింది. అంతరిక్షంలో ప్రమాదకరమైన చెత్త వదిలినందుకు ఇలా జరిమానా విధించడం అమెరికాలో ఇదే మొదటిసారి కావడం విశేషం. డిష్ నెట్‌వర్క్ కంపెనీ 2002లో ఎకోస్టార్-7 అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది. భూమి నుంచి 36వేల కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలోకి చేరుకున్న ఈ ఉపగ్రహం కాలపరిమితి 2022లో ముగిసింది. నిరుపయోగంగా మారిన ఉపగ్రహాన్ని కక్ష్య నుంచి 299 కిలో మీటర్ల దూరం పంపించాల్సి ఉంది. 122 కిలోమీటర్లు వెళ్లాక ఇంధనం నిండుకోవడంతో అక్కడే ఆగిపోయింది. ప్రస్తుతం భూమిచుట్టూ పరిభ్రమిస్తోంది. ఇతర ఉపగ్రహాలకు ప్రమాదకరంగా మారింది. అంతరిక్షంలో కాలం చెల్లిన ఉపగ్రహాలను చెత్తగానే పరిగణిస్తారు. 1957 నుంచి ఇప్పటి వరకూ 10వేలకుపైగా శాటిలైట్లను అంతరిఓంలోకి ప్రయోగించారు. వీటిలో సగం శాటిలైట్లు పనిచేయడం లేదు.

## సిక్కింలో వరదలు - 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతు



**గ్యాంగ్‌టక్, అక్టోబరు 4:** ఈశాన్యరాష్ట్రం సిక్కింలో ఆకస్మిక వరదలు సంభవించాయి. మంగళవారం అర్ధరాత్రి కురిసిన కుండపోత వర్షానికి లాచెన్ లోయలో గల తీస్తా నది ఉప్పొంగడంతో ఈ వరదలు చోటు చేసుకున్నాయి. ఇందులో 23 మంది ఆర్మీ సిబ్బంది గల్లంతైనట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. ఉత్తర సిక్కింలోని లోనాక్ సరస్సు ప్రాంతంలో మంగళవారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. దీంతో తీస్తా నది నీటిమట్టం ఒక్కసారిగా పెరిగింది. అదే సమయంలో చుంగ్‌థాంగ్ డ్యామ్ నుంచి నీటిని విడుదల చేయడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. ఫలితంగా దిగువ ప్రాంతంలో నీటిమట్టం 15-20 అడుగుల మేర పెరిగింది. దీంతో అర్ధరాత్రి 1.30 గంటల ప్రాంతంలో ఈ మెరుపు వరదలు సంభవించాయి. వరదల తీవ్రతకు లాచెన్ లోయలోని ఆర్మీ పోస్టులు నీట మునిగాయి. సింగ్తమ్ ప్రాంతంలో ఆర్మీ వాహనాలు కొట్టుకుపోయాయి. అందులోని 23 మంది సిబ్బంది గల్లంతైనట్లు ఈస్టర్న్ కమాండ్ ఓ ప్రకటనలో వెల్లడించింది. 41 వాహనాలు నీటమునిగినట్లు తెలిపింది. గల్లంతైన సిబ్బంది కోసం గాలింపు ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. వరదలు సంభవించిన ప్రాంతంలో ఇంటర్నెట్ సదుపాయం సరిగా లేదు. దీంతో అక్కడి ఆర్మీ సిబ్బందిని కమాండ్ స్థాయి అధికారులు సంప్రదించడం కష్టంగా మారిందని సైనిక వర్గాలు వెల్లడించాయి. ఇక తీస్తా నది ఉగ్రరూపం దాల్చడంతో సింగ్తమ్ ఫుట్ బ్రిడ్జ్ కుప్పకూలింది. అటు పశ్చిమ బెంగాల్, సిక్కింను కలిపే 10వ నంబరు జాతీయ రహదారి చాలా చోట్ల కొట్టుకుపోయింది. మెరుపు వరదలతో అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలు చోట్ల రహదారులు నీటమునిగాయి. వరదలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రేమ్ సింగ్ తమంగ్ స్పందించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అటు తీస్తా నది పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు - 42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,916కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66, 458మంది కోలుకోగా 426మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,632కి చేరగా, 80,22,933మంది వరకు కోలుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
మిషన్ భగీరథ విభాగం
సూపరింటెండింగ్ ఇంజనీర్ కార్యాలయం: MB సర్కిల్, నల్గొండ.

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నం. 04 నుండి 08SE/MB Nlgd/2023-24
తేది: 03.10.2023

మొత్తం పనుల నం॥ (05). నల్గొండ జిల్లా దేవరకొండ అసెంబ్లీ నియోజక వర్గంలో వివిధ నివాస స్థలాలకు ఇంట్రా విలేజ్ నెట్ వర్క్ ఏర్పాటు. మొత్తం అంచనా ధర రూ.106.73 లక్షలు. బిడ్ అందుబాటు ప్రారంభ తేదీ: 07.10.2023. తదుపరి వివరాలు ఇ- ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ www.tenders.telangana.gov.in నుండి 07.10.2023 నుండి పొందవచ్చును.

సం/-. సూపరింటెండింగ్ ఇంజనీర్, MB సర్కిల్, నల్గొండ.
DIPR.No.1965-DP/CL/Advt/1/2023-24
తేది: 04.10.2023



## వాయుసేన చేతికి తొలి తేజస్ ట్విన్ సీటర్ విమానం

**బెంగళూరు, అక్టోబర్ 4:** పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన తేలికపాటి యుద్ధవిమానం తేజస్ ట్విన్ సీటర్ తొలి విమానాన్ని హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ భారత వాయుసేనకు అందచేసింది. బెంగళూరులోని హాల్ ప్రధాన కార్యాలయంలో కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి అజయ్‌భట్, ఎయిర్ చీఫ్ మార్షల్ వీర్ చౌధరి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. వాయుసేన శిక్షణ అవసరాల అనుగుణంగా ఇద్దరు కూర్చునేలా దీన్ని అభివృద్ధి చేశారు. అత్యవసర సమయంలో పూర్తిస్థాయి యుద్ధ విమానంగా పనిచేసే సామర్థ్యం తేజస్ ట్విన్ సీటర్‌కు ఉందని హాల్ తెలిపింది. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపుదిద్దుకున్న ఈ విమానాలు భారత ఏరోస్పేస్ సామర్థ్యానికి ప్రతీకని హాల్ పేర్కొంది. వీటిలో స్టాటిక్ స్టెబిలిటీ, క్వాడ్రాప్లెక్స్ ఫ్లైబైవైర్ ఫ్లైట్ కంట్రోల్, కేర్‌ఫ్రీ మేనొవరింగ్, ఆధునిక గ్లాస్ కాక్‌పిట్, ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ఏవియోనిక్స్ సిస్టమ్స్, అత్యాధునిక ఎయిర్‌ఫ్రేమ్ వంటి ఫీచర్లు ఉన్నాయని తెలిపింది. ఇలాంటి ఫీచర్లు కలిగిన యుద్ధ విమానాలు ప్రపంచంలో కొన్ని దేశాలు వద్ద మాత్రమే ఉన్నాయని, తేజస్ రాకతో వాటి సరసన భారత్ కూడా నిలిచిందని వెల్లడించింది. వర్ధమాన పైలట్లను ట్విన్ సీటర్ పైలట్ల నుంచి పూర్తిస్థాయి ఫైటర్ పైలట్లుగా మార్చాలనే వ్యూహాత్మక లక్ష్యంతో వీటిని డిజైన్ చేసినట్లు తెలిపింది. మొత్తం 18 ట్విన్ సీటర్ తేజస్ యుద్ధ విమానాలను వాయుసేన కోసం కంపెనీ తయారుచేయనుంది. తొలి విడతలో భాగంగా 2023,24 మధ్య కాలంలో ఎనిమిది విమానాలను వాయుసేనకు అందివ్వనుంది. 2026,27 మధ్య మిగిలిన రెండు విమానాలను సిద్ధం చేయనుంది.

## భూ కుంభకోణం కేసులో లాలూకు ఊరట

**న్యూఢిల్లీ, అక్టోబరు 4:** భూ కుంభకోణం కేసులో రాష్ట్రీయ జనతా దళ్ పార్టీ అధినేత, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఢిల్లీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో ఆయన సతీమణి రబ్రీదేవి, ఆయన కుమారుడు, బీహార్ ఉప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, కుమార్తె, ఆర్జేడీ ఎంపి మీసా భారతీలకు కూడా బెయిల్ ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది. లాలూ కేంద్రమంత్రిగా ఉన్న సమయంలో రైల్వేలో ఉద్యోగాలు ఇప్పిం చేందుకు కొందరు అభ్యర్థుల నుంచి భూములు తీసుకున్నారన్న అభియోగాలపై ఆయనతోపాటు మరో 15 మందిపై గతేడాది మే 18న సిబిఐ కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది. అదే యేడాది అక్టోబరులో తొలి ఛార్జీషీట్‌ను దాఖలు చేయగా, ఈ యేడాది జులై 3న మరో ఛార్జ్‌షీట్‌ను సమర్పించింది. ఈ యేడాది సెప్టెంబరు 22న ఈ కేసులో విచారణకు హాజరుకావాలని నిందితులకు సమన్లు జారీచేసింది. ఈ నేపథ్యంలో లాలూ ప్రసాద్ ఢిల్లీలో రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. బుధవారం లాలూ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ గీతాంజలి గోయల్ బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యుపిఎ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా ఉన్నారు.



## సముద్రం ఉచ్చులో చైనా అణు జలాంతర్గామి

## 55 మంది సబ్‌మెరైనర్ల మృతి!

**బీజింగ్, అక్టోబరు 4:** చైనాకు సమీంపలోని ఎల్లో సముద్ర జలాల్లో భారీగా అణుప్రమాదం జరిగింది. చైనాకు చెందిన ఓ అణు సబ్‌మెరైన్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఓ ఉచ్చులో చిక్కుకుపోయింది. ఫలితంగా డజన్ల సంఖ్యలో సబ్‌మెరైనర్ల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఈ విషయాన్ని బ్రిటిష్ మీడియా సవివరంగా కథనాలు ప్రచురించింది. చైనా నోరు మెదపకపోవడంతో అణులీకులు ఏమైనా జరిగాయా? అనే విషయం వెల్లడి కావడం లేదు. చైనాకు చెందిన అణుశక్తి సబ్‌మెరైన్‌ 093-417’ ఆగస్టు 21న ఘోర ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాద ఘటనలో అణుసబ్‌మెరైన్‌లో ఉన్న 55 మంది సబ్‌మెరైనర్ల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిపోయాయి. ఆగస్టులో ఈ ప్రమాదం జరిగినా.. చైనా ఇప్పటి వరకు నోరు మెదపలేదు. తాజాగా బ్రిటన్ ఇంటెలిజెన్స్ వర్గాల నివేదికల ఆధారంగా‘ డైలీ మెయిల్’ బాంబులాంటి కథనాన్ని ప్రచురించింది. దీంతోపాటు ఆగస్టులోనే అమెరికా నౌకాదళ నిపుణులు ఈ సబ్‌మెరైన్ ప్రమాదం గురించి చెప్పగా.. అప్పట్లో తైవాన్, చైనా రెండూ ఈ ప్రచారాన్ని తోసిపుచ్చాయి. కానీ, తాజాగా బ్రిటన్ సబ్‌మైరైనర్లు కూడా ఈ ప్రమాదం విషయాన్ని ధ్రువీకరించారు.

**ఆరు గంటలపాటు ప్రాణవాయువు అందక:** చైనాలోని షాండాంగ్ ప్రావిన్స్‌లోని ఎల్లో సముద్రంలో ఆగస్టు 21వ తేదీ ఉదయం 8.21 గంటలకు పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ నేవీకి చెందిన అణుశక్తి సబ్‌మెరైన్‌ 093-417’ యాంకర్ చైన్ సముద్రంలో చిక్కుకుపోయింది. ఈ అత్యాధునిక సబ్‌మెరైన్ దాదాపు 350 అడుగులకుపైగా పొడవు ఉంటుంది. దీంతో ఆ జలాంతర్గామిలో బ్యాటరీల శక్తి అయిపోయింది. ఫలితంగా అందులో ఉన్న ఎయిర్ ప్యూరిఫైయర్, ఎయిర్ ట్రీట్‌మెంట్ వ్యవస్థలు పనిచేయడం ఆగిపోయి ఉండొచ్చని బ్రిటన్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. దీంతో ప్రత్యామ్నాయ వ్యవస్థకు మార్చారు. కానీ, అది కూడా విఫలం కావడంతో గాలి కలుషితమై హైపాక్సియా అనే పరిస్థితి ఏర్పడింది. దీనికి మరమ్మతులు చేయడానికి దాదాపు ఆరు గంటల సమయం పట్టినట్లు బ్రిటన్ నివేదికలు చెబుతున్నాయి. ఈ సమయంలో 55 మంది ప్రాణాలు వదిలినట్లు తెలుస్తోంది. మృతుల్లో 22 మంది ఆఫీసర్లు, ఏడుగురు ఆఫీసర్ క్యాడెట్లు, తొమ్మిది మంది పెట్టీ ఆఫీసర్లు, 17 మంది నావికులు ఉన్నారు. మృతుల్లో సబ్‌మెరైన్ కెప్టెన్ కర్నల్ షూ యోంగ్ పెంగ్ ఉన్నారు.

**పశ్చిమదేశాల నౌకల కోసం వేసిన ఉచ్చులో చిక్కొని:** ఈ సబ్‌మెరైన్ ప్రమాదం జరిగిన ప్రదేశానికి సమీపంలో క్వింగ్ డావ్ నౌకాదళ స్థావరం ఉంది. ఇక్కడికి అమెరికా, బ్రిటన్ జలాంత ర్గాములు కూడా రాకుండా ఎల్లో సముద్రంలో డ్రాగన్ ఏర్పాటు చేసిన ‘ చైన్, యాంకర్ ఉచ్చు’లో దాని సబ్‌మెరైనే చిక్కినట్లు డైలీ మెయిల్ కథనంలో పేర్కొంది. బీజింగ్ నౌకాదళం ఇలాంటి ఉచ్చులను వినియో గిస్తూ ఉంటుంది. ఈ ప్రమాదంపై స్పందించేందుకు బ్రిటన్‌కు చెందిన రాయల్ నేవీ తిరస్కరించింది. మరోవైపు ఈ ఘటన జరిగిందని నమ్మేందుకు బలమైన కారణాలున్నాయని ఓ బ్రిటన్ సబ్‌మెరైనర్ వివరించారు. చైనా సబ్‌మెరైన్లలో విపత్కర పరిస్థితుల్లో కార్బన్‌డై ఆక్సైడ్‌ను తీసుకొని ఆక్సిజన్‌ను ఉత్పత్తి చేసే కిట్లు లేకపోవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

**ఆగస్టులో తోసిపుచ్చిన చైనా:** ఈ ఘటన జరిగిన వెంటనే పశ్చిమ దేశాలకు చెందిన పలు పత్రికల్లో కథనాలు వెలువడ్డాయి. అప్పట్లో చైనా, తైవాన్ అధికారులు ఇలాంటి ఘటన ఏదీ జరగలేదని తోసిపుచ్చారు. అమెరికాకు చెందిన నౌకాదళ నిపుణుడు హెచ్‌ఐ సట్టన్ ఆగస్టు 22న చైనా నౌకాదళంలో శిక్షణ సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.

తెలంగాణ ప్రభుత్వం
రెవిన్యూ (భూ సేకరణ) శాఖ

ఫారం-6
(తెలంగాణ సవరణ చట్టం-2016లోని చాప్టర్ III ఎలోని 10 ఎ అనుసరించి)
(చట్టంలోని సెక్షన్-11 క్రింద దీనిలో 10ఎ మినహాయింపు కలదు)
(నిబంధన 6/12 చూడుము)
(ప్రాథమిక ప్రకటన)

గెజిట్ నెం. 32/2023 తేది: 29.09.2023
జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.జి/732/2021 తేది: 29.09.2023
స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (L.A) యాదాద్రి భువనగిరి ఫైల్ నెం.సి/364/2021 తేది: .09.2023

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి ఆదేశానుసారం యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడపర్తి గ్రామములో విస్తీర్ణం ఎ.7-25 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణములో భాగముగా హై లెవెల్ మెయిన్ కెనాల్ (హెచ్.యల్.యం.సి)ను నిర్మించుటకుగాను (బస్వాపురమ్ రిజర్వాయర్) కి.మీ.0.950 నుండి 1.635 మరియు 2.175 నుండి 2.340 వరకు దిగువ చూపిన భూమి అవసరమైయున్నదని భావించినందున సదరు భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

ప్రభుత్వము ఉత్తర్వుల నెం.35 I&CAD (LA.R&R/A2) శాఖ తేదీ:30.06.2017 ద్వారా కాళేశ్వరం ప్రాజెక్ట్ కొరకు భూసేకరణ నష్టపరిహారం మరియు పునరావాస కల్పన (పారదర్శకత మరియు న్యాయబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు) చట్టం-2013 లోని చాప్టర్-II (సామాజిక ప్రభావ లెక్కింపు అధ్యయనం) మరియు చాప్టర్ -III (ఆహార భద్రత పరిరక్షణ) వర్తింపు నుండి మినహాయింపు ఇవ్వనైనది.

కావున, పైన తెలిపిన భాగముగా హై లెవెల్ మెయిన్ కెనాల్ (హెచ్.యల్.యం.సి) నిర్మాణ నిమిత్తం యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం వడపర్తి గ్రామములో విస్తీర్ణం ఎ.7-25 గుంటలు భూమి యొక్క వివరములు ఈ దిగువ చూపిన విధముగా భూసేకరణ నిమిత్తం ప్రాథమిక ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్
గ్రామము : వడపర్తి మండలం : భువనగిరి జిల్లా : యాదాద్రి భువనగిరి

| సర్వే నం విస్తీర్ణం | భూమి రకం (ఖుష్కి/తరి) (పట్టా/ప్రభుత్వ/ ఇనాం) | పట్టాదారుని పేరు తండ్రి/భర్త పేరు | అనుభవదారుని పేరు తండ్రి/భర్త పేరు | భూసేకరణ చేయు విస్తీర్ణం | చెట్ల రకం/ నిర్మాణం రకం |
|---|---|---|---|---|---|
| 13/ 0.02 | పట్టా/తరి | మేడబోయిన మైసయ్య తండ్రి: ముత్తయ్య | మేడబోయిన మైసయ్య తండ్రి:ముత్తయ్య | 0.02 | వాటర్ సంపు-1 తుమ్మ-1,వాటర్ పైపులైను-1 |
| | | మేడబోయిన నర్సింహులు తండ్రి: ముత్తయ్య | మేడబోయిన నర్సింహులు తండ్రి: ముత్తయ్య | | తుమ్మ-1 |
| | | మేడబోయిన రాజు తండ్రి: ముత్తయ్య | మేడబోయిన రాజు తండ్రి: ముత్తయ్య | | తుమ్మ-1 |
| | | మేడబోయిన శ్రీశైలం తండ్రి: ముత్తయ్య | మేడబోయిన శ్రీశైలం తండ్రి: ముత్తయ్య | | తుమ్మ-1 |
| 566/ 0.04 | పట్టా/తరి | బదావత్ గోపాల్ తండ్రి: రాములు | బదావత్ గోపాల్ తండ్రి:రాములు | 0.04 | --- |
| 567/ 0.01¼ | ప్రభుత్వ/ ఖుష్కి | పోరంబోకు | పోరంబోకు | 0.01¼ | --- |
| 569/ 0.00¼ | పట్టా/ ఖుష్కి | మేడబోయిన గోపిక భర్త: బాలమల్లేష్ | మేడబోయిన గోపిక భర్త: బాలమల్లేష్ | 0.00¼ | --- |
| | | మేడబోయిన బాలయ్య భర్త: వెంకయ్య | మేడబోయిన బాలయ్య భర్త: వెంకయ్య | | |
| 591/ 1.03 | పట్టా/ ఖుష్కి | మేడబోయిన బాలయ్య తండ్రి: ఇస్తారి | మేడబోయిన బాలయ్య తండ్రి: ఇస్తారి | 1.03 | రాక్ వాల్స్ |
| | | మేడబోయిన బాలయ్య తండ్రి: బక్కనర్సయ్య | మేడబోయిన బాలయ్య తండ్రి: బక్కనర్సయ్య | | |
| | | మేడబోయిన నర్సింహ్మ తండ్రి: ఇస్తారి | మేడబోయిన నర్సింహ్మ తండ్రి: ఇస్తారి | | |
| | | మేడబోయిన మల్లయ్య తండ్రి: ఇస్తారి | మేడబోయిన మల్లయ్య తండ్రి: ఇస్తారి | | |
| | | మేడబోయిన శ్రీశైలం తండ్రి: ఇస్తారి | మేడబోయిన శ్రీశైలం తండ్రి: ఇస్తారి | | |
| | | తోటకూరి చంద్రయ్య తండ్రి: మల్లయ్య | తోటకూరి చంద్రయ్య తండ్రి: మల్లయ్య | | |
| | | మేడబోయిన సత్తయ్య తండ్రి: దశరథ | మేడబోయిన సత్తయ్య తండ్రి: దశరథ | | |
| | | మేడబోయిన బాల మల్లేశం తండ్రి: వెంకయ్య | మేడబోయిన బాలమల్లేశం తండ్రి: వెంకయ్య | | |
| 592/ 1.28½ | పట్టా/ ఖుష్కి | మేడబోయిన మల్లేష్ తండ్రి: బాల నర్సింహ్మ | మేడబోయిన మల్లేష్ తండ్రి: బాల ర్సింహ్మ | 1.28½ | తుమ్మ-2,రావి-1 సర్కారి తుమ్మ-5 రాక్‌వాల్స్-1 |
| | | తోటకూరి వెంకయ్య తండ్రి: ఐలయ్య | తోటకూరి వెంకయ్య తండ్రి: ఐలయ్య | | సమ్మలి నారా-1 కానుగ-2,వేప-1 |
| | | దుడబోయిన పాపయ్య తండ్రి: నర్సయ్య | దుడబోయిన పాపయ్య తండ్రి: నర్సయ్య | | --- |
| 594/ 0.15 | పట్టా/ ఖుష్కి | మేడబోయిన బాలయ్య తండ్రి: ఇస్తారి | మేడబోయిన బాలయ్య తండ్రి: ఇస్తారి | 0.15 | --- |
| | | మేడబోయిన బాలయ్య తండ్రి: బక్క నర్సయ్య | మేడబోయిన బాలయ్య తండ్రి: బక్క నర్సయ్య | | --- |
| | | మేడబోయిన నర్సింహ్మ తండ్రి: ఇస్తారి | మేడబోయిన నర్సింహ్మ తండ్రి: ఇస్తారి | | --- |
| | | మేడబోయిన మల్లయ్య తండ్రి: ఇస్తారి | మేడబోయిన మల్లయ్య తండ్రి: ఇస్తారి | | --- |
| | | మేడబోయిన శ్రీశైలం తండ్రి: ఇస్తారి | మేడబోయిన శ్రీశైలం తండ్రి: ఇస్తారి | | --- |
| | | తోటకూరి చంద్రయ్య తండ్రి: మల్లయ్య | తోటకూరి చంద్రయ్య తండ్రి: మల్లయ్య | | --- |
| | | మేడబోయిన సత్తయ్య తండ్రి: దశరథ | మేడబోయిన సత్తయ్య తండ్రి: దశరథ | | --- |
| | | మేడబోయిన బాల మల్లేశం తండ్రి: వెంకయ్య | మేడబోయిన బాల మల్లేశం తండ్రి: వెంకయ్య | | --- |
| 595/ 0.18 | పట్టా/ తరి | తోటకూరి బుచ్చమ్మ భర్త: వెంకయ్య | తోటకూరి బుచ్చమ్మ భర్త: వెంకయ్య | 0.18 | --- |
| 608/ 0.34 | చెర్వు శిఖం | చెర్వు శిఖం (ఎడచెర్వు) | చెర్వు శిఖం (ఎడ చెర్వు) | 0.34 | --- |
| 610/ 0.10 | పట్టా/ ఖుష్కి | మేడబోయిన మైసయ్య తండ్రి: ముత్తయ్య | మేడబోయిన మైసయ్య తండ్రి: ముత్తయ్య | 0.10 | --- |
| | | మేడబోయిన నర్సింహులు తండ్రి: ముత్తయ్య | మేడబోయిన నర్సింహులు తండ్రి: ముత్తయ్య | | |
| | | మేడబోయిన రాజు తండ్రి: ముత్తయ్య | మేడబోయిన రాజు తండ్రి: ముత్తయ్య | | |
| | | మేడబోయిన శ్రీశైలం తండ్రి: ముత్తయ్య | మేడబోయిన శ్రీశైలం తండ్రి: ముత్తయ్య | | |
| 610/ 0.10 | పట్టా/ ఖుష్కి | మేడబోయిన మైసయ్య తండ్రిముత్తయ్య మేడబోయిన నర్సింహులు తండ్రి: ముత్తయ్య మేడబోయిన రాజు తండ్రి: ముత్తయ్య మేడబోయిన శ్రీశైలం తండ్రి: ముత్తయ్య | మేడబోయిన మైసయ్య తండ్రి: ముత్తయ్య మేడబోయిన నర్సింహులు తండ్రి: ముత్తయ్య మేడబోయిన రాజు తండ్రి: ముత్తయ్య మేడబోయిన శ్రీశైలం తండ్రి: ముత్తయ్య | 0.10 | వివాదంలో ఉంది |
| 610/ 0.36½ | పట్టా/ తరి | మేడబోయిన నర్సమ్మ భర్త: నర్సయ్య | మేడబోయిన నర్సమ్మ భర్త: నర్సయ్య | 0.36½ | బోర్‌బావి-1, పైపులైను-1వాటర్ సంపు-1, తుమ్మ-2, కానుగ-3, రావి-1, సర్కారితుమ్మ-5, నారింగ-2,రాక్ వాల్స్-1 |
| 613/ 0.15 | పట్టా/ తరి | మేడబోయిన అండమ్మ భర్త: శ్రీశైలం | మేడబోయిన అండమ్మ భర్త: శ్రీశైలం | 0.01 | --- |
| | పట్టా/ తరి | మేడబోయిన బాలమ్మ భర్త: కొమురయ్య | మేడబోయిన బాలమ్మ భర్త: కొమురయ్య | 0.01 | --- |
| | పట్టా/ తరి | తాటికొండ శ్రీరాములు తండ్రి: నర్సయ్య | తాటికొండ శ్రీరాములు తండ్రి: నర్సయ్య | 0.05 | పైపులైను-1, వేప-2,నమిలినార -1, మోదుగు-1 |
| | పట్టా/ తరి | తాటికొండ బుచ్చిరాములు తండ్రి: నర్సయ్య | తాటికొండ బుచ్చిరాములు తండ్రి: నర్సయ్య | 0.03 | --- |
| | పట్టా/ ఖుష్కి | తోటకూర వెంకయ్య తండ్రి: ఐలయ్య | తోటకూర వెంకయ్య తండ్రి: ఐలయ్య | 0.05 | --- |
| 614/ 0.18 | పట్టా/ తరి | తోటకూర వెంకయ్య తండ్రి: ఐలయ్య | తోటకూర వెంకయ్య తండ్రి: ఐలయ్య | 0.06 | --- |
| | పట్టా/ తరి | దూడబోయిన పాపయ్య తండ్రి: నర్సయ | దూడబోయిన పాపయ్య తండ్రి: నర్సయ | 0.06 | --- |
| | పట్టా/ తరి | మేడబోయిన మల్లేష్ తండ్రి: బాల నర్సింహ్మ | మేడబోయిన మల్లేష్ తండ్రి: బాల నర్సింహ్మ | 0.06 | --- |
| 615/ 0.20 | పట్టా/ తరి | పిన్నెంరాములు తండ్రి: స్వామి | తుమ్మేటి మహేష్ తండ్రి: రాములు తుమ్మేటి మధు తండ్రి: రాములు | 0.20 | --- |
| | | తోటకూరిమల్లేష్ తండ్రిశివయ్య | | | --- |
| | | తోటకూరిశ్యానంద తండ్రిశివయ్య | | | --- |
| | | తోటకూరివెంకయ్య తండ్రిఐలయ్య | | | --- |
| | | మేడబోయిన మల్లేష్ తండ్రి: బాల నర్సింహ్మ | | | --- |
| | | తోటకూరి బాలయ్య తండ్రి: ఇస్మాయిల్ నర్సయ్య | | | --- |
| | | తోటకూరి మల్లమ్మ భర్త: కృష్ణమూర్తి | | | --- |
| | | తాటికొండ గణేష్ తండ్రిబాబయ్య | | | --- |
| | | మేడబోయినశ్రీశైలం తండ్రినర్సింహ్మ | | | --- |
| | | మేడబోయిన రాజు తండ్రి ముత్తయ్య | | | --- |
| | | మేడబోయినమైసయ్య తండ్రి ముత్తయ్య | | | --- |
| | | మేడబోయిననర్సింహులు తండ్రి ముత్తయ్య | | | --- |
| | | మేడబోయినరాజు తండ్రి ముత్తయ్య | | | --- |
| | | మేడబోయినమైసయ్య తండ్రి ముత్తయ్య | | | --- |
| | | మేడబోయిననర్సింహులు తండ్రి ముత్తయ్య | | | --- |
| | | మేడబోయినశ్రీశైలం తండ్రిముత్తయ్య | | | --- |
| | | మేడబోయిన బాలయ్య తండ్రినర్సయ్య | | | |
| కాలువ ప్రభుత్వ 0.09½ | | కాలువ | కాలువ | 0.009½ | --- |
| | | | మొత్తం:- | 7-25 | |

భూసేకరణ పునరావాసం మరియు పునఃస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం, 2016 (చట్టం 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరావాసం మరియు పునః స్థాపనలో మరియు హేతుబద్ధమైన నష్టపరిహారాన్ని పొందే హక్కు 2013 (కేంద్ర చట్టం 30/2013) యొక్క సెక్షన్ 11(1) యొక్క నిబంధనలను అనుసరించి సంబంధిత వ్యక్తులు అందరికీ తెలియజేయుటకుగాను ఈ ప్రకటన జారీ చేయడమైనది.

భూమి యొక్క ప్లాన్, ఏదైనా పనిదినము మరియు పనివేళలలో జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2, ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా వారి కార్యాలయములో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం/జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారు, ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), విభాగము-2, యాదాద్రి భువనగిరి జిల్లా గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించిన సెక్షన్ 12 ప్రకారం పై తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇతర పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

సెక్షన్ 11(4) ప్రకారం జిల్లా కలెక్టర్, యాదాద్రి భువనగిరి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి నోటిఫికేషన్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి ఎవరూ ఎటువంటి లావాదేవీలు/తాకట్లు మొదలగు చర్యలు చేపట్టరాదు.

సదరు చట్టంలోని సెక్షన్ (15) అనుసరించి ప్రతిపాదిత భూసేకరణపై ఏదైనా అభ్యంతరాలు గానీ, ఆక్షేపణలుగానీ ఉన్నట్లయితే సేకరణలో ఉన్న భూమితో ఎలాంటి సంబంధం ఉన్న వ్యక్తులైనా, పరిహారం నిర్ణయం కొరకు జరిపే సంప్రదింపుల వల్ల ప్రభావితులయ్యే వారెవరైనా ఇట్టి ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 60 (అరవై) దినములలోపు జిల్లా కలెక్టర్/అధీకృత అధికారి గారికి వారి అభ్యంతరములు వ్రాతపూర్వకంగా తెలియజేయవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్(భూ.సే), ఆర్ అండ్ ఆర్, విభాగము-2 ఇరిగేషన్ ప్రాజెక్ట్స్, యాదాద్రి భువనగిరి జిల్లా
సం/-జాయింట్ కలెక్టర్ యాదాద్రి భువనగిరి
సం/-జిల్లా కలెక్టర్ యాదాద్రి భువనగిరి

DIPR. RO.NO: 686 /LA/PP/Advt/Pub/2023-24

# అమెరికా చరిత్రలో తొలిసారి స్పీకర్‌కు ఉద్వాసన

**వాషింగ్టన్, అక్టోబరు:4:**అగ్రరాజ్యం అమెరికా ప్రతినిధుల సభ స్పీకర్ కెవిన్ మెకార్థీని పదవి నుంచి దించేశారు. ఆయనకు వ్యతిరేకంగా రిపబ్లికన్ పార్టీ నేత మ్యాట్‌గేజ్ అవిశ్వాస తీర్మానం తీసుకొచ్చారు. దీనిపై ఓటింగ్ చేపట్టి మెకార్థీని తొలగించారు. ఇలా ఓ స్పీకర్‌ను బలవంతంగా పదవీచ్యుతిడిని చేయడం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి. కాగా సుదీర్ఘ ఓటింగ్ తర్వాత ఈ యేడాది జనవరిలోనే మెకార్థీ స్పీకర్ పదవి చేపట్టగా 10 నెలలు తిరగకుండానే ఆయన ఉద్వాసనకు గురవడం గమనార్హం. గతేడాది జరిగిన మధ్యంతర ఎన్నికల్లో అమెరికా కాంగ్రెస్ ఎగువసభ సెనెట్‌ను అధికార డెమోక్రటిక్ పార్టీ కైవసం చేసుకుంది. కానీ ప్రజాప్రతినిధుల సభలో మెజారిటీ సాధించలేకపోయింది.



దిగువసభలోని మొత్తం435 సీట్లకు డెమోక్రాట్లు 213 సీట్లు గెలిస్తే, ప్రతిపక్ష రిపబ్లికన్లు అంతకు తొమ్మిది సీట్లు ఎక్కువగా 222 సీట్లతో మెజారిటీ పక్షంగా నిలిచారు. అయినప్పటికీ సభాపతిని ఎన్నుకోవడానికి రిపబ్లికన్లు అపసోపాలు పడ్డారు. పార్టీలో అంతర్గత విభేదాల కారణంగా రిపబ్లికన్ల మధ్య అంత సులువుగా ఏకాభిప్రాయం కుదరలేదు. నాలుగు రోజులపాటు ఏకంగా 15 దఫాలు ఓటింగ్ నిర్వహించగా చివరకు కెవిన్ మెకార్థీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. అయితే ఆ సమయంలో మెకార్థీ పదవిని చేజిక్కించుకోవడం కోసం పార్టీ నేతలతో ఓ ఒప్పందం చేసుకున్నారు. తన ఉద్వాసనకు ఒక్క రిపబ్లికన్ సభ్యుడు డిమాండ్ చేసిన అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్‌కు సమ్మతిస్తానని అన్నారు. ఇప్పుడదే ఒప్పందంతో మెకార్థీపై రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ అవిశ్వాసం తీసుకొచ్చారు. స్పీకర్ పదవి చేపట్టిన నాటి నుంచి మెకార్థీకి పలుమార్లు వ్యతిరేకత ఎదురైంది. హామీలను నిలబెట్టుకోలేదన్న ఫిర్యాదులూ వచ్చాయి. ఈ క్రమంలోనే గత వారాంతంలో అమెరికా ఫెడరల్ ప్రభుత్వాన్ని షట్‌డౌన్ ముప్పు నుంచి తొలగించేందుకు ఆయన తీసుకున్న చర్యలు మెకార్థీని ఇబ్బందుల్లోకి నెట్టేశాయి. 45 రోజులపాటు నిధుల మంజైరుకు ఇబ్బందిలేకుండా చేసే స్వల్పకాల బిల్లులకు గతవారం ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లులను తొలుత రిపబ్లికన్లు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో బిల్లులు ఆమోదం పొందడం అసాధ్యమైన పరిస్థితుల్లో దిగువ సభ స్పీకర్ మెకార్థీ ప్రత్యేక చొరవ చూపారు. దేశ ప్రజలకు కలిగే ఇబ్బందులు నివారించేందుకు బిల్లులను ఆమోదించాలని సభ్యులను కోరారు. దీంతో స్పీకర్ మాటకు తలొగ్గి రిపబ్లికన్లు బిల్లుకు ఆమోదం తెలిపారు. అయితే ఈ పరిణామంతో మెకార్థీపై వ్యతిరేకత మరింత పెరిగింది. పదవిని కాపాడుకునేందుకు ఆయన డెమెక్రాట్లతో చేతులుకలిపారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ క్రమంలోనే ఆయనపై రిపబ్లికన్లు అవిశ్వాసానికి సిద్ధమయ్యారు. స్పీకర్ పదవి కోసం ఈ ఏడాది జనవరిలో మెకార్థీతో తీవ్రంగాపోటీ పడిన రిపబ్లికన్ నేత మ్యాట్ గేజ్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. తొలుత దీనిపై ప్రిసైడింగ్ అధికారి చర్చ చేపట్టారు. అనంతరం ఓటింగ్ చేపట్టగా 216,220 ఓట్లతో అవిశ్వాసం నెగ్గింది. ఫలితంగా మెకార్థీని పదవి నుంచి తొలగించి స్పీకర్ పదవి ఖాళీ అయినట్లు ప్రకటించారు. ప్రస్తుతానికి మరో రిపబ్లికన్ నేత పాట్రిక్‌హెన్రీకి తాత్కాలిక స్పీకర్ బాధ్యతలు అప్పగించారు. కొత్త స్పీకర్‌ను ఎన్నుకునేవరకు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. అయితే మెకార్థీ ఉద్వాసనతో ప్రతినిధుల సభలో రిపబ్లికన్ పార్టీలో మరోసారి గందరగోళం నెలకొంది. ఇప్పుడు కొత్త స్పీకర్‌ను ఎన్నుకోవడం రిపబ్లికన్లకు మరోసారి సవాల్‌గానే మారింది.



# వైద్యవిద్యలోనూ తెలంగాణే నం.1



కండ్లకోయంలో సిఎంఆర్ వైద్య కళాశాలను ప్రారంభించిన మంత్రి హరీశ్‌రావు

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
## కండ్లకోయలో సిఎంఆర్ వైద్య కళాశాల ప్రారంభం

**మేడ్చల్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** వైద్యంతోపాటు వైద్యవిద్యను పేదలకు అందిచడంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని కండ్లకోయ గ్రామంలో సీఎంఆర్ మెడికల్ సైన్సెస్ కళాశాలను బుధవారం ఆయన కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి, గనులు, భూగర్భశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో కలిసి ప్రారంభించారు. హెలికాప్టర్ ద్వారా కళాశాల ప్రాంగణంలో దిగిన ఆయనకు బ్రహ్మాండంగా నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. కళాశాల ప్రారంభోత్సవ అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యవిద్యకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపిస్తు యాభై శాతం పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు.

రాష్ట్రంలో గతంలో 2850 మెడికల్ సీట్లు ఉండగా నేడు నాలుగు రెట్లు అధికంగా తెలంగాణ రాష్ట్రం 10 వేల మంది డాక్టర్లను ప్రతి ఏటా తయారుచేస్తున్నదని అన్నారు. తెలుగు విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించడానికి ఇక్కడ సీట్లు లేక రష్యా, ఉక్రెయిన్, చైనాతో పాటు ఇతర దేశాలకు వెళ్లి నానా ఇబ్బందులు పడేవారని, కాని నేడు రాష్ట్రం దాటి వెళ్లకుండా స్వంత జిల్లాలోనె వైద్యులుగా మారుతున్నారంటే బిఆర్ఎస్ ప్రభుత్వం వైద్యవిద్యపై ఎంత అభివృద్ధి సాధించిందో గమనించాలన్నారు. హైదరాబాద్‌తోపాటు ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసి కేవలం వైద్యవిద్యకే కాకుండ పేదలకు అన్ని రకాల వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులే కాకుండ నూతన ప్రైవేట్ వైద్యవిద్యాలయాలతో 500 పడకల ఆస్పత్రులు ఏర్పాటవుతున్నాయన్నారు. కండ్లకోయలో సీఎంఆర్ వైద్య కళాశాల అత్యాదునిక సదుపాలయాలతో ఏర్పాటు చేయడం అభినంద నీయమని ఈ సందర్భంగా అన్నారు. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ తమ కుటుంబ ఆధ్వర్యంలో మేడ్చల్ పరిసర ప్రాంతంలోనె నాలుగు వైద్య కళాశాలలు ఏర్పాటు చేశామని, ఈ కళాశాల ద్వారా నామమాత్రపు ఫీజుతో పేద విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. తమ కళాశాలల ద్వారా ఏర్పాటు చేసిన ఆస్పత్రుల్లో పేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నామని తాను అనుకున్నవన్నీ సాధించామని, తన చివరి క్షణం వరకు పేదలకే తన జీవితాన్ని అంకితం చేస్తానని, ఇప్పటికే పేదలకు చేసిన సేవతో తన జీవితం దన్యమైందని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీఎంఆర్ వైద్య కళాశాల చైర్మన్ గోపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, ఫిర్జాదిగూడ కార్పోరేషన్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, మేడ్చల్ జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, మల్లికార్జున్ ముదిరాజ్, మున్సిపల్ కమిషనర్ రాములు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్‌లో సిఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

## ఉప్పల్‌లో సిఎంఆర్ షాపింగ్‌మాల్ ప్రారంభం

### సందడి చేసిన నటి కృతిశెట్టి.. హాజరైన నేతలు

**హైదరాబాద్ (ఉప్పల్), అక్టోబరు 4, ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాలలో అతిపెద్ద వస్త్ర వ్యాపార సంస్థ, సిఎంఆర్ షాపింగ్‌మాల్‌ను బుధవారం రాష్ట్ర పశుసంవర్థక, మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంత్రి తలసానితో పాటు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి, మొదటి కొనుగోలుదారుడు, వాసవి గ్రూప్ సిఎండి యర్రం విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ సిఎంఆర్ లాంటి పెద్ద గ్రూప్ మన ఉప్పల్‌లో ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. వస్త్రవ్యాపార రంగంలో సిఎంఆర్ సేవలు అభినందనీయమన్నారు. సిఎంఆర్ అధినేత, ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి వస్త్ర సౌరభం ఉప్పల్‌లో లభిస్తుందని, ప్రజలు తమకు కావాల్సిన అన్ని రకాల వేడుకలకు సిఎంఆర్ తగు విధంగా అన్ని మోడల్స్‌లో కుటుంబం అందరికి నచ్చే విధంగా వస్త్రాలు అతి తక్కువ ధరలకే అందించడం సిఎంఆర్ ప్రత్యేకత అన్నారు. ప్రతి వారికి అతి తక్కువ ధరలలో అన్ని రకాల వస్త్రాలు సిఎంఆర్‌లో లభిస్తాయన్నారు. సిఎంఆర్ మేనేజింగ్ డైరెక్టర్ మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తమ 25వ షోరూమ్‌ను ఉప్పల్‌లో ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సిఎంఆర్ అంటే దివన్‌స్టాఫ్‌షాప్ అని, అందరికి నచ్చే విధంగా అన్ని రకాల స్టైల్స్, డిజైన్స్ లభిస్తాయన్నారు.

తమ వద్ద అన్ని వర్గాలకు అందుబాటు ధరలలో లభించే విధంగా లక్షలలో డిజైన్లు, వేలలో వెరైటీలు లభిస్తాయన్నారు. సినీతార కృతిశెట్టి సందడి చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అన్ని ఫ్లోర్లలో కలియ తిరుగుతూ తన శైలిలో ప్రజలను, అభిమానులను ఆకట్టుకునే విధంగా హావభావాలతో సందడి చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, తలసాని సాయికిరణ్ యాదవ్, దైవజ్ఞశర్మ, పలువురు పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రకాశ్ అంబేద్కర్‌తో కోదండరాం భేటీ

### దేశ, రాష్ట్ర రాజకీయాలపై చర్చ

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** హైదరాబాద్ విచ్చేసిన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్‌ను తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరామ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం దేశంలో, రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు పౌరసంఘాల పాత్ర తదితర అంశాలపై చర్చించారు. కేంద్రంలోని ఎన్డీయే, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు అప్రజాస్వామిక, అనైతిక పాలన సాగిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ రెండు ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామిక పద్ధతిలో పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందనీ, ఇందుకోసం సుదీర్ఘ ప్రజా ఉద్యమాలను నిర్మించాలనీ, ఈ దిశగా మేధావులు, పౌరసంఘాలు కలసి రావాలని ప్రకాశ్ అంబేద్కర్, కోదండరామ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా, కోదండరాం వెంట టీజేఎస్ నేత బైరి రమేశ్ ఉన్నారు.

## టెంపుల్ ఆర్కిటెక్చర్‌లో బిఎ ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఆలయ నిర్మాణంలో మూడు సంవత్సరాల బీఏ డిగ్రీలో ప్రవేశానికి ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీ (వైటీడీఏ) ప్రకటించింది. బీఏ (ట్రెడిషనల్ స్కల్ప్చర్, ఆర్కిటెక్చర్) కోర్సులో ప్రవేశానికి ఈనెల 16 సాయంత్రం 4.30 లోగా దరఖాస్తులు సమర్పించాలని కోరింది. మరిన్ని వివరాలకు డబ్ల్యు డబ్ల్యుడబ్ల్యు. వైటిడీఏ.ఇన్, లేదా 040 23400616, 9705887664 నంబర్లలో సంప్రదించాలని వైటీడీఏ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది.

## కాంగ్రెస్ గెలుపును ఎవరూ ఆపలేరు

### టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణలో జరిగే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరు అని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లురవి ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తం చేశారు. బి ఆర్ఎస్ నేతలు కాంగ్రెస్‌ను పాతరేస్తామని అనడం అవివేకం అని పేర్కొన్నారు. బిజెపి బిఆర్ఎస్ కలిసి కాంగ్రెస్ ఓటమికి కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజలంతా కలిసి బిజెపి బిఆర్ఎస్‌ను కలిపి పాతరేస్తాయని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ భారత్‌జోడోయాత్ర, ఆరు గ్యారెంటీలు, కర్ణాటక రాష్ర్టం విజయాలు కాంగ్రెస్‌పార్టీని తెలంగాణలో విజదిశగ నడిపిస్తాయి. బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందాలు బయటపడ్డాయి దీనితో ప్రజలు కాంగ్రెస్‌పార్టీవైపు చూస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుండటంతో దేశంలో రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

## 2004లోనే ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ పార్టీ సంతకం

### కాంగ్రెస్‌కు వారంటీ లేనిదే తెలంగాణ ఇచ్చిందా? విద్యా హక్కు చట్టం తెచ్చింది కాంగ్రెస్ కాదా?: ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** 2004లోనే కాంగ్రెస్ రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిం దని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మంత్రి కెటిఆర్‌పై మండిపడ్డారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో బుధవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. బిజెపి,టిఆర్ఎస్ ఇద్దరు తోడు దొంగలేనని మోడీ, కెసిఆర్ ఇద్దరూ ఒక్కటేనని అన్నారు. నీతి నియమంలేని నాయకులు, సమయాను కూలంగా ఎవరితోనైనా కలుస్తారని విమర్శించారు. యావర్‌రోడ్డును గత ఎన్నికల్లో ప్రధాన అంశం చేశారు కాని పరిష్కారం కోసం రూ.100 కోట్లు ప్రకటించలేదన్నారు.

పాలన వికేంద్రీకరణలో భాగంగా ఏ రాష్ట్రంలోనైనా జిల్లాలు ఏర్పాటు చేయడం సహజమన్నారు. ములుగు, భూపాలపల్లి, అసిఫాబాద్, నారాయణపేట్ జిల్లాలుగా ఏర్పాటు చేసినప్పుడు ఒకప్పుడు జగిత్యాల సబ్ డివిజన్లో భాగంగా ఉన్న సిరిసిల్ల కన్నా జగిత్యాల ఏ విధంగా తీసిపోయిందో మంత్రి కెటిఆర్ చెప్పాలన్నారు. కాలువలకు మోటార్లు పెట్టించామని చెప్పుకోవడం హాస్యాస్పదమని, తాటిపల్లి గ్రామానికి వెళ్లి రైతులను అడిగితే తెలుస్తుందని అన్నారు. మంత్రి కెటిఆర్ మాట మాట్లాడితే అంతూ పొంతూ ఉండదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఒక్క గుంట భూమి సేకరించారా అని ప్రశ్నించారు. బిజెపి,టిఆర్ఎస్ రెండు ఒక్కటేనని లోకమంతా తెలుసని అన్నారు. 2018లో కేంద్రంలో బిజెపి ప్రవేశపెట్టిన ప్రతిబిల్లును సిఎం కెసిఆర్ సమర్థించారు. కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ సభ్యులు గిరి నాగభూషణం, బండ శంకర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి, మండలాధ్యాక్షుడు జున్ను రాజేందర్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేంధర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య, గుంటి జగదీశ్వర్,విసిసిఎ సెట్ కన్వీనర్ చాంద్‌పాషా,జిల్లా కాంగ్రెస్ కార్మిక విభాగం అధ్యక్షులు బొల్లి శేఖర్,వేణు,మహిపాల్,నరేష్ పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌కు బిజెపి మద్దతు వ్యవహారం..

## నాపై మంత్రి కెటిఆర్ వ్యాఖ్యలను ఖండిస్తున్నా

### బిజెపి ఎంపి డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** 2018లో బిజెపి, బిఆర్ఎస్‌కు మద్దతిస్తుందని తాను చెప్పినట్లు మంత్రి కెటిఆర్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని, ఇది అసత్యపు ప్రచారం అని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది దురుద్దేశపూరితమైందన్నారు. బుకాయించడం, దబాయించడం, అబద్ధాలు చెప్పడం కల్వకుంట్ల కుటుంబానికి, అలవాటు అన్నారు. తమ తప్పులను, ఎత్తి చూపితే కళ్ల మంటలతో బట్టగాల్చి మీదేసేలా నిందలు, దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. నకిలీ హామీలు, వెకిలి చేష్టలు, అబద్దపు ప్రచారాలు కెసిఆర్ ఫ్యామిలీకి, బిఆర్ఎస్ నాయకులకు పరిపాటే అన్నారు. బిజెపి ఒక సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకునే పార్టీ, అంతేకానీ, బిఆర్ఎస్ అవసరాల కోసం పక్కదారి తొక్కే పార్టీ కాదన్నారు. ఎన్నికలొస్తే చాలు, ఏదో ఒక పార్టీతో లాలూచీపడటం, కేవలం స్వార్థపూరిత రాజకీయాల కోసం పొత్తుల డ్రామాలతో ఓట్ల రాజకీయం చేయడమే వాళ్ల నైజం అన్నారు. టిఆర్ఎస్-బిఆర్ఎస్ వంచన అనే పునాదిపై స్థాపించబడింది. పార్టీ విధానాలతో, సిద్ధాంతాలతో సంబంధం లేకుండా నడుచుకునే పార్టీ అన్నారు. ఎంతో మంది అమర వీరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణాను కుటుంబ పాలనతో కబ్జా చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి బిఆర్ఎస్ పార్టీ పొత్తులతోనే కాలం వెల్లదీస్తుందన్నారు. ప్రతి ఎన్నికల్లో వివిధ పార్టీలతో తెరచాటు ఒప్పందాలు, పొత్తులు పెట్టుకున్న బిఆర్ఎస్ పార్టీకి బిజెపి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. వారసత్వ కుటుంబ రాజకీ యాలతో సంబంధం ఉన్న ఏ పార్టీని కూడా బిజెపి ప్రోత్స హించదు, దరిచేరనివ్వదన్నారు. ఎన్నికల్లో నైతికంగా గెలిచేవారినే యోధులు అంటారు, అవకాశవాద రాజకీయాలతో గట్టెక్కే పరాన్నజీవిగా బిఆర్ఎస్ ముద్ర వేసుకుందన్నారు.

### తెలంగాణ ప్రజల కోసం

## కరెంటు తీగలు పట్టుకోవడానికి సిద్ధం

### లాగ్‌బుక్‌లు తీసుకొచ్చి 24 గంటలు కరెంటు సరఫరా నిరూపించాలి
### భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సవాల్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల కోసం కరెంటు తీగలు పట్టు కోవడానికి సిద్ధం ఎక్కడ కూడా 24 గంటల కరెంటు ఇవ్వడం లేదు, సబ్‌స్టేషన్ లాగ్ బుక్ పట్టుకొని కెటిఆర్ చర్చకు రావాలని భువనగిరి ఎంపి,తెలంగాణ ఎన్నికల స్టార్‌కాంపైనర్ కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు కొమ్మి శెట్టి నర్సింలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వంగల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ ఓంకార్ గౌడ్‌లు బిఆర్ఎస్ నుంచి రాజీనామాచేసి కాంగ్రెస్‌లో హైదరాబాద్‌లో కొమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా కొమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ పథకాలు కేవలం ఆయన పార్టీలో కార్యకర్తలకు మాత్రమే వర్తింప చేస్తున్నాడని ఆరోపించారు. సోనియమ్మ చెప్పిన ఆరు గ్యారెంటీలు చిన్న పథకాలైనా ప్రజలందరికి నిత్యవసరాలు అనిఆయన అన్నారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక పథకాలు ప్రవేశపెడుతాడు ఆచరించరు అలాంటిదే గృహలక్ష్మీపథకం సొంత స్థలం ఉన్నవారికి గృహనిర్మాణంకు 3లక్షల రూపాయలు ఇస్తామని ఇవ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 60రోజులు కష్టపడితే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆలేరులో సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని చెప్పారు. బీర్ల ఐలయ్య గెలుపుకు అందరు కృషిచేయాలని వచ్చే రెండు రోజుల్లో అభ్యర్థుల ప్రకటన జరిగే అవకాశం వుందని ఆయన తెలిపారు. ఆలేరు ఎమ్మెల్యే కంటే నేనే ఎక్కువ సమయం ప్రజలతో ఉన్నానని ఆయన తెలిపారు. యాదగిరి గుట్ట నుంచి ఎన్నికల ప్రచారం మొదలు పెడుతానని ఆయన ప్రకటించారు. ముఖ్యమంత్రి సచివాలయం కూల్చి వందల కోట్ల ప్రజాధనం నష్టపరిచారు. వాస్తుకులేదని



సచివాలయంకొత్తది కట్టిండు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని పథకాలు అమలు చేస్తుందని మేనిఫెస్టోలో వున్న ప్రతి పథకం అమలు చేయకపోతే రాజీనామా చేస్తామని చెప్పారు. ప్రజలారా బిఆర్ఎస్ ఇచ్చే డబ్బులకు ఆశపడకండి ఆలోచించి ఓటు వేయండి అని ఆయన కోరారు.

## ఓటరు లిస్టులో తప్పులు ఉంటే సరిచూసుకోండి: రోనాల్డ్ రోస్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** హైదరాబాద్ జిల్లా పరిధిలో ఓటరు లిస్టులో తప్పు ఒప్పులు ఉంటే సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ప్రటకించారు. రెండవ స్పెషల్ సమ్మరి రివిజన్‌ను ప్రచురించినట్లు తెలిపారు. జిల్లా పరిధిలోని 15 నియోజకవర్గాల పరిధిలో ఉన్న ఈ లిస్టులను ప్రకటించారు. లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫాం.6, ఫాం.7, ఫాం.8లో తెలుపాలన్నారు. నామినేషన్‌ల చివరి తేది వరకు అభ్యంతరాలను పరిశీలించనున్నట్లు వెల్లడించారు.

## అర్చకులు, పురోహితులను తక్షణమే ఆదుకోవాలి

### భాగ్యనగర అర్చక పురోహిత సంఘం విజ్ఞప్తి

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దేవాలయాలలో పనిచేస్తూ దుర్భర జీవనం గడుపుతున్న అర్చకులు, పురోహితుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని భాగ్యనగర అర్చక పురోహిత సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు బుధవారం భాగ్యనగర అర్చక పురోహిత సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టు శ్రీనివాసాచార్యులు, గౌరవ అధ్యక్షుడు భాస్కరబట్ల రామశర్మ విడుదల చేసిన ప్రకటనలో తెలంగాణ ప్రభుత్వం అర్చకులు, ఆలయ ఉద్యోగులకు పే స్కేల్‌ను విజయవంతంగా అమలు చేస్తున్నదనీ, కానీ, ఆలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న అర్చకులు, ఉద్యోగులకు ప్రతీ నెలా సరైన తేదీన వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని చెప్పారు. కొందరికి లోన్లు ఉండి వాటిని కట్టలేకపోతున్నారనీ, మరికొందరు లోన్లకు వెళ్లిన సమయంలో ప్రతీ నెలా సరైన తేదీన జీతాలు రాని కారణంగా లోను ఇవ్వడం ఇవ్వడం కుదరదని బ్యాంకర్లు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నం.577 ప్రకారం...రాష్ట్రంలో ఉన్న 5620 మంది అర్చక ఉద్యోగులకు కేవలం 3 వేల మంది అర్చక ఉద్యోగులకు మాత్రమే లభించిందని పేర్కొన్నారు. మిగతా వారందరికి సైతం గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇప్పించాలనీ, వారసత్వ నిబంధనల జీవో అమలు చేయడం ద్వారా దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న అనువంశిక అర్చక సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయపడ్డారు. వంశపరంపరాగత అర్చకుల పద్ధతులను తెలంగాణలో ముతవల్లి అనబడే వ్యవస్థలను ప్రభుత్వం నిలిపివేస్తే సంప్రదాయ దేవాలయాలు, గ్రామీణ దేవాలయాలు మూతపడతాయని 1996లో ఎంవీ సౌందరరాజన్ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు సానుకూలంగా స్పందించిన విషయాన్ని తెలంగాణ ప్రభుత్వం గమనించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణకు అనువంశిక అర్చకుల వారసత్వం, సర్వీస్ రూల్స్ ఇంకా అమలు కాలేదనీ, కానీ, ఆంధ్రప్రదేశ్‌కు 2019 నుంచే జీవో ఎం.439 ద్వారా అమల్లోకి వచ్చాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గుడిలో పనిచేసి 65 ఏళ్లు దాటిన పెన్షన్ రాని పూజారులకు రూ.15 లక్షలు ఇవ్వాలనీ, లేనిపక్షంలో అర్యక సంక్షేమ నిధి నుంచి పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా శ్రీనివాసాచార్యులు, రామశర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## బిజెపి, బిఆర్ఎస్ అవినీతిని ఆధారాలతో ఎండగట్టండి

- టిపిసిసి అధికార ప్రతినిధుల సమావేశంలో మాణిక్‌రావ్ ఠాక్రే

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ బిజెపి అవినీతిని ఆధారాలతో సహా ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజాభిప్రాయం కాంగ్రెస్‌కు అనుకూలంగా మలిచే కీలక బాధ్యత టిపిసిసి అధికార ప్రతినిధులదే అని ఏఐసిసి ఇంచార్జ్ మానిక్‌ఠాక్రే తెలిపారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలనుఎప్పటికప్పుడు వివరించామని ఇపుడు ఎన్నికల సమయంలో వాటిని గుర్తుచేసి ప్రజలను అప్రమత్తం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు వివరించి కర్నాటకలో అమలు చేస్తున్న విధానం తెలుపాలని చెప్పారు. కాంగ్రెస్ మేనిఫెస్టో లను డిక్లరేషన్‌లను ప్రజలకు వివరించాలని కోరారు.

సామాజిక మాధ్యమాలను ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియాను ప్రచార కార్యక్రమం విస్తృతంగా చేపట్టాలి అని అన్నారు. అధికార ప్రతినిధులు అప్రమత్తంగా వుండాలని నిరంతరం రాజకీయ పరిణామాలను పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, మీడియా కమిటీ చైర్మన కుసుమకుమార్, ఏఐసిసి కార్యదర్శి రోహిత్‌చౌదరీ, మన్సూర్ అలీఖాన రోహన్‌గుప్తా పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఓటు చీల్చడానికి ఎంఐఎం, బిజెపి కుట్ర

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక ఓటను చీల్చడానికి బిజెపి ఎంఐఎం కుట్రలు చేస్తున్నదని ఏఐసిసి ఇంచార్జ్ మాణిక్‌రావ్ ఠాక్రే ఆరోపించారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ చత్తీస్‌ఘడ్,రాజస్థాన్‌లో విచారణ సంస్థలు వుసిగొల్పుతున్న మోదీ తెలంగాణలో ఎందుకు అక్రమాలు జరుగు తున్నా కేసులు పెట్టడంలేదు అని ప్రశ్నించారు.

కాళేశ్వరంలో కేసిఆర్ దోచుకున్నాడని అన్న మోదీ సిబిఐ ఇడితో విచారణ జరిపించవచ్చుకదా అని సందేహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో డిప్యూటి సిఎంను లిక్కర్ కేసులో అరెస్టు చేసిన బిజెపి కేంద్రప్రభుత్వం కవితను ఎందుకు అరెస్టుచేయలేదు.

బిజెపితో బిఆర్ఎస్‌తో ఎంఐఎంతో కాంగ్రెస్ కొట్లాడుతుందని రాహుల్ గాంధీ ప్రకటించిన వాస్తవం ప్రజలు గుర్తించాలని కోరారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఎంఐఎం బిజెపి ఒకే జట్టుగా కాంగ్రెస్‌పై రాజకీయ పోరాటం చేస్తున్నాయని అన్నారు.

## తెలంగాణ మోడల్ అంటే అవినీతి తప్ప మరేంలేదు

- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ మోడల్ అంటే అవినీతి మోడల్ అని అంతకు మించి ఏమీ లేదని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ ప్రధాని మోడిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నాలుకను మడతపెట్టి కుట్టేస్తామన్నారు. బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్న మాటలను ఖండిస్తున్నామన్నారు. రూ.9లక్షల కోట్ల రూపాయయలను తెలంగాణ అభివృద్ధి కోసం మోడి కేటాయించారన్నారు. అది మీకు కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. కెసిఆర్ అంటే కల్వకుంట్ల చీటర్‌రావు,కెటిఆర్ కంత్రి తారక్‌రామారావు అన్నారు. టిహెచ్‌ఆర్ అంటే తన్నీర్ అర్యాష్‌మెంట్‌రావు అన్నారు. వీరంతా అడ్డగోలుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చింది కల్వకుంట్ల కుటుంబం కోసం అన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అబద్ధం తప్ప నిజం చెప్పని కెసిఆర్ కుటుంబ సభ్యులు, వారి బంధువులు అన్నారు. వాస్తవాలను ప్రజల ముందుకు మోడి తెచ్చారన్నారు. తెలంగాణ మోడల్ అంటే అవినీతి మోడల్ అంతకు మించి ఏమీలేదన్నారు. మోడి మాటలు భరించలేక అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. పిచ్చికుక్కల మిమ్మల్ని కరిచాయన్నారు. ఎన్నికల షెడ్యూ వచ్చే వరకు దళిత బంధు, బిసి బంధు త్వరగా పూర్తిచేయాలన్నారు. లబ్దిదారుల లిస్ట్ తీసుకోండి, ఆ లోపు ఎన్నికల షెడ్యూల్ వస్తుందని మంత్రి చెప్పడలో పథకాల అమలులో వారి చిత్తశుద్ధి ఎంటో అర్థమవుతుందన్నారు.

తెలంగాణ మీ అబ్బజాగిరా? ప్రధాని ఎక్కడికైనా వెళ్తారు. తెలంగాణ ప్రజలకు బిఆర్ఎస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఏ పార్టీలో ఉన్న పాలమూరు ప్రజల కోసం పనిచేశాం అన్నారు. పాలమూరు-రంగారెడ్డి డిజైన్లు మార్చి అడ్డగోలుగా లక్షల కోట్లు అంచనాలు పెంచారన్నారు. కేంద్రానికి ప్రాజెక్టు వివరాలు చెప్పకుండా ఇక్కడ వగల ఏడుపులు ఏడుస్తున్నారన్నారు. ఓట్ల కోసం కెసిఆర్ భూములు అమ్మకానికి పెడుతునా్నరన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో కర్ణాటక ప్రజలకు మోసం చేశారన్నారు. కాంగ్రెస్-బిఆర్ఎస్ ఒక్కటే అన్నారు. రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసును పక్కన పెట్టారు. బిఆర్ఎస్-కాంగ్రెస్-ఎంఐఎం పార్టీలదన్నారు. పెవికాల్ బంధం మాది కాదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రజలను మోసం చేస్తేనే గెలుస్తామని చెబుతున్నారు. నరేంద్రమోడి పర్యటనతో ప్రత్యర్థి పార్టీల నేతలకు ముచ్చెమటలు పడుతున్నాయన్నారు. లోపాయికారి ఒప్పందంతోనే బిఆర్ఎస్ కాంగ్రెస్ పనిచేన్నాయన్నారు.



బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



సిక్కింలో కురిసిన భారీ వర్షాలకు బుధవారం నీట మునిగిన ముగుథాంగ్ ప్రాంతం

# 16న వరంగల్‌లో బిఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,అక్టోబర్4:** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తున్న వేళ అధికార బిఆర్ఎస్ పార్టీ స్పీడ్ పెంచింది. ఇప్పటికే అసెంబ్లీ ఎన్నికల్లో బరిలో దిగే అభ్యర్థి జాబితాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల మేనిఫెస్టోపై బిఆర్ఎస్ పార్టీ తాజాగా కీలక ప్రకటన చేసింది.

అక్టోబర్ 16వ తేదీన వరంగల్‌లో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను ప్లాన్ చేసింది. ఈ బహిరంగ సభలోనే సిఎం కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు వెల్లడించారు. వరంగల్ సభలో మేనిఫెస్టోను ప్రకటిస్తున్నాం, శుభవార్త వినడానికి ప్రజలంతా సిద్ధంగా ఉండండి, ఈసారి ప్రతిపక్షాలు మైండ్ బ్లాక్ అయ్యేలా బిఆర్ఎస్ మేనిఫెస్టో ఉంటుందని తెలిపారు.

# మేం ఫైటర్స్.. చీటర్స్ కాదు

## బిజెపి అంటే బిగ్గెస్ట్ జూటా పార్టీ

## 2018లో బిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తామన్న లక్ష్మణ్

## ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, అక్టోబరు 4 ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పడిన తరువాత తమ బాస్ ఎవరితోనూ పొత్తు పెట్టుకోలేదని ఆ అవసరం కూడా తమకు లేదని మంత్రి కెటిఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా బిజెపిపై మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. రాష్ట్ర ఆవిర్భావం తరువాత మాతో పొత్తు కోసం ఎన్నో విజ్ఞప్తులు వచ్చాయన్నారు. కెసిఆర్‌ను ఓడించేందుకు గతంలో ప్రతిపక్షాలు అన్ని కలిసి పనిచేశారన్నారు. బిజెపి అంటే బిగ్గెస్ జూటా పార్టీ అన్నారు. 2018లో ఆ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ వచ్చి బిఆర్ఎస్‌కు మద్దతు ఇస్తామన్నారు. ఢిల్లీ బాస్‌ల అనుమతి లేకుండానే ఆయన ఈ కామెంట్స్ చేశారా అంటూ ప్రశ్నించారు. బిజెపి చేసిన ఆఫర్‌ను బిఆర్ఎస్ తిరస్కరించిందన్నారు.

సెలెక్టీవ్ అమ్నేషియాతో బాధపడుతూ ఇష్టం వచ్చినట్లు స్టోరీలు అల్లే పొలిటికల్ టూరిస్టులు ఈ విషయాన్ని తెలుసుకోవాలన్నారు. 105 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాని పార్టీతో పొత్తుపెట్టుకునే అవసరం మాకు లేదన్నారు. జిహెచ్ఎంసిలో బిఆర్ఎస్‌కు సంపూర్ణ మెజారిటీ వచ్చిందన్నారు. బిజెపి మద్దతు తీసుకోవాల్సిన అవసరం లేదని, మేం ఫైటర్స్, చీటర్స్ కాదు అంటూ ట్వీట్ చేశారు.

# రణ్‌బీర్‌కపూర్‌కు ఇడి సమన్లు

>> ఇటీవల మహదేవ్ ఆన్‌లైన్ బెట్టింగ్ కేసులో ఇడి చేపట్టిన దర్యాప్తులో పలువురు బాలీవుడ్ సెలబ్రిటీల పేర్లు వినిపించడం కలకలం రేపిన విషయం తెలిసిందే. బెట్టింగ్ యాప్ మాటున జరుగుతున్న ఓ భారీ కుంభకోణాన్ని ఇటీవల ఇడి బట్టబయలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన సౌరభ్ చంద్రశేకర్, రవి ఉప్పల్ యుఎఇలోని దుబాయ్‌ కేంద్రంగా దేశంలో మహదేవ్ బెట్టింగ్ యాప్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అయితే వీరు ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ముసుగులో మనీలాండరింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఇడి గుర్తించింది. బెట్టింగ్ యాప్ ద్వారా వచ్చే మొత్తాన్ని ఆఫ్‌షోర్ ఖాతాలకు తరలించేందుకు హవాలా మార్గాన్ని అనుసరిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. కొత్త యూజర్లను ఆకట్టుకోవడానికి ఈ బెట్టింగ్ యాప్ పెద్దఎత్తున ప్రకటనల కోసం ఖర్చు చేసినట్లు ఇడి పేర్కొంది. ఈ క్రమంలోనే ఇటీవల కోల్‌కతా, భోపాల్, ముంబయి వంటి తదితర నగరాల్లో సోదాలు నిర్వహించి మొత్తం రూ.417 కోట్ల ఆస్తులను సీజ్ చేసింది. అయితే ఈ కేసులో బాలీవుడ్‌కు చెందిన పలువురు సెలబ్రిటీల పేర్లు కూడా వినిపించాయి. మహదేవ్ బెట్టింగ్ యాప్ నిర్వాహకుల్లో ఒకరి పెళ్లికి వీరు హాజరవడమే దీనికి కారణం. ఈ యాప్ ప్రమోటర్లలో ఒకరైన సౌరభ్ చంద్రఖర్ వివాహం ఈ యేడాది ఫిబ్రవరిలో యుఎఇలో జరిగింది. ఇందుకోసం రూ.200 కోట్లుఖర్చు చేసినట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు బాలీవుడ్‌నటుడు టైగర్‌ష్రాఫ్, సన్నీ లియోని, నేహాకక్కర్, అతిఫ్ అస్లమ్, రహత్ ఫతేహ్ అలీఖాన్, అలీ అస్గర్, విశ్వాల్ దద్లానీ తదితరులు హాజరయ్యారు. వీరి కోసం ఓ ప్రైవేట్ జెట్‌ను సైతం ఏర్పాటు చేసినట్లు ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. దీంతో ఆ వేడుకకు హాజరైన సినీతారలపై ఇడి దృష్టి సారించింది. ఈ క్రమంలోనే రణ్‌బీర్ కపూర్‌కు తాజాగా సమన్లు జారీ చేసింది. కాగా మరో 17మంది బాలీవుడ్ సెలబ్రిటీలపై ఇడి నిఘా పెట్టినట్లు తెలుస్తోంది. త్వరలోనే వారికి కూడా సమన్లు జారీ అయ్యే అవకాశాలున్నట్లు సమాచారం.

## ఎన్‌డిఎలో చేరాలనుకున్న మాట వాస్తమే

>> ప్రశ్నించారు. ముఖం భాగాలేక అద్దం పగులగొట్టుకున్నట్లు ఉందన్నారు. ప్రజా సమస్యలపై గిరిగీసి బరిలో కొట్లాడటానికి బిజెపి సిద్ధంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అపసవ్యంగా నడుస్తుందనే నరేంద్రమోడి కెసిఆర్‌ను దూరం పెట్టారన్నారు.

# కృష్ణ నీటిపై రెండో ట్రిబ్యునల్

>> సమ్మక్క-సారక్కగా నామకరణం చేశామని, కేంద్రం పసుపుబోర్డు ఏర్పాటు చేయడం సంతోషకరమని పేర్కొన్నారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుందని ఆయన వెల్లడించారు. అత్యధికంగా పసుపు ఉత్పత్తితో మహారాష్ట్ర ముందంజలో ఉందని, రెండో స్థానంలో తెలంగాణ ఉందని పేర్కొన్నారు. అనేక దేశాలకు భారత్ నుంచి పసుపు ఉత్పత్తులు పంపిణీ చేస్తోందని, ఉత్పత్తులు పెంచే బాధ్యత, పసుపు వినియోగంపై నిర్ణయాలు బోర్డు తీసుకుంటుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉజ్వల పథకం లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్‌పై ఇచ్చే రాయితీని రూ.300లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉజ్వల పథకం కింద పేదలకు సరఫరా చేసే వంట గ్యాస్ సిలిండర్‌పై ప్రస్తుతం కేంద్రం రూ.200ల చొప్పున రాయితీ ఇస్తుండగా... తాజాగా దాన్ని రూ.300లకు పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం 14.2 కిలోల వంట గ్యాస్ సిలిండర్ మార్కెట్ ధర రూ.903 ఉండగా... ఉజ్వల లబ్దిదారులు రూ.703 చొప్పున చెల్లిస్తున్నారు. తాజాగా కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంతో ఇకపై ఆ లబ్దిదారులంతా సిలిండర్‌కు రూ.603 చొప్పున చెల్లిస్తే చాలు.

**కొలిక్కి రానున్న కృష్ణా జలాల వివాదం**

తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదాల పరిష్కారానికి కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి విధి విధానాలు రూపొందించాలని రెండో కృష్ణా ట్రిబ్యునల్‌కు మంత్రివర్గం విజ్ఞప్తి చేసిందన్నారు. ఈ నిర్ణయం వల్ల 50లక్షల మంది రైతులకు లబ్ది చేకూరుతుందని కిషన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కొత్త నిబంధనలు రూపొందించి తమ వాటాను తేల్చాలని తెలంగాణ కోరుతోందన్నారు. ప్రస్తుత,భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జలాల పంపిణీ చేయాలన్నారు. కేంద్రం నిర్ణయంతో తెలంగాణ ఆకాంక్ష నెరవేరుతుందని కిషన్‌రెడ్డి తెలిపారు. కృష్ణా జలాల్లో వాటా తేల్చాలని తెలంగాణ కోరుతోందని ఆయన పేర్కొన్నారు. కృష్ణా జలాల పంపిణీపై కేంద్రం,తెలంగాణ మధ్య చర్చలు జరిగాయని అన్నారు. నీళ్లు,నిధులు నియామకాల నినాదంతోనే తెలంగాణ ఉద్యమం వచ్చిందని గుర్తు చేశారు. జల వివాదాలు పరిష్కరించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుత ట్రిబ్యునల్‌కు ప్రత్యామ్నాయం ఏర్పాటుపై కేబినెట్ సమావేశంలో చర్చ జరిగిందని వివరించారు.

ఏపీ,తెలంగాణ వాటా తేల్చాలని ట్రిబ్యునల్‌కు కేంద్రం విజ్ఞప్తి చేసిందని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్ పేర్కొన్నారు. కొత్త నిబంధనలు రూపొందించాలని ట్రిబ్యునల్‌ను కేంద్ర ప్రభుత్వం ఆదేశించిందని వెల్లడించారు. ఈ క్రమంలో 2021లో రిట్ పిటీషన్‌ను తెలంగాణ ఉపసంహరించుకుందని కిషన్‌రెడ్డి తెలిపారు. సమస్య పరిష్కరించాలని రెండు రాష్ట్రాలు కేంద్రాన్ని కోరామని చెప్పారు. రెండు రాష్ట్రాలతో కేంద్రం అనేకసార్లు మాట్లాడిందని గుర్తు చేశారు. సొలిసిటర్ జనరల్ అభిప్రాయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం తీసుకుందని అన్నారు. సొలిసిటర్ జనరల్ 2023 జూలైలో న్యాయశాఖకు నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు. ట్రిబ్యునల్‌లో అదనపు నిబంధనలు చేర్చాలని నిర్ణయించారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. సెక్షన్ 12కు అదనపు నిబంధనలు చేర్చి సమస్య పరిష్కరించుకోవచ్చని సూచించారని వివరించారు. ఈ సెక్షన్‌కు అదనపు నిబందనలు చేర్చి సమస్య పరిష్కరించాలని కేంద్రం నిర్ణయించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో సమస్య పరిష్కారమవుతుందని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ప్రధానికి తెలుగు రాష్ట్రాల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.



కుల ప్రాతిపదికన జనాభా లెక్కలు ప్రకటించడంతో పాట్నాలో బుధవారం జెడియు కార్యకర్తల సంబురాలు

# రసాయన శాస్త్రంలో ముగ్గురికి నోబెల్

>> బ్రూస్, అలెక్సీ ఎకిమోవ్‌లను విజేతలుగా అకాడమీ ప్రకటించింది. క్వాంటమ్ డాట్స్‌ను కనుగొనడం, అభివృద్ధి చేయడానికి సంబంధించి చేసిన పరిశోధనలకు గాను ఈ అవార్డును అందజేయనున్నట్లు అకాడమీ ప్రకటించింది.

**ప్రకటనకు ముందే లీకైన పేర్లు..**

ఇదిలా ఉండగా.. ఈ ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారాల ప్రకటనలో నేడు అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. రసాయనశాస్త్రంలో గ్రహీతల పేర్లు అవార్డు ప్రకటనకు ముందే లీకవ్వడం కలకలంగా మారింది. రసాయన శాస్త్రంలో ఈ యేడాది నోబెల్ గ్రహీతల పేర్లను ప్రకటించడానికి కొద్ది గంటల ముందు..వారి పేర్లను స్వీడిష్ మీడియా సంస్థలు తమ కథనాల్లో ప్రచురించాయి. స్వీడన్‌కు చెందిన డాగెన్స్ నిహెటర్, అధికారిక ప్రసార సంస్థలు స్వీడిష్ టెలివిజన్, స్వీడిష్ రేడియోలో ఈ కథనాలు రావడం గమనార్హం. రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ నుంచి తమకు ప్రెస్‌నోట్ అందిందని ఆ కథనాల్లో పేర్కొన్నారు. కాగా, ఈ కథనాలపై అకాడమీకి చెందిన నోబెల్ కెమిస్ట్రీ నిపుణులు హీనెర్ లింకె స్పందిస్తూ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు."ఇదెలా జరిగిందో తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రెస్ నోట్ ముందు మీడియాకు వెళ్తే మాత్రం అది తీవ్రమైన తప్పిదమే" అని అన్నారు. కాగా, నోబెల్ అవార్డుల ప్రకటన ప్రక్రియ అంతా రహస్యంగా సాగుతుంది. పురస్కార గ్రహీతల పేర్లను ప్రకటించడానికి కొద్ది నిమిషాల ముందే సమావేశం నిర్వహిస్తారు. అందులో ఓటింగ్ నిర్వహించి విజేతలను ఎంపిక చేస్తారు. ఆ తర్వాత అకాడమీ అధికారికంగా పేర్లను ప్రకటిస్తుంది. అంతేగాక, ప్రతి విభాగంలో నామినేషన్ల జాబితాను కూడా 50 యేళ్ల వరకు రహస్యంగా ఉంచుతారు.

శాస్త్రజ్ఞుల పరిశోధనల గురించి వివరిస్తూ, క్వాంటమ్స్ డాట్స్ చాలా సూక్ష్మమైన పార్టికల్స్ అని తెలిపింది. వీటి ఆవిష్కరణ, అభివద్ధిలో ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు విస్తృత పరిశోధనలు చేశారని, క్వాంటమ్స్ డాట్స్ టీవీల నుంచి ఎల్‌టి లైట్ల వరకు అనేక పరికరాల్లో ఉపయోగిస్తున్నామని వివరించింది. ట్యూమర్ కణాలను తొలగించేందుకు వైద్యులు కూడా ఈ సాంకేతికను ఉపయోగిస్తున్నటున తెలిపింది. కాగా, గత సోమవారం వైద్య రంగంలో సేవలకు నోబెల్ బహుమతిని అకాడమీ ప్రకటించగా, మంగళవారం నాడు భౌతిక శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ ప్రకటించింది. రసాయనిక శాస్త్రంలోనూ బుధవారం ముగ్గురికి అవార్డు ప్రకటించింది. నోబెల్ శాంతి పురస్కారాన్ని గురువారం ప్రకటించనున్నది. ఆల్‌ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజైన డిసెంబర్ 10న అవార్డుల ప్రదానం ఉంటుంది. ఈ అవార్డు కింద విజేతలకు పురస్కారంతోపాటు రూ. 10 లక్షల అమెరికా డాలర్ల నగదు అందజేస్తారు.

# ఆప్ ఎంపి సంజయ్ అరెస్టు

>> ఐదు ఛార్జిషీట్లు దాఖలు చేసినప్పటికీ ఎందులోనూ ఆప్ ఎంపి సంజ య్ సింగ్ పేరును దోషిగా చూపక పోవడం గమనార్హం. ఈ కేసులో ఢిల్లీ డి ప్యూటీ సిఎం ఆప్ పార్టీ కీలక నేత మనీష్ సిసోడియాను గత ఫిబ్రవరి నెల 26వ తేదీన ఈడీ అరెస్టు చేయడం తెలిసిందే. అప్పటి నుంచి ఆయన తీహార్ జైల్లో రిమాం డులో వుండడం విదితమే. ఆయనతో పాటు ఆప్ పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు కలిగిన వ్యాపారవేత్త విజయ్ నాయర్ సైతం అరెస్టవడం సంచలనం రేపింది.

కాగా ఇదే కేసులో సిబిఐ అరెస్టు చేసిన ఆప్ నేత దినేష్ అరోరా అప్రూవర్‌గా మారగా ఆయనతో పాటు ఎపికి చెందిన వైకాపా నేత మాగుం ట రాఘవ కూడా అప్రూవ ర్‌గా మారారు. వీరు అప్రూవర్‌లుగా మారడాన్ని కోర్టు అంగీకరించడం గమనార్హం.

**ఈడీ అభియోగాలు ఏమిటంటే...?**

లిక్కర్ స్కాంలో సంజయ్ సింగ్, మనీష్ సిసోడియా, దినేష్ అరోరాలు రింగ్‌గా ఏర్పడి సర్కారు ధనాన్ని కొ ల్లగొట్టారని ఈడీ అభియోగం. దీనికి సంబంధించి ముగ్గురి మధ్యసాగినట్లుగా వున్న ఓ ఫోన్ కాల్ రికార్డును ఈడీ కోర్టుకు అందజేసిందని తెలిసింది.

# జాకీ పెట్టినా బిజెపి లేవదు

>> అన్నాడని గుర్తుచేశారు. కాంగ్రెస్ వస్తే 3గంటల కరెంట్ వస్తదని, ఎరువులు బస్తాలకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాల్సిన దుస్థితి మళ్లీ వస్తుందన్నారు. కాంగ్రెస్ హయాంలో మోటారు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలితే కాని పంట చేతికి రాకుండేదన్నారు. నేడు రైతుబంధు కింద 10వేలు ఇస్తున్నామని, పంట ప్రభుత్వమే కొంటుందన్నారు. నాడు రైతే రాజు అన్న నినాదం గోడలకే పరిమితమైతే కేసీఆర్ నిజం చేసి చూపారన్నారు. రైతువిలువ పెంచిండన్నారు..ఆంధ్రాలో ఎకరం అమ్మితే తెలంగాణలో 10ఎకరాలు వస్తదని గతంలో అనేవారని, నేడు తెలంగాణలో ఎకరం అమ్మితే ఆంధ్రాలో 100ఎకరాలు కొనొచ్చు చంద్రబాబే స్వయంగా అన్నాడని గుర్తుచేశారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం 600పెన్షన్ ఇస్తుందని, తెలంగాణలో అధికారంలో అధికారంలోకి వస్తే 3వేలు ఇస్తామని, 4వేలు ఇస్తామని చెబుతున్నారని మోసపోవొద్దన్నారు. త్వరలోనే ప్రతిపక్షాలకు దిమ్మతిరిగే బీఆర్ఎస్ మేనిఫెస్టోను విడుదల చేస్తామని మహిళలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఎవరు ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ కొట్టేది బీఆర్ఎస్ అన్నారు. బీజేపీకి, కాంగ్రెస్‌కు ఓటేస్తే మోరిలో వేసినట్లే అన్నారు. కాంగ్రెస్‌కు లీడర్ లేడని, బీజేపీకి క్యాడర్ లేదన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 05-10-2023, గురువారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
షష్ఠి ఉ.9.53, మృగశిర రా.7.39,
వ.తె.4.42-6.26, దు.ఉ .9.56-10.44,
2) మ.2.42-3.30,
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** అన్నింటికీ ధనమే మూలమని నిరూపించే విధంగా సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**వృషభం:** పట్టువిడుపు ధోరణిని కనబరుస్తారు. క్రయవిక్రయాలలో జాగ్రత్తగా మెలుగుతారు.

**మిథునం:** గతంలో దూరమైన వర్గం తిరిగి చేరువవుతారు. దైవదర్శనం చేసుకుంటారు.

**కర్కాటకం:** సహోదర,సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ, సహకారాలను అందిస్తారు.

**సింహం:** దీర్ఘాలోచనలు చేస్తారు. లిఖిత పూర్వక ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

**కన్య:** స్నేహితుల సహకారం లభిస్తుంది. చతురోక్తులతో కూడిన సంభాషణలు సాగిస్తారు.

**తుల:** వీసా, పాస్‌పోర్ట్ వంటి అంశాలు సానుకూల పడతాయి. కోర్టువ్యవహారాలు ఓ కొలిక్కి వస్తాయి.

**వృశ్చికం:** సందర్భోచితంగా వ్యవహరిస్తారు. అయినప్పటికీ పనులు నిదానంగా సాగుతాయి.

**ధనుస్సు:** న్యాయంగా మీకు రావలసిన ధనం చేతికందుతుంది. విదేశీయానయత్నాలు కలిసి వస్తాయి.

**మకరం:** మీ వైఖరిలో మంచి మార్పులు చోటు చేసుకుంటాయి. ఉద్యోగావకాశాలు కలిసి వస్తాయి.

**కుంభం:** సంభాషణలు, చర్చలు, సంప్రదింపులతో క్షణం తీరిక లేకుండా కాలం గడుపుతారు.

**మీనం:** విధానపరమైన ముఖ్య విషయాలు సానుకూల పడతాయి. ఆర్థికలావాదేవీలు బాగుంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కేం, హైదరాబాద్

# ఓటర్లు.. 3,17,17,389

>> ఇంటి నంబర్లలో సవరణలు జరిగాయి. ఓటర్ల నమోదు,వివరాల సేకరణ కోసం దరఖాస్తులను అక్టోబర్ 4 తర్వాత కూడా చేయవచ్చనని ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ వెనుక ఉన్న అందరినీ కలుపుకొని పోవాలనే స్ఫూర్తికి తగినట్లుగా జనవరి 5న ఓటర్ల జాబితాలోని లింగ నిష్పత్తి 992 నుంచి 998కి మెరుగుపడిందని, 18 నుంచి 19 ఏళ్ల మధ్య వయస్సుగల వారిలో లింగ నిష్పత్తి 707 నుంచి 743కి మెరుగుపడదని వివరించారు. ఈసారి ఎన్నికల్లో ఓటర్ల జాబితాకు సంబంధించి కొత్త సాఫ్ట్‌వేర్ ఈఆర్వోనెట్ 2.0ను తీసుకువచ్చారు. దీని పనితీరు,ఇబ్బందులపై కేంద్ర ఎన్నికల కమిషన్ సమీక్షించింది. గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని... ఈసారి ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని ఈసీఐ బృందం పేర్కొంది. కర్ణాటక ఎన్నికల నిర్వహణ ఏ రకంగా చేశారనే విధానంపై ఈసీ అధ్యయనం చేయనుంది. దీనిపై కర్ణాటకకు అధికారులు వెళ్లి... ఎన్నికల నిర్వహణ ఎలా అనే దానిపై అభిప్రాయాలు సేకరించనున్నారు. ఎన్నికల్లో మద్యం,డబ్బులు పంచడంపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఎలాగైనా ఈసారి వాటిని అడ్డుకునేందుకు పక్కా ప్లాన్‌నే సిద్ధం చేసుకుంది.

## కేంద్రాన్ని కలుస్తాం

>> చంద్రబాబు నిర్ణయిస్తారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తెలంగాణలో టిడిపి లేదన్న వారికి మేమేంటో చూపిస్తామన్నారు. ఏపీలో ఒక సైకో పరిపాలన నడుస్తోందని, ప్రజా సంక్షేమం గాలికి వదిలి ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం అక్కడ జరుగుతోందన్నారు. 17వ సెక్షన్ పాటించకుండా చంద్రబాబును ఎలా అరెస్ట్ చేశారు అనేదే మా ప్రశ్న అని తెలిపారు. చంద్రబాబు అరెస్ట్ విషయంలో కేంద్రం హస్తం ఉందో లేదో తనకు అవగాహన లేదని తెలిపిన ఆయన... అనవసరంగా ఎవరిపైనా మేము నిందలు వేయమన్నారు. కేంద్రం కల్పించుకోవాల్సిన అవసరం ఉన్న సమయంలో వారు మాట్లాడకపోవడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. బిజెపి అధ్యక్షురాలిగా ఉన్న మా అక్క పురందేశ్వరితో టచ్‌లో ఉన్నామని బాలకృష్ణ వెల్లడించారు. చంద్రబాబు అరెస్ట్ అంశంపై తప్పకుండా కేంద్రాన్ని కలుస్తానని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో సైకో పరిపాలన నడుస్తోందని, ప్రతిపక్ష నాయకులను ఇబ్బంది పెట్టే రాజకీయం కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - SINGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 657869
2nd Prize Rs.7000/- 37428
3rd Prize Rs.3500/-
04209 10464 15127 38717 54698
57349 58332 77854 86660 96662
4th Prize Rs.200/-
1511 2128 2659 2874 4497 6538 7167
7932 8920 9634
5th Prize Rs.100/-
1005 1516 2549 4163 4402 6431 6941
7137 7190 7209
6th Prize Rs.50/-
0057 1998 3970 5765 6740 7767 8884
0454 2064 3997 6015 6780 7918 8993
0472 2310 4183 6058 7001 7963 9436
0501 2501 4383 6120 7140 8006 9510
0580 2615 4454 6211 7216 8041 9700
0823 2642 4871 6219 7251 8179 9762
0965 2759 4950 6222 7258 8290 9763
0970 2887 5186 6290 7293 8302 9782
1138 3039 5217 6425 7364 8347 9811
1181 3168 5235 6523 7372 8369 9979
1333 3300 5303 6542 7390 8488
1481 3381 5502 6580 7433 8642
1684 3490 5654 6714 7452 8699
1691 3796 5674 6715 7542 8757
1709 3814 5682 6730 7758 8875

DAY - KUIL SERIES Dr No:207
1st Prize Rs.100000/- 271463
2nd Prize Rs.7000/- 98877
3rd Prize Rs.3500/-
00783 12419 20649 27703 34277
46849 79280 93505 93506 98146
4th Prize Rs.200/-
1056 1210 3146 4192 4270 5441 5914
6178 6198 9400
5th Prize Rs.100/-
1221 2150 2430 2955 4256 4987 7385
7998 8235 9716
6th Prize Rs.50/-
0092 1479 2721 4002 5568 7007 8651
0097 1492 2854 4038 5592 7042 8751
0157 1539 2882 4099 5769 7239 8774
0176 1597 3048 4127 5938 7279 9221
0393 1645 3159 4588 5957 7395 9401
0415 1686 3179 4774 6107 7472 9659
0442 1730 3194 5012 6150 7503 9693
0873 1795 3350 5086 6296 7916 9820
0891 1888 3357 5139 6360 7992 9857
1083 2131 3558 5245 6371 8000 9865
1281 2163 3578 5263 6422 8010
1416 2255 3639 5292 6480 8177
1419 2389 3895 5293 6621 8217
1439 2402 3919 5311 6729 8363
1446 2408 3942 5542 6976 8465

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - ROSA SERIES Dr No:207
1st Prize Rs.100000/- 171936
2nd Prize Rs.7000/- 09755
3rd Prize Rs.3500/-
03048 14407 22121 24000 26138
29241 34764 60264 64109 72864
4th Prize Rs.200/-
0785 1244 2456 3533 3935 4872 6156
8335 8684 8837
5th Prize Rs.100/-
0657 4141 4567 4991 5544 8004 8090
8456 8784 9633
6th Prize Rs.50/-
0057 1895 3078 4358 5516 7310 9093
0128 1985 3247 4475 5636 7342 9156
0226 2116 3356 4580 5777 7485 9347
0338 2294 3501 4593 5905 7535 9429
0365 2330 3604 4642 6087 7551 9588
0522 2515 3726 4756 6195 7716 9592
0912 2563 3746 4905 6232 8232 9662
1119 2618 3786 4921 6502 8271 9729
1130 2619 3836 5026 6519 8328 9857
1223 2687 3840 5042 6946 8435 9967
1289 2703 3891 5175 6949 8491
1367 2801 3927 5348 7113 8647
1616 2960 3997 5379 7146 8794
1703 2979 4223 5394 7249 8806
1853 3009 4331 5414 7295 8913

DAY - DEAR SERIES Dr No:207
1st Prize Rs.100000/- 763148
2nd Prize Rs.7000/- 41045
3rd Prize Rs.3500/-
12121 17191 23739 34897 49091
56331 66316 69657 75841 97414
4th Prize Rs.200/-
0261 1116 2362 2611 5807 6917 8188
8607 9181 9586
5th Prize Rs.100/-
0329 0520 3098 3963 4114 6083 6196
6557 7490 9928
6th Prize Rs.50/-
0044 1017 2679 4302 5685 7664 9164
0051 1197 2821 4360 6057 7978 9347
0067 1385 2861 4462 6143 8059 9396
0344 1528 2868 4548 6192 8197 9423
0484 1703 3041 4638 6580 8264 9540
0528 1756 3093 4664 6591 8305 9577
0566 1785 3100 4755 6610 8345 9647
0596 1843 3104 4901 6683 8386 9801
0690 1879 3162 4949 6742 8478 9828
0746 2058 3429 5037 7069 8559 9934
0757 2084 3542 5178 7087 8645
0825 2225 3906 5239 7295 8688
0900 2289 4088 5303 7356 9003
0931 2538 4117 5417 7398 9059
0982 2547 4301 5607 7650 9104

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - THANGAM SERIES Dr No:207
1st Prize Rs.100000/- 638904
2nd Prize Rs.7000/- 38596
3rd Prize Rs.3500/-
05249 35831 37396 42834 48345
51597 58468 75398 79597 86369
4th Prize Rs.200/-
0093 0146 1908 1923 3933 4639 4739
5547 7366 7760
5th Prize Rs.100/-
0077 0982 1241 1296 2361 2637 2679
4117 6149 6777
6th Prize Rs.50/-
0032 1299 3119 4619 5814 7015 9253
0109 1334 3173 4652 5821 7051 9283
0217 1593 3229 4727 5970 7106 9346
0287 1649 3351 4817 6352 7287 9423
0317 1752 3379 4886 6353 8134 9431
0365 1965 3405 4897 6434 8352 9599
0417 1971 3555 5071 6440 8358 9627
0443 2122 3608 5157 6511 8458 9853
0551 2215 3747 5190 6538 8481 9870
0678 2259 3824 5257 6584 8487 9979
0731 2442 3953 5320 6597 8801
0962 2478 4363 5396 6650 8914
1104 2511 4400 5448 6666 8951
1144 2535 4488 5543 6759 8991
1190 2766 4530 5605 6980 9040

DAY - VAIRAM SERIES Dr No:66
1st Prize Rs.50000/- 513161
2nd Prize Rs.7000/- 91733
3rd Prize Rs.3500/-
09965 23644 43554 72015 74619
75406 81591 85668 92405 97373
4th Prize Rs.200/-
1259 1891 2312 3634 4161 6813 8326
8741 9206 9437
5th Prize Rs.100/-
0301 1243 5100 5356 6982 7598 8144
8194 8858 9005
6th Prize Rs.50/-
0022 1391 3186 4914 6651 8072 9124
0085 1411 3194 4919 6739 8322 9189
0122 1471 3420 4968 6960 8408 9263
0145 1517 3496 5140 7076 8462 9548
0260 1528 3552 5200 7088 8625 9552
0263 1588 3585 5211 7127 8644 9553
0462 1753 3655 5241 7152 8701 9691
0473 1821 3783 5411 7281 8872 9795
0655 2131 3955 5412 7417 8982 9833
0659 2276 4051 6146 7424 9013 9872
0697 2425 4339 6239 7513 9022
0885 2993 4342 6276 7577 9044
0925 3020 4654 6374 7707 9053
1134 3139 4860 6421 7714 9057
1309 3169 4896 6631 7960 9113

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - NALLANERAM SERIES Dr No:207
1st Prize Rs.50000/- 862256
2nd Prize Rs.7000/- 11249
3rd Prize Rs.3500/-
06232 13392 19076 21829 45793
55466 62108 75439 77523 89118
4th Prize Rs.200/-
1087 1536 4664 6905 7029 7571 7707
9073 9333 9847
5th Prize Rs.100/-
2005 2777 3738 4711 7389 7677 7950
7989 8779 9581
6th Prize Rs.50/-
0041 0984 2411 4532 5702 7504 9272
0129 1039 2606 4568 5794 7639 9290
0201 1046 2759 4582 6123 7684 9317
0227 1217 2882 4680 6210 7696 9325
0309 1307 2929 4682 6295 7801 9345
0362 1338 3096 4786 6309 7811 9462
0364 1442 3356 4849 6731 7907 9591
0374 1581 3549 5103 6844 8011 9615
0554 1598 3631 5110 6978 8212 9676
0644 1624 3781 5135 7040 8273 9984
0680 1805 3978 5156 7092 8295
0843 1842 4155 5178 7283 8398
0845 2345 4361 5211 7341 8713
0949 2381 4493 5351 7354 8735
0953 2406 4505 5370 7384 9123

DAY - MANI SERIES Dr No:66
1st Prize Rs.50000/- 454647
2nd Prize Rs.7000/- 52399
3rd Prize Rs.3500/-
08043 13600 14341 38603 44244
57162 74644 83391 97051 98410
4th Prize Rs.200/-
0165 1686 4208 6382 6408 6927 7342
7717 9679 9731
5th Prize Rs.100/-
0350 2440 3812 4241 8021 8028 8452
8518 8703 9016
6th Prize Rs.50/-
0045 1818 3303 4795 6916 7898 9183
0122 1870 3326 4919 7071 7964 9312
0290 1892 3359 4935 7186 8020 9358
0385 2143 3392 4999 7229 8186 9369
0455 2153 3438 5002 7256 8205 9375
0756 2214 3458 5035 7265 8220 9541
0792 2272 3613 5200 7341 8365 9612
0802 2334 3810 5259 7406 8568 9823
0975 2395 3929 5370 7528 8666 9887
1090 2487 4198 6364 7571 8682 9988
1257 2906 4263 6545 7682 8834
1407 2921 4332 6546 7738 8925
1678 3040 4343 6567 7822 8957
1685 3074 4363 6570 7832 9021
1788 3263 4588 6758 7896 9046

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:04/10/23

DAY - KUMARAN SERIES Dr No:207
1st Prize Rs.50000/- 243622
2nd Prize Rs.7000/- 38104
3rd Prize Rs.3500/-
05158 13167 14268 20269 21407
26686 39514 52670 75727 76996
4th Prize Rs.200/-
1518 2843 2870 2944 5417 6859 7535
8710 9666 9785
5th Prize Rs.100/-
1154 2150 4346 4835 5214 5602 5793
6839 8171 8431
6th Prize Rs.50/-
0068 0983 3058 4843 6280 7506 9156
0105 1169 3227 4876 6359 7507 9178
0113 1186 3353 4908 6370 7597 9295
0134 1188 3436 4954 6379 7699 9425
0235 1258 3508 5038 6548 7724 9537
0376 1307 3844 5043 6757 7860 9610
0405 1330 3925 5307 6771 7895 9669
0449 1575 3930 5488 6789 8464 9794
0461 1788 4011 5502 6826 8507 9856
0467 1896 4032 5631 6886 8516 9879
0469 2043 4095 5777 6902 8846
0617 2421 4436 5786 6966 8909
0743 2618 4499 5996 7159 9027
0828 2800 4692 6138 7431 9035
0837 2911 4728 6195 7475 9131

DAY - VISHNU SERIES Dr No:207
1st Prize Rs.50000/- 934820
2nd Prize Rs.7000/- 72823
3rd Prize Rs.3500/-
04395 13123 20983 22655 47799
50204 66345 68763 80347 92709
4th Prize Rs.200/-
1701 2331 2731 3313 4267 4293 5070
9225 9485 9529
5th Prize Rs.100/-
1567 2488 3353 4432 6624 6878 7068
8195 8332 8356
6th Prize Rs.50/-
0046 1015 2724 4532 5934 7077 8869
0068 1031 2799 4625 5962 7265 8922
0077 1036 2879 4704 6119 7333 9105
0081 1228 2904 4712 6140 7344 9115
0302 1262 3129 4740 6146 7483 9403
0432 1274 3354 4852 6169 7825 9631
0564 1346 3491 5010 6261 8059 9919
0628 1448 3817 5252 6329 8153 9948
0633 1459 3847 5610 6526 8235 9969
0643 1547 3880 5622 6540 8340 9971
0684 2055 4187 5681 6545 8370
0794 2094 4198 5700 6610 8772
0961 2255 4498 5740 6704 8805
0970 2282 4509 5880 6788 8855
0991 2413 4528 5912 6818 8858

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:04/10/23

SWARNALAXMI SERIES Dr No:207
1st Prize Rs.50000/- 169300
2nd Prize Rs.7000/- 82338
3rd Prize Rs.3500/-
14617 25830 36726 47503 58312
58891 69146 71123 82628 93304
4th Prize Rs.200/-
0582 0963 2355 3799 4522 7408 7916
7955 8687 9711
5th Prize Rs.100/-
0867 0990 1800 1895 2371 4553 4673
5550 7957 9555
6th Prize Rs.50/-
0092 1129 2566 4096 5219 7158 8946
0174 1220 2655 4280 5286 7603 9043
0181 1509 2936 4302 5450 7626 9121
0195 1585 2957 4351 5713 7803 9332
0219 1730 2985 4516 5730 7919 9434
0239 1778 3034 4583 5892 8063 9607
0291 1926 3177 4638 5954 8188 9660
0461 2006 3231 4796 5991 8208 9753
0469 2013 3385 4853 6285 8221 9815
0561 2246 3531 4872 6508 8234 9884
0607 2312 3565 4882 6765 8389
0687 2346 3702 4911 6775 8422
0711 2375 3924 4930 6950 8498
0718 2424 4006 5071 6998 8540
0964 2511 4043 5192 7023 8663

DAY - LION SERIES Dr No:66
1st Prize Rs.50000/- 768149
2nd Prize Rs.7000/- 46943
3rd Prize Rs.3500/-
13579 24526 35169 35970 46534
57726 68775 79722 81179 92284
4th Prize Rs.200/-
1068 2371 3584 4058 4105 5496 7919
8571 9130 9815
5th Prize Rs.100/-
2855 3039 3287 3295 3325 6369 6705
6796 7982 8023
6th Prize Rs.50/-
0076 1060 3086 4292 5280 6841 8680
0223 1197 3102 4336 5407 6993 8735
0275 1356 3164 4346 5440 7007 8953
0561 1525 3237 4525 5601 7028 9183
0568 1534 3298 4565 5707 7141 9351
0592 1550 3439 4609 5746 7263 9445
0667 1667 3443 4754 5763 7272 9530
0671 1700 3604 4772 5949 7667 9540
0728 1865 3605 4865 5962 7698 9887
0730 2197 3634 4887 6016 7948 9996
0737 2269 3676 4924 6130 7995
0817 2534 3910 5001 6284 8201
0915 2547 4044 5003 6379 8292
0969 2775 4205 5148 6417 8398
1052 2970 4266 5149 6674 8607

# గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మూడువేలకుపైగా తండాలను పంచాయతీలుగా మార్చిన ఘతన సీఎం కెసిఆర్‌దే
- గిరిజన అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతిరాథోడ్



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతి రాథోడ్

**అక్కన్నపేట, అక్టోబరు 4, ప్రభాతవార్త:** గిరిజన సంక్షేమమే బిఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం అని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం అక్కన్నపేటలో ఏర్పాటు చేసిన గిరిజన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌తో కలసి హాజరయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాలు గిరిజనులను ఓట్ల కోసం వాడుకున్నారు తప్పితే వారి అభివృద్ధికి ఏనాడు ఆలోచించలేదని మండిపడ్డారు. ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత 9 యేళ్లలోనే ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో 3వేల 1వంద 46 గిరిజన తండా లను గ్రామ పంచాయతీలుగా చేయడంతోపాటు రూ 4వేల కోట్లతో గిరిజన ఆవాస రోడ్లు వేయించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మా తండాలు.. మా రాజ్యం నినాదంతో ముందుకు సాగడంతోపాటు గ్రామీణ ప్రాంతంలో రైతుల సంక్షేమాన్ని కోరుతోందన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌తోపాటు రైతు బీమా, పెట్టుబడి కొరకు రైతుబంధు పథకాలను ప్రవేశ పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు.

కాంగ్రెస్‌పార్టీ అసత్య ప్రచారాలు రాష్ట్ర ప్రజలు నమ్మే పరస్థితిలో లేరన్నారు. దేశాన్ని రాష్ట్రాన్ని దశాబ్దాలు పాలించిన ప్రభుత్వాలకు ఇక రాష్ట్రంలో కాలం చెల్లిందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా గిరిజనుల కొరకు బంజారా భవన్ నిర్మిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు అక్కన్నపేట మండల కేంద్రంలో సేవాలాల్ మహారాజ్ దేవాలయాన్ని ఏర్పాటు చేసుకునేందుకు తనవంతు సహకారం అందిస్తానన్నారు.

### గిరిజన విద్యార్థులకు వరం

### గిరిజన పాఠశాలలు : మంత్రి సత్యవతి

**హుస్నాబాద్:** గిరిజన విద్యార్థులకు వరం గిరిజన గురుకుల పాఠశాలలు అని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హుస్నాబాద్ మండలంలోని జిల్లలగడ్డలో నిర్మించిన గిరిజన గురుకుల పాఠశాలను హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో కలసి ప్రారంభించారు. అంతకు ముందు అదే పాఠశాలలో గిరిజన ప్రతిభ కళాశాల అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు రూ 5కోట్లతో నిర్మించేందుకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడక ముందు ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 90వేల మంది విద్యార్థులు మాత్రమే చదువుకునే వారని ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత గిరిజనులు సైతం చదువుకోవాలనే ఉద్దేశంతో ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే 98 గిరిజన పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఈ పాఠశాలలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇందుకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం పాఠశాల ఉపాధ్యాయులు తీసుకోవాలన్నారు.

### బతుకమ్మ చీరెల పంపిణీలో మంత్రి సత్యవతి

ప్రతీ ఏటా రాష్ట్రంలోని కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హుస్నాబాద్ లోని శ్రీ సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో కలసి మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం పట్టణ కేంద్రంలో తెలంగాణ రెసిడెన్సియల్ గిరిజన పాఠశాల, జూనియర్ కళాశాలలను ప్రారంభించారు.

## నేడు విజయ మెగా డెయిరీ ప్రారంభం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం రావిర్యాల వద్ద నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ సహకారంతో విజయ మిల్క్ ఫెడరేషన్ నిర్మించిన మెగా డెయిరీ కార్యకలాపాలకు సిద్ధమైంది. ఈ డెయిరీని ఈ నెల 5వ తేదీన మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రారంభించనున్నారు. ఈ డెయిరీని 40 ఎకరాల విస్తీర్ణంలో 250 కోట్ల రూపాయల వ్యయంతో విజయ ఫెడరేషన్ నిర్మించింది. ఈ డెయిరీ 5 లక్షల 8 లీటర్ల ప్రాసెసింగ్ సామర్థ్యంతో నిర్మించారు. ఈ డెయిరీ ద్వారా ప్రతీ రోజూ 5 లక్షల నుండి 8 లక్షల లీటర్ల పాల ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, లక్ష లీటర్ల టెట్రా బ్రిక్ పాలు, 10 టన్నుల నెయ్యి, 5 నుండి 10 వేల లీటర్ల ఐస్‌క్రీం, 20 టన్నుల పెరుగు, 12 వేల లీటర్ల మజ్జిగ, లస్సీ ఉత్పత్తి అవుతుంది. అలాగే నెలకు 30 టన్నుల వెన్న తయారవుతుంది. అత్యాధునిక, పూర్తిస్థాయి ఆటో మిషన్ ప్రాసెసింగ్ టెక్నాలజీతో నిర్మించారు. ఈ మెగా డెయిరీ నిర్వహణ కోసం సౌరశక్తి ఉత్పత్తి వ్యవస్థతో పాటు, వ్యర్థాల వినియోగం ద్వారా తయారైన విద్యుత్ ఉత్పత్తి చేసేలా ఏర్పాట్లు చేయడం విశేషం.

## కెటిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరిన మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి చీఫ్ నందికంటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ బిఆర్‌ఎస్‌లో చేరారు. బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమక్షంలో శ్రీధర్, ఆయన అనుచరులు గులాబీ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి కెటిఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కెటిఆర్ మాట్లాడుతూ... కాంగ్రెస్‌లో అన్యాయానికి గురైన నందికంటి శ్రీధర్‌కు బిఆర్‌ఎస్‌లో తగిన గౌరవం కల్పిస్తామని కెటిఆర్ హామీ ఇచ్చారు. బిఆర్‌ఎస్‌ను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ పార్టీకి ఒక అజెండా అంటూ ఏదీ లేదన్నారు. పదేళ్ల రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేశామన్నారు. పదేళ్లలో హైదరాబాద్‌లో జరిగిన అభివృద్ధిని గమనించాలని ప్రజలను కోరారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం మరింత పనిచేస్తామని చెప్పారు. బిఆర్‌ఎస్, పార్టీ నేతలకు కెసిఆర్ మాత్రమే హైకమాండ్ అని, ఢిల్లీలో బాసులెవరూ బిఆర్‌ఎస్‌కు లేరన్నారు. అనంతరం నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ... కాంగ్రెస్‌లో బీసీలకు స్థానం లేదని అర్థమై బిఆర్‌ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించి గులాబీ జెండా ఎగురవేస్తారేమోనని నందికంటి శ్రీధర్ అన్నారు.

## పిఎం కిసాన్‌కు కొత్తగా ఎఐ చాట్‌బాట్

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకానికి సంబంధించి రైతులకు కొత్తగా ఏఐ చాట్ బాట్‌ను కేంద్రం అందుబాటులోకి తీసుకొచ్చింది. కేంద్ర వ్యవసాయ శాక సహాయ మంత్రి కైలశ్ చౌదరి ఈ సేవలను ప్రారంభించారు. ఈ ఛాట్ బాట్ ద్వారా పీఎం కిసాన్ సమ్మాన్ పథకానికి సంబంధించిన అన్ని వివరాలను రైతులు సులువుగా తెలుసుకునే అవకాశం కలుగుతుంది. పీఎం కిసాన్ దరఖాస్తు ప్రక్రియ, దరఖాస్తు స్టేటస్, లబ్దిదారుల జాబితా, పేమెంట్ స్టేటస్ వంటి సమాచారం పొందొచ్చు. కాగా ఇప్పటికే కేంద్రం పీఎం కిసాన్ మొబైల్ యాప్‌ను తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా ఏఐ చాట్ బాట్ సేవలు పొందవచ్చని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు.

## ఎల్‌ఐసికి రూ.84 కోట్ల ఐటి జరిమానా

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** ఎల్‌ఐసీకి 84 కోట్ల రూపాయల మేర జరిమానా విధిస్తూ ఆదాయపు పన్ను శాఖ నిర్ణయించింది. 2012-13, 2018-19, 2019-20 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి ఈ జరిమానా విధించినట్లు ఎల్‌ఐసీ తన ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. దీనిపై అప్పీలేట్ అథారిటీ ముందు అప్పీల్ దాఖలు చేస్తామని స్పష్టం చేసింది. ఎల్‌ఐసీపై 2012-13 ఆర్థిక సంవత్సరానికి 12.61 కోట్ల రూపాయలు, 2018-19కి 33.82 కోట్ల రూపాయలు, 2019-20కు 37.58 కోట్ల రూపాయల మేర జరిమానా విధించింది. సెక్షన్లను ఉల్లంఘించినందుకు జరిమానా విధించినట్లు పేర్కొంది. ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 271(1), 270ఎ ప్రకారం జరిమానా విధించబడింది. దీంతో పాటు, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ బజాజ్ అలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ డైరక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్టీ ఇంటెలిజెన్స్ నుండి 1,010 కోట్ల రూపాయల మేర షోకాజ్ నోటీసును అందుకుంది.

## మార్కెట్లో అధిక దిగుబడి కంది వంగడం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** చీడ పీడలను తట్టుకుని అధిక దిగుబడులు ఇచ్చే కొత్త కంది వంగడాలను వ్యవసాయ శాస్త్రవేత్తలు రూపొందించారు. కొత్తగా తెలంగాణ కంది-3 (టీడీఆర్‌జీ-59), హనుమ (టీడీఆర్‌జీ-4), ఆశ (ఊసీపీఎల్ 87119) రకాల వంగడాలు ఉన్నాయి. తాండూరు వ్యవసాయ పరిశోధనా కేంద్ర శాస్త్రవేత్తలు ఎన్నో పరిశోధనలు, పరిశీలనలు చేసి దీన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. రాష్ట్రంలోనే తాండూరు ప్రాంతంలో అధిక విస్తీర్ణంలో రైతులుకంది పంటను సాగు చేస్తున్నారు. ఇక్కడి వాతావరణం, నేల స్వభావం ఈ పంట సాగుకు అనువైనదిగా శాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా తేల్చారు. దీంతో కంది పంట సాగుకు రైతులు అధికంగా మొగ్గు చూపుతున్నారు. అయితే ఇటీవల కాలంలో కందికి ఎండు తెగులు, గొడ్డు తెగులు ఎక్కువగా సోకుతోంది. దీంతో తాండూరు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో శాస్త్రవేత్తలు వానాకాలం సీజన్‌లో సాగు చేసే కంది పంటకు ఎండు తెగులు, గొడ్డు తెగులు సోకకుండా ఉండేలా వంగడాలను రూపొందించారు. ఈ కొత్త వంగడాలు 170 నుండి 180 రోజుల పంట కాలంతో ఎకరానికి 7 నుండి 9 క్వింటాళ్ల వరకూ దిగుబడులు సాధించ వచ్చని తాండూరు కంది పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్తలు వెల్లడించారు.

## ఉత్తమ పౌర జీవనానికి పునాదిగా పట్టణ ప్రగతి

### స్వరాష్ట్రంలో మారిన మున్సిపాలిటీ ముఖచిత్రం

### పట్టణ ప్రగతికి రూ.5,125 కోట్లు విడుదల

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** నర్సరీలు, పట్టణ ప్రకృతి వనాలతో తెలంగాణ పట్టణాలు పచ్చదనం పరుచుకున్నవి. పెద్ద ఎత్తున సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, ఓపెన్ జిమ్‌లు, బస్తీ దవాఖానాలు ఎవెన్యూ ప్లాంటేసన్, సెంట్రల్ లైటింగ్‌లతో పట్టణ రూపురేఖలు మారిపోయాయి. రాష్ట్ర పట్టణాలు, జాతీయ స్థాయి గుర్తింపుతో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. రాష్ట్ర ప్రగతికి పట్టణాలు దిక్సూచి, ముఖ్యమంత్రి కెసిఆర్ దార్శనికతో అమలు చేస్తున్న పట్టణ ప్రగతిలో అటువంటి పట్టణాల రూపురేఖల్నే మారాయి. పట్టణ ప్రగతి పేరిట పట్టణాలు సరికొత్తగా రూపు దిద్దుకుంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చింది అభివృద్ధి చేయడంతో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. నగరాలు, పట్టరణాల్లో అన్ని మౌలిక వసతులు కలిపిస్తూ, మెరుగైన పారిశుధ్యం, పచ్చదనం, రోడ్ల కూడళ్ల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రజభుత్వం ప్రారంభించిన పట్టణ ప్రగతి కార్యక్రమం అద్భుతంగా ఫలితాలను ఇస్తుంది. రాష్ట్రంలో 129 మున్సిపాలిటీలు, 12 కార్పోరేషన్లు, గ్రేటర్ హైదరాబాద్ కలిపి మొత్తం 142 అర్బన్ లోకల్ బాడీస్‌లో 3618 వార్డులు ఉండగా, 6085 స్క్వేర్ కిలోమీటర్ల విస్తీర్ణంలో దాదాపు కోటి 44 లక్షల జనాభా కలిగి ఉంది. పట్టణ ప్రగతిలో భాగంగా ఇప్పటి వరకు రూ.5126కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్ వరకు రూ.5126 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. గ్రేటర్ హైదరాబాద్‌కు రూ.2787.90 క ఓట్లు, 141 అర్బన్ లోకల్ బాడీస్‌కు రూ.2338.14 కోట్ల రూపాయలను పట్టణ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధులను విడుదల చేసింది. 10శాతం గ్రీన్ డ్జెట్, వెన్, నాన్‌వెజ్ మార్కెట్‌లు, మినీ ట్యాంక్‌బండ్‌లు, వైకుంఠదామాలు, క్రీడా ప్రాంగణాలు, పబ్లిక్ టాయిలెట్లు, పార్కులు, ఓపెన్ జిమ్‌లు తదితర నిర్మాణాలను చేపట్టింది. రాష్ట్రంలోని నాలా అభివృద్ధికి రూ.5126.04కోట్ల రూపాయలను విడుదల చేసింది. నర్సరీలు 3468 వార్డులలో 2818 పట్టణ ప్రకృతి వనాలలో ఈ యేడాది మార్చి నాటికి 34.85లక్షల మొక్కలు నాటారు. మరో 650 పట్టణ ప్రకృతి వానాలను ఏర్పాటు చేయనున్నారు. గ్రేగటర్ పరిధిలో 141 మున్సిపాలిటీలు పరిధిలో 1208.52 కిలోమీటర్ల మేర అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టారు. పట్టణ సుందరీకరణకు ప్రభుత్వం అధికంగా నిధులు కేటాయిస్తూ పట్టణాల రూపు రేఖలను మారుస్తోంది. ప్రధాన రహదారులను వెడల్పు చేసి, కూడళ్లను అభివృద్ధి చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో విధులు వెలుగులతో విరాజిల్లుతున్నాయి. మౌలిక వసతుల పెంపు, మెరుగైన పారిశుధ్యం, పచ్చదనం వైకుంఠదామాల నిర్మాణం, క్రీడా ప్రాంగాణాలు, పట్టణ ప్రకృతి వనాలు, ఓపెన్ జిమ్‌లు, వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్లు, సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ కాలువల వంటి నిర్మాణాలతో పట్టణాలు అభివృద్ధిలో తారాస్థాయి చేరుకున్నాయి. పట్టణప్రగతితో దేశ స్థాయిలో తెలంగాణ పట్టణాల గుర్తింపు సాధిస్తున్నాయి.



మింట్ కాంపౌండ్‌లో కార్పొరేట్ కార్యాయం ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

## కాన్సిక్వెన్షియల్ సీనియార్టీని అమలు చేయాలి

### జెఎల్‌ఎం నుంచి సిజిఎం స్థాయి వరకు పదోన్నతులు ఇవ్వాలి

### టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ముందు విద్యుత్ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ధర్నా

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎస్‌సి, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం టిఎస్‌ఎస్‌పిడిసిఎల్ ప్రధాన కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు దాసరి శ్యాంమనోహర్, ప్రధాన కార్యదర్శి మేడి రమేష్‌ల ఆధ్వర్యంలో ఉద్యోగులు పెద్దఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ యాజమాన్యాలు, ప్రభుత్వానికి, విద్యుత్ ఉద్యోగులకు మధ్య వైషమ్యాలు సృష్టించి ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. తమ సమస్యలు తీర్చడానికి మూడు సంవత్సరాలుగా యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పదోన్నతులలో అమలులో ఉన్న కాన్సిక్వేన్షియల్ సినీయార్టీనే కొనసాగించాలని, జెఎల్‌ఎం నుంచి సిజిఎం వరకు అర్హులందరికీ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కోర్టు కేసుల పేరుతో రివర్షన్ ఇచ్చిన తెలంగాణ ఉద్యోగులందరికీ అందరికీ తిరిగి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. మెరిట్ కమ్ సీనియారిటీపై ఇచ్చిన టివోవో 954, ఎస్‌పివోవో 101, ఎస్‌వోవో 37, టిజివోవో 62అర్డర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఆనందం, కుమారస్వామి, నాగరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ పోస్టుల తుది ఫలితాలు విడుదల

**16,604 పోస్టులకు 15,750 అర్హులైన వారిని ఎంపిక చేసిన పోలీసు నియామక మండలి**

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** తెలంగాణ పోలీసు శాఖలో కానిస్టేబుల్ పోస్టుల భర్తీకి సంబంధించిన తుది ఫలితాలు విడుదలయ్యాయి. బుధవారం రాత్రి ఈ ఫలితాలను పోలీసు నియామక మండలి విడుదల చేసింది. సివిల్, సాయుధ బలగం, ఐటి, ఎస్ఐఆర్, టిఎస్‌ఎస్‌పి, ఎస్‌పిఎఫ్, ఫైర్ సర్వీస్, కమ్యూనికేషన్స్, ఐటి, పోలీసు రవాణా, జైళ్ల శాఖలో వార్డెన్లు, అబ్కారీ విభాగాల్లో కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు సంబంధించి 15,750 మంది అర్హులైన అభ్యర్థులను పోలీసు నియామక మండలి రిజర్వేషన్ రోస్టర్, దేహదారుఢ్య పరీక్షల తో పాటు రాత పరీక్షలో వచ్చిన మార్కులు, వయో పరిమితి సడలింపు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని ఎం పిక చేసింది. మొత్తం 16604 పోస్టులకుగానూ 15,750 మంది ఎంపికకాగా ఇందులో 12866మంది పురుషులు, 2884 మంది మహిళలు వున్నారు. ఎంపికైన వా రిలో సివిల్ విభాగంలో 3298 మంది పురుషులు 1622 మంది మహిళలు, సాయుధ బలగం విభాగంలో 2982 మంది పురుషులు 948 మంది మహిళలు, ఎస్ఎ ఆర్ విభాగంలో 100 మంది పురుషులు, టిఎస్‌ఎస్‌పి విభాగంలో 4725 మంది పురుషులు, ఎస్‌పిఎఫ్ విభాగంలో 382 మంది పురుషులు, ఫైర్ సర్వీస్ విభాగంలో 599 మంది పురుషులు, జైళ్ల శాఖల్లో వార్డర్లుగా 134 మంది పురుషులు, పది మంది మహిళలు, ఐటి విభాగంలో 171 మంది పురుషులు 86 మంది మహిళలు, పోలీసు రవాణా విభాగంలో మెకానిక్‌లుగా 21 మంది పురుషులు, రవాణా విభాగంలో (హెచ్‌ఓ) కానిస్టేబుళ్లగా నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు, ఇదే శాఖలో కానిస్టేబుళ్లగా (ఎల్‌సి) 44 మంది పురుషులు, 13 మంది మహిళలు, అబ్కారీ శాఖలో కానిస్టేబుళ్లగా 406 మంది పురుషులు, 203 మంది మహిళలు ఎంపికయ్యా రు. కాగా పోలీసు రవాణా శాఖలో డ్రైవర్ల పోస్టులు, ఫైర్ సర్వీస్‌లో డ్రైవర్ కం ఆపరేటర్ల పోస్టుల ఫలితాలు తరువాత వేరుగా విడుదల చేయనున్నారు. కాగా తుది ఫ లితాలకు సంబంధించిన వివరాలు, కట్ ఆఫ్ మార్కుల వివరాలు గురువారం ఉదయం నుంచి పోలీసు వెబ్‌సైట్‌లో వుంచుతారు. ఎంపికైన అభ్యర్థులు తమకు సంబంధి ంచిన క్యారక్టర్, యాంటిసెంటెండ్స్‌కు సంబంధించిన వివరాలను ఒక పత్రం ద్వారా ఇవ్వాల్సి వుంటుంది. దీనిని ఈ నెల ఏడవ తేదీ నుంచి 10వ తేదీ వరకు పోలీసు వెబ్‌సైట్‌లో ఇవ్వాల్సి వుంటుంది.

## సకలజనుల సంక్షేమమే బిఆర్‌ఎస్ ప్రభుత్వ ధ్యేయం

- డ్రైవర్-కమ్-ఓనర్ పథకం ద్వారా 120 క్యాబ్‌ల పంపిణీ
- హోంమంత్రి మహమూద్ అలీ





మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** చదువుకొని నిరుద్యోగులుగా ఉన్న మైనార్టీలకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి క్యాబ్స్ వాహనాలు అందజేయడం జరిగిందని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ తెలిపారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీలకు డ్రైవర్ కమ్ ఓనర్ పథకం శంషాబాద్ మండల ఆరాం ఘర్‌లోని మెట్రో క్లాసికల్ గార్డెన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్రైవర్ కమ్ ఓనర్ పథకం ద్వారా 120 క్యాబ్స్ పంపిణి కార్యక్రమానికి రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హోంమంత్రి మహ మూద్ అలీ రాజేందర్ నగర్ శాసన సభ్యులు ప్రకాష్ గౌడ్‌తో కలిసి లబ్దిదారులకు క్యాబ్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సకల జనుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనిక పాలన, తెలంగాణలో హిందూ ముస్లీం ఐక్యతను పటిష్టం చేస్తూ, గంగా జమునా తహజీబ్‌ను కాపాడుతూ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేయడం జరుగుతుందన్నారు. మైనార్టీ లకు ఆర్థికంగా చేయూతనివ్వడానికి క్యాబ్స్ వాహనాలను 5 లక్షల రూపాయల సబ్సిడీతో అందజేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం అభివృద్ధితోపాటు పలు సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేస్తూ వారు ఆర్థికంగా బలోపేతం చెందేలా కృషి చేస్తుందని మంత్రి తెలిపారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాలను అందజేసి రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయం చేసుకోవడానికి అండగా నిలవడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాల ద్వారా ప్రజలను ఆదుకుంటున్నారని అన్నారు. మైనార్టీ సంక్షేమం కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముస్లీం మైనార్టీ విద్యార్థుల కోసం 204 పాఠశాలలను ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యనందిస్తుందని ముస్లిం యువతను రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానిదేనన్నారు. షాదీముభారక్ ద్వారా 9ఏళ్లలో రెండున్నర లక్షల మంది పెళ్లిళ్లకు రూ.2,130కోట్లు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ క్రాంతి వెస్లి, మైనార్టీ సంక్షేమ శాఖ చైర్మన్ ఇంతియాజ్, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్‌కుమార్‌రెడ్డి, రాజేందర్‌నగర్ కార్పొరేటర్ అర్చన, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్‌ఎస్ పార్టీ ఏ క్షణమైనా చీలొచ్చు!

- ఆస్తులపై బహిరంగ ప్రకటనచేసే దమ్ముందా?
- బిజెపి లేకపోతే కరీంనగర్‌లో ఎంఐఎం అరాచకాలు చేసే ప్రమాదం
- ఎంపి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ ప్రభాతవార్త:** బీఆర్‌ఎస్ పార్టీ ఏ క్షణమైనా నిట్టనిలువునా చీలే ప్రమాదముందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ కుటుంబంపై నిప్పులు చెరిగారు. కేసీఆర్ తన కొడుకును సీఎంగా చేయాలనే విషయాన్ని ప్రధాని మోడీ బయటపెట్టడంతో ఆ కుటుంబంలో చిచ్చు రగిలిందని చెప్పారు. తన సడ్డకుడి కొడుకును కేసీఆర్ తన ఇంటికి కూడా రానీయడం లేదన్నారు. బీఆర్‌ఎస్‌లో జరుగుతున్న పరిణామాలపై ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో చర్చ జరుగుతోందని, ట్విట్టర్ టిల్లు నాయకత్వంలో ఎన్నికల్లోకి వెళితే, డిపాజిట్లు కూడా రావనే భయం పట్టుకుందన్నారు. ప్రధానమంత్రి రెండ్రోజుల పర్యటనలో భాగంగా తెలంగాణ అభివృద్ధి కోసం రూ.20వేల కోట్లకుపైగా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. దీంతోపాటు 9 ఏళ్లలో తెలంగాణ కోసం రూ.9లక్షల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేస్తూ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. యావత్ ప్రపంచం మోడీ పట్ల సానుకూలతతో ఉందని, ప్రపంచంలో ఎక్కడికి పోయిన భారతీయులు తలెత్తుకునే పరిస్థితి వచ్చిందని, ప్రజల్లో మోడీకి పెద్దఎత్తున వస్తున్న ఆదరణను చూసి బీఆర్‌ఎస్ నేతలు ఓర్వలేక పోతున్నారన్నారు. ప్రధాని గౌరవాన్ని తగ్గించేలా చిల్లరగా మాట్లాడుతున్నారని అన్నారు. అసభ్యంగా వ్యవహారిస్తున్నారు. తెలంగాణ పట్ల మోడీ విషం చిమ్ముతున్నారని బీఆర్‌ఎస్ నేతలు చెప్పడం సిగ్గు చేటు అన్నారు. ట్విట్టర్ టిల్లును సీఎం చేయాలనే విషయం బయట పడటంతో బీఆర్‌ఎస్ నేతలు భరించలేరని, ఎందుకంటే ట్విట్టర్ టిల్లు భాషను చూసి తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారనే విషయం అర్థమైందని అన్నారు. ఈ నేపథ్యంలో బీఆర్‌ఎస్ పార్టీ ఎప్పుడైనా నిట్టనిలువునా చీలే ప్రమాదం ఉందని, బీఆర్‌ఎస్ నేతలు చాలా మంది బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ సీఎం కాకముందు ఆ కుటుంబం ఆస్తి ఎంత అని, సీఎం అయ్యాక ఎన్ని రెట్లు పెరిగాయో బహిరంగంగా వెల్లడించే దమ్ముందా అని, బీజేపీని దెబ్బతీయడానికి ఇతర రాష్ట్రాల్లో వేల కోట్లు పెట్టబడులు పెట్టే స్థాయికి కేసీఆర్ వచ్చాడని, జాతీయ స్థాయి సీనియర్ పాత్రికేయుడు కూడా ఈ విషయాన్ని వెల్లడించిన మాట వాస్తవం కాదా అని, దీనిపై చర్చించే దమ్ముందా అని సవాల్ విసిరారు. కేసీఆర్ 15 రోజులు నుండి బయటకు రావడం లేదని, నాకు అనుమానం వస్తోందని, కేటీఆర్ ఏమైనా చేసిండా అని, కేసీఆర్‌ను ఏమైనా ఇబ్బంది పెడుతున్నాడా అనే డౌటొస్తుందని, దయచేసి కేసీఆర్‌ను బయటకు తీసుకొచ్చి ప్రెస్ తోనైనా మాట్లాడించాలని, తద్వారా మాకు కన్పించేలా చేయాలని కల్వకుంట్ల కుటుంబాన్ని కోరారు. పొరపాటున మళ్ళీ బిఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే తెలంగాణను పూర్తిగా లూటీ చస్తారని అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం హిందువుల పట్ల చులకన భావం అని, కరీంనగర్‌లో మసీదుకు 8 ఎకరాలు కేటాయించి, మందిరానికి 5 ఎకరాలే ఎట్లా కేటాయిస్తారని, కరీంనగర్‌లోని మసీదుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులిస్తున్న ప్రభుత్వం, శిధిలావస్థలో ఉన్న దేవాలయాలకు ఎందుకు నిధులు కేటాయించడం లేదని, దూపదీప నైవేద్యాలకు పైసలేందుకు ఇవ్వడం లేదని, మసీదుకు నిధులివ్వడంలో మాకు అభ్యంతరం లేదని, కానీ దేవాలయాలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. వాస్తవాలు మాట్లాడితే చేతగాని ఎంఐఎం, బీఆర్‌ఎస్ నేతలు మా ఇంటిపైకి, ఆఫీస్‌పైకి దాడి చేయించడానికి వస్తున్నారని, మేం భయపడేటోళ్లమని కాదని, బీఆర్‌ఎస్ ఒంటరిగా పోటీ చేసి గెలవలేక ఎంఐఎంకు డబ్బులిచ్చి వాళ్ళతో కలిసి కుట్రలు చేస్తున్నారని, మీరు రెచ్చిపోతే ఊరుకునే పార్టీ బీజేపీ కాదని, కరీంనగర్‌లో బీజేపీ లేకపోతే, బీఆర్‌ఎస్ సపోర్ట్‌తో ఎంఐఎం కరీంనగర్ మొత్తాన్ని కబ్జా చేసి అరాచకాలకు పాల్పడే ప్రమాదముందని, ప్రజలంతా ఆలోచించాలని కోరారు.



బుధవారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్



దేవేందర్‌గౌడ్ చేసిన ప్రసంగాల పుస్తకాలను ఆవిష్కరించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## కొంతమంది నాయకుల తీరు అసహ్యకరం

### ఉపరాష్ట్రపతిగా కంటే వెంకయ్యనాయుడుగా గుర్తిసేనే ఆనందం

### దేవేందర్‌గౌడ్ ప్రసంగాల పుస్తకాలను ఆవిష్కరించిన వెంకయ్యనాయుడు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో హోంమంత్రిగా పనిచేసిన దేవేందర్‌గౌడ్... రాజ్యసభలో చేసిన ప్రసంగాలు, వారు కేబినెట్ మంత్రిగా ఉన్న సమయంలో ఏపీ శాసనసభలో చేసిన ప్రసంగాలతో వెలువరించిన పుస్తకాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేవేందర్‌గౌడ్ చేసిన ప్రసంగాలు,సభ్యుల ప్రశ్నలకు వారు ఇచ్చిన సమాధానాలతో తీసుకొచ్చిన ఈ పుస్తకాలను చదివినప్పుడు వారు ఎంత హుందాగా,చిత్తశుద్ధితో బాధ్యతలు నిర్వర్తించారో అర్థమవుతుందన్నారు. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి కంటే వెంకయ్య నాయుడుగా నన్ను గుర్తిస్తేనే నాకు ఆనందం, ప్రస్తుతం నేను రాజకీయాల్లో లేను, ప్రజా జీవనంలో ఉన్నాను, పార్టీలు,రాజకీయాలపై వ్యాఖ్యానించను అని పేర్కొన్నారు. ఎప్పుడూ పార్టీని చూడొద్దు, విషయాన్ని,ప్రాధాన్యతను చూడాలి అని కోరారు. వెనుకబడిన వర్గాల కోసం ఎన్టీఆర్ ఎంతో కష్టపడ్డారు. రాజకీయాల కోసం కాదు, ప్రజా సంక్షేమం కోసం పాటు పడ్డ వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. దేవేందర్‌గౌడ్ తన విలువైన అనుభవాలను పుస్తక రూపంలోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత రాజకీయాల్లో కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్న తీరు చూస్తే అసహ్యంగా ఉందన్నారు. ప్రజాప్రతినిధులు ప్రవర్తిస్తున్న తీరును చూసి ప్రజలు నాయకులను ఎన్నుకోవాలని, రాజకీయాల్లో ప్రజా జీవనం ఉందన్నారు. సత్తా ఉన్న వ్యక్తులను ఎంచుకోవాలని, విద్యావంతులు రాజకీయాల్లోకి రావాలని పేర్కొన్నారు. దేశంలో,రాష్ట్రంలో గట్టి ప్రతిపక్షం ఉండాలని, బలమైన ప్రతిపక్షం ఉంటేనే ప్రజాస్వామ్యం బాగుంటుందని వెంకయ్యనాయుడు అన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ అవిభక్త కవలు

### బిఆర్ఎస్ దోపిడీలో బిజెపికి వాటా

### గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ

### కెసిఆర్-మోడీ ఫెవికాల్ బంధం

### నీళ్లు అంటే కవిత కన్నీళ్లు మాత్రమే కెసిఆర్‌కు గుర్తుకువస్తున్నాయి: రేవంత్‌రెడ్డి

**హైదాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** బిజెపి బిఆర్ఎస్ అవిభక్త కవల పిల్లలు మోదీ, కెసిఆర్‌ది ఫెవికాల్ బంధ, వారు గల్లీలో కుస్తీ పడుతారు ఢిల్లీలో దోస్తీ చేస్తారు అని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఎకసెక్కాలు చేశారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ రహస్య స్నేహాన్ని నిజామాబాద్‌లో మోదీ బయటపెట్టారని అన్నారు. బిజెపితో దోస్తికడుతున్న బిఆర్ఎస్‌కు అసద్ ఎలా మద్దతు ఇస్తారు? ఎంఐఎం ఎవరిపై నిలబడుతుంది? బిజెపి,బిఆర్ఎస్‌ను ఓడించాలంటున్నటున్న కాంగ్రెస్ తోనా ఎంఐఎం ఆలోచించుకోవాలని రేవంత్ కోరారు. బిఆర్ఎస్ అంటేనే బిజెపి రిస్తేదార్ సమితి అని మా నాయకుడు రాహుల్‌గాంధీ ముందే చెప్పారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని సర్వేలన్నీ చెబుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చి కెసిఆర్‌ను గెలిపించేందుకే మోదీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును మోదీ అపహాస్యంచేస్తూ వుంటాడని పదేళ్ళలో ఆయన విభజన చట్టంలోని ఏదీ అమలు చేయలేదని ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని విమర్శించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని మార్చాలని ప్రధాని సిఎం కెసిఆర్ కోరారు అందుకే బండి సంజయ్‌ని మార్చినారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితను అరెస్టు చేయొద్దని కెసిఆర్ అడిగిన విషయం కూడా మోదీ బయటపెట్టాలి అని డిమాండ్ చేశారు, కెసిఆర్ అవినీతిపై ఎందుకు ఈడి సిబిఐ ఐటి విచారణ జరపడంలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ దోపిడిలో బిజెపి కి వాటాలు వెళ్లుతున్నాని అందుకే కెసిఆర్‌పై మోదీ చర్యలు తీసుకోవడంలేదని ఆరోపించారు. బిజెపి బిఆర్ఎస్ దోస్తీని నిజామాబాద్ సాక్షిగా మోదీ ఒప్పుకున్నారని బిఆర్ఎస్ కు మద్దతు పై ఎంఐఎం పునరాలోచించుకోవాలని అన్నారు. కర్నాటకలో కాంగ్రెస్‌కు కెసిఆర్‌కు డబ్బులు పంపారనీ మోదీ ఆరోపించారు. కెసిఆర్ డబ్బులు పంపినమాట నిజమైతే ఆయనపై చర్యలు తీసుకోవడంలేదని అన్నారు.కెసిఆర్ కు నీళ్ళు అంటే కవిత కన్నీళ్ళు గుర్తుకొస్తున్నాయి. కెసిఆర్ కొల్లగొట్టిన సొమ్ములతోనే మోదీ దర్బార్‌లో సన్మానం చేశారు. ఇవి అంతా కనిపించే ఒకవైపు మాత్రమే మరి ఎన్నికల కోసం కనిపించని ఎన్ని కోట్లో అని ఆయన అన్నారు. బి ఆర్ఎస్ దోపిడిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి కెసిఆర్ ఆదిస్థానం నరేంద్రమోదీ అని స్పష్టత వచ్చింది. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. లోకసభలో ఎన్నికల్లో బిజెపి 7, బిఆర్ఎస్ 9,ఎంఐఎం 1 అని పంపకాలు చేసుకున్నారు.బండారం బయటపడిందనే కాంగ్రెస్ పై బిజెపి బిఆర్ఎస్ ఆరోపణలు చేస్తున్నాయి. బిజెపి బిఆర్ఎస్ ఇద్దరు కాంగ్రెస్ ఉమ్మడి శత్రువులు అన్నారు. ప్రజల దృష్టిని మరల్చడానికి హరీష్‌రావు నిందలు వేస్తున్నారని వాళ్ళు జైలుకెళ్ళే టైం వచ్చిందనే నాపై ఆరోపణలు చేస్తున్నారు అని ఆయన అన్నారు. కొడంగల్ కు పదేళ్ళుగా నేను చేసిన అభివృద్ధి ఏడేళ్ళలో వాళ్ళు చేసిన అభివృద్ధి చర్చపెడుదాం అని ఆయన అన్నారు. విలేఖరుల సమావేశంలో అజారుద్దీన్, అంజన్‌కుమార్, మన్సూర్ అలీఖాన్, పొన్నంప్రభాకర్ మల్లురవి, వార్‌రూమ్ ఇంచార్జీ రోహన్ గుప్తా పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి తీరుతుంది

### పార్టీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జ్ ప్రకాష్ జావ్డేకర్

**హైదాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త :** తెలంగాణలో వచ్చే ఎన్నికలలో విజయం సాధించి తీరుతామని బిజెపి తెలంగాణ ఎన్నికల ఇంచార్జ్ ప్రకాష్ జావడేకర్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం నిర్వహించారు. కెసిఆర్ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్రమోడిని కలిసి ఎన్‌డియేలో చేరుతామని కోరగా, అందుకు తిరస్కరించినట్లు ప్రధానమంత్రి నరేంద్రమోడి స్పష్టం చేశారు. ప్రధాని వ్యాఖ్యలతోనే స్పష్టమైందన్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఎప్పటికీ కలిసే ప్రసక్తే లేదని స్పష్టంగా చేశారు. కాంగ్రెస్-బిజెపిలు గతంలోనే కలిసి పోటీ చేశాయన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కేంద్ర మంత్రిగా కెసిఆర్ పనిచేశారన్నారు. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేలు బిఆర్ఎస్‌లో చేరారన్నారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ ఒకే తానుముక్కలు అన్నారు.

ఎన్‌డియేలో చేరేందుకు అంగీకరించిన కారణంగా ప్రధాని మోడి తెలంగాణ పర్యటనకు వచ్చినప్పుడు స్వాగతం పలికేందుకు కూడా కెసిఆర్ రావడం లేదన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు రాష్ట్రాన్ని దోపిడి చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల తరుపున పోరాటం చేసేది బిజెపి, వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరుతామన్నారు.

# కొత్త ట్రిబ్యునల్‌తో దశాబ్దాల అన్యాయానికి దిద్దుబాటు

### సహజన్యాయ సూత్రాలకు అనుగుణంగా 413 టిఎంసిల వాటా తెలంగాణకు దక్కేనా?

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** కృష్ణానది జలాలు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల మధ్య పంపిణీకి కేంద్ర ప్రభుత్వం కొత్త ట్రిబ్యునల్ ఏర్పాటుకు ప్రతిపాదించడంతో దశాబ్దాల అన్యాయంకు దిద్దుబాటు జరుగుతుందని కృష్ణా పరివాహక ప్రాంత ప్రజల్లో సంతోషం వెల్లి విరుస్తున్నది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్యనే నీటి వివాదాల పరిష్కా రానికి మాత్రమే పరిమితమైంది. సుదీర్ఘకాలం తెలంగాణ డిమాండ్ చేయడంతో రెండు రాష్ట్రాల నదిజలాల భాగస్వామ్య వివాదం పై ట్రిబ్యూనల్ పరిష్కారం చూపబోతుంది. 1956 అంతర్రాష్ట్ర నది జలాల వివాదల చట్టం 1956 ప్రకారం కృష్ణా గోదావరి నదుల మధ్య జల వినియోగం వినియోగంకు ప్రభుత్వం 1969 చట్టం అనుసరించి ఉమ్మడి ట్రిబ్యునల్ ఆర్ఎస్ బచావత్ ఛైర్మన్‌గా డిఎం బండారి డిఎం సేన్ సభ్యులుగా కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసింది. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ పంపకాలతో 1973లో తుది తీర్పు ఇచ్చింది స్కీమ్-ఏ 75శాతం విశ్వసనీయత ఆధారంగా ఉన్న జలాలు, స్కీమ్ -బి మిగులు జలాలు పంచుకోవడం అనే మార్గాలను సిఫార్సు చేసింది. 1976 మే 31న గెజిటెడ్ ప్రకటించారు. కృష్ణనదిలో 2060టిఎంసిలు అని మొదట అంచనవేశారు. కెడబ్ల్యుడిటి -1 కృష్ణానదిలో 2130 టిఎంసిలు విశ్వసనీయ జలాలు వున్నాఅని తేల్చింది. కెడబ్ల్యుటిడి -2 జస్టిస్ బ్రిజేష్ కమిటీ 2013లో తుది తీర్పు ఇచ్చింది కృష్ణానదిలో 2578 టిఎంసిలు జలాల లభ్య తను అంచనావేయబడింది. మహారాష్ట్రకు 560 టిఎంసిలు, కర్నాటకు 700టిఎంసిలు, ఆంధ్రప్రదేశ్,తెలంగాణకు కలిపి 811 టిఎంసిలు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ నీటిని పంపిణీ చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఏపి తెలంగాణ మధ్య నీటి పంపకాలలో తరుచు ఘర్షణ తలెత్తింది, దీనితో 512 టిఎంసిలు తెలంగాణకు 299 టిఎంసిలు తాత్కాలికంగా పంపిణీ చేశారు. తెలంగాణలో కృష్ణానది పరివాహక ప్రాంతంను అనుసరించి 413 టిఎంసిల నీటి వాటా దక్కాల్సి వుంది అని సాగునీటి నిపుణులు వాదిస్తున్నారు. తెలంగాణలోని కృష్ణా పరివాహక ప్రాంతాలకు నీరు ఇవ్వకుండా కృష్ణాబేసిన్ ఆవల కావేరి పెన్నా బేసిన్‌లకు కృష్ణాజలాలను తరలించడాన్ని తెలంగాణ ప్రభుత్వం తప్పుపట్టింది. శ్రీశైలం రిజర్వాయర్ వద్ద పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యూలేటర్ 11వేల క్యూసెక్కుల నీటిని తరలించే ఏర్పాటును మరో 44వేల క్యూసెక్కుల సామర్థ్యంకు పెంచిన నాటి నుంచి ఆనాటి టిఆర్ఎస్ తెలంగాణకు న్యాయంగా ఇవ్వాల్సి న వాటా ఇచ్చాకే ఇతర ప్రాంతాలకు మిగులు నీరు తరలించుకుపోవాలని డిమాండ్ చేస్తువచ్చింది. పోతిరెడ్డిపాడు వద్ద 44క్యూసెక్కుల నీటిసామర్థ్యం స్లూజ్ నిర్మించడాన్ని వ్యతిరేకిస్తూ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో కొనసాగుతున్న టిఆర్ఎస్ మంత్రులు హరీష్‌రావుతో సహా రాజీనామాచేసి మద్దతు ఉపసంహరించుకున్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం నాగార్జునసాగర్ వద్ద రెండు రాష్ట్రా పోలీసులు మోహరించి నానాహంగామా కూడా చేసిన సంఘటనలు మన కళ్ళ ముందే కదలాడుతున్నాయి. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంకు శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను ఏకపక్షంగా తెలంగాణ ప్రభుత్వం డ్రాచేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి కూడా ఫిర్యాదులు చేశారు. కృష్ణా నదిలో నీటి లభ్యత తగ్గిపోవడం మరోవైపు కృష్ణాబేసి దాటి ఇతర బేసిన్‌లకు నీటిని తరలించుకొని పోయి ప్రాజెక్టులు నిర్మించడంతో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మధ్య పేచి పెరుగుతోన్నది. ఆల్మట్టి ఎత్తు పెంచడం కూడా నీటి ప్రవాహంకు అవరోధం ఏర్పడింది. ఈ యేడు వర్షాభావ పరిస్థితుల కారణంగా శ్రీశైలంకు గతంలో ఎన్నడూ లేనంత వరద కూడా వచ్చింది. ఇలాంటి పరిస్థితిలో సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా నీటిని రెండు రాష్ట్రల మధ్య పంపిణీ చేయడానికి కృష్ణా జలవివాదాల పరిష్కర ట్రిబ్యునల్-2కు కేంద్రం బాధ్యత అప్పగించడం ఉభయ రాష్ట్ర ప్రజలు ఆహ్వానించదగిన పరిణామం. చట్టంలోని సెక్షన్ 5(1) కింద తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రస్తుతం ఉన్న కృష్ణాజలాల వివాదం ట్రైబ్యునల్ -2 అదనపు బాధ్యత అప్పగిస్తూ నిర్ణయం తీసుకొంది. మహారాష్ట్ర కర్నాటక కొత్తగా నాల్గవ రాష్ట్రంగా తెలంగాణ కొనసాగడం వ్యతిరేకించడంతో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మధ్యలోనే నీటి పంపకాలు చేయనున్నది.

# అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ యాంటి నార్కోటిక్స్ బ్యూరో (టి.నాబ్)కు మరో అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ల ముఠా పట్టుబడింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి ఎండిఎంఎ మాత్రలతో పాటు సెల్ ఫోన్స్, బైక్‌ను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టి.నాబ్ డిఎస్‌పి సిహెచ్ శ్రీధర్ బుధవారం మీడియాకు వెల్లడించారు. కేరళకు చెందిన ఎంజి అఃల్ (24) గోవాలోని అంజునా బీచ్ వద్ద ఓ గెస్ట్ హౌస్‌కు మేనేజర్‌గా వుంటూనే అదే ప్రాంతంలోని హాస్టల్ వ్యవహారాలు చూసే వాడు. అఃల్ ఓవైపు తన ఉద్యోగం చేస్తూనే మరోవైపు అడ్డగోలు సంపాదన కోసం డ్రగ్స్ అమ్మకాలు చేయసాగాడు, ఎపిలోని తూర్పు గోదావరి జిల్లాకు చెందిన సూర్య కిషన్ (21), రాజమండ్రికి చెందిన రోహన్ పాల్ (19) తరచూ గోవా వెళ్లే క్రమంలో అఃల్‌తో పరిచయం ఏర్పడి మాదకద్రవ్యాలకు బానిసలుగా మారారు.



అంతర్రాష్ట్ర డ్రగ్స్ స్మగ్లర్ల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి సిహెచ్ శ్రీధర్

ఈ క్రమంలో వీరు అఃల్ నుంచి ఎండిఎంఎ మాత్రలను తక్కువ ధరకు కొని దానిని హైదరాబాద్‌లోని హబ్సిగూడకు చెందిన తోట సురేందర్ (23), బెలె అరుణ్ కుమార్ (23)తో పాటు ఇంకొందరికి అధిక ధరలకు అమ్మసాగారు. కాగా ఈ ముఠా శివార్లలోని చందానగర్ వద్ద మాదకద్రవ్యాలను అమ్మేందుకు వచ్చిందనే సమాచారంతో టి.నాబ్ డిఎస్‌పి సిహెచ్ శ్రీధర్ నేతృత్వంలోని పోలీసు బృందంతో పాటు చందానగర్ పోలీసులు మంగళవారం సాయంత్రం దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి వద్ద 18 గ్రాముల ఎండిఎంఎ మాత్రలతో పాటు ఏడు సెల్‌ఫోన్లు, ఒక బైక్‌ను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం చందానగర్ పోలీసులకు అప్పగిం చారు. టి.నాబ్ ఎస్‌పి గుమ్మి చక్రవర్తి నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి. కాగా మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం వుంటే ఆయా ప్రాంతాల ప్రజలు 8712671111 నంబర్‌కు సమాచారం అందించాలని టి.నాబ్ ఎస్‌పి గుమ్మి చక్రవర్తి కోరారు.

## అంగన్‌వాడీల సమ్మె విరమణ

### ప్రభుత్వంతో చర్చలు సఫలం

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత 24 రోజుల నుండి అంగన్వాడీ ఉద్యోగులు చేస్తున్న సమ్మెను విరమించారు. హైదరాబాద్‌లో మంత్రులు హరీష్‌రావు, సత్యవతి రాథోడ్, జగదీష్‌రెడ్డి సమక్షంలో బుధవారం అంగన్వాడీ టీచర్ల, హెల్పర్ల జాయింట్ యాక్షన్ కమిటీ నేతలు జరిపిన చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ చర్చల్లో తమ సమస్యలను పరిష్కరించేందుకు మంత్రులు హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించినట్లు కమిటీ నేతలు ప్రకటించారు.

ఈ సందర్భంగా మత్రులు మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్స్, అంగన్వాడీ టీచర్లకు 2 లక్షల రూపాయలు, ఆయాలకు లక్ష రూపాయలు చెల్లిస్తామని, 65 సంవత్సరాల లోపు రిటైరైన అంగన్వాడీ టీచర్లు, ఆయాలకు యుఆర్ఎస్ వర్తింప చేస్తామని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర 2వ పిఆర్సీలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన 5 శాతం ఐఆర్ అంగన్వాడీ ఉద్యోగులకు వర్తింప చేస్తామన్నారు.

అంతే కాకుండా సమ్మె కాలపు వేతనాలు కూడా చెల్లిస్తామని, ప్రమాద బీమా తదితర సమస్యలు, వేతనాల పెంపుపై ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుతో చర్చిస్తామని స్పష్టమైన హామీని ఇచ్చారు. ఈ మేరకు దీనికి సంబంధించి తమ సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమించినట్లు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి పి జయలక్ష్మి తెలిపారు. కాగా తెలంగాణలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబరు 11వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఎట్టకేలకు ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో సమ్మెను విరమించారు.

# ప్రజలకు మాత్రమే మేం జవాబుదారీ

### నేటిపాలనలో తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసుకున్నాం

### ఒకప్పుడు కరెంటు కోసం కొట్లాట ఉండేది

### నేడు రైతులకు ఉచితంగా కరెంటు ఇస్తున్న ప్రభుత్వం కెసిఆర్‌దే

### 50 యేళ్లలో ఎవరూ చేయలేని పనిని

### కెసిఆర్ పదేళ్లలోనే చేసి చూపించారు: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త, ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన చూసుకుంటే గత పాలకులకంటే మెరుగ్గా తెలంగాణలో ఎంతో అభివృద్ధి చేసుకున్నామని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎళ్లవేళల పనిచేస్తుందని బుధవారం రోజు ఐటిశాఖ మంత్రి తారక రామారావు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి నిర్మల్ నియోజకవర్గంలో పర్యటించి, రూ.1157 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత ముందుగా దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి వద్ద ఏర్పాటుచేసిన హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న మంత్రి కేటీఆర్‌కు మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ కిశోర్‌లు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. దిలావర్‌పూర్ మండలం గుండంపల్లి వద్ద నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రూ.714 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్యాకేజీ నంబర్ 27(లక్ష్మినర్సింహ ఎత్తిపోతల పథకం)ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ఎత్తిపోతల పథకానికి స్విచ్ ఆన్‌చేసి కాలువలకు నీటిని విడుదల చేశారు. దీనిని రైతులకు అంకితం చేశారు. అనంతరం దిలావర్‌పూర్ శివారులోని మాటేగాం వద్ద డెలివరీ సిస్టర్న్‌ను ప్రారంభించి కాలువ నీటికి పుష్పాభిషేకం చేశారు. అనంతరం సోన్ మండలం పాత పోచంపాడ్ వద్ద 4 ఎకరాల విస్తీర్ణంలో రూ.300 కోట్లతో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. నిర్మల్ పట్టణానికి చేరుకుని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.10.15 కోట్ల వ్యయంతో సమీకృత మార్కెట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా నిర్మల్ పట్టణంలో మంచినీటి వ్యవస్థను మెరుగుపర్చేందుకు రూ.39.91 కోట్ల వ్యయంతో పూర్తిచేసిన పనులకు ప్రారంభోత్సవం చేసి, నల్లా నీళ్ల సరఫరాను ప్రారంభించారు. రూ.2 కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులతో నిర్మించే దోబీఘాట్ పనులు, రూ.4కోట్ల టియుఎఫ్ఐడిసి నిధులతో మౌళిక వసతుల కల్పన కోసం చేపట్టే అభివృద్ధి పనులకు, అలాగే మంచినీటి సరఫరా వ్యవస్థను మెరుగుపర్చేందుకు అమృత పథకంలో భాగంగా 62.5 కోట్ల వ్యయంతో చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. రూ.50 కోట్ల నిధులతో నిర్మల్ పట్టణంలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు ఇతర మౌళిక వసతుల కల్పన కోసం చేపట్టే పనులకు శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.1157 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కేసీఆర్ ముందు చూపుతో దాదాపు మూడువందల కోట్ల రూపాయలతో పామాయిల్ ఫ్యాక్టరీని నిర్మిస్తున్నట్లు తెలిపారు.



సభలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

## అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు, మద్యం

# ప్రభావాన్ని తగ్గించాల్సిందే

### శాఖలు సమన్వయంతో పనిచేయాలి, తనిఖీలు పకడ్బందీగా చేయాలి

### జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు కేంద్ర ఇసి స్పష్టీకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 4:** తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రభావాన్ని తగ్గించి తీరాల్సిందేనని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) జిల్లా కలెక్టర్లు,పోలీసు అధికా రులకు స్పష్టం చేసింది. అధికారులందరూ మరింత సమర్థంగా పనిచేసి మంచి ఫలితాలను రాబట్టాలని సూచించింది. రాష్ట్రంలో రెండో రోజు పర్యటనలో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు,పోలీస్ కమిషనర్లతో సీఈసీ నేతృత్వంలోని బృందం సమావేశమైంది. ఎన్నికల నిర్వహణపై దిశానిర్దేశం చేసింది. జిల్లాల వారీగా ఎన్నికల ఏర్పాట్లు,ప్రణాళికను సమీక్షించారు. కలెక్టర్లు,పోలీస్ అధికారులు ఆయా జిల్లాలకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. గత ఎన్నికల సందర్భంగా స్వాధీనం చేసుకన్న నగదు,మద్యం, అందుకు సంబంధించి తీసుకఉన్న చర్యలపై ఈసీ బృందం ఆరా తీసింది. తప్పు చేసిన వారిపై చర్యలు తీసు కోవాలని, లేదంటే ఫలితం ఉండదన్నారు. తనిఖీలు పకడ్బందీగా చేయాలని,

అన్ని శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేయాలన్నారు. కర్ణాటక ఎన్నికల్లో ప్రలోభాల పర్వాన్ని తగ్గించామని... తెలంగాణలోనూ తగ్గించేలా అధికారులు సమర్థంగా పనిచేయాలని సూచించింది. నియోజకవర్గ స్థాయిలోనే సరైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొంది. శాంతిభద్రతల విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని స్పష్టం చేసింది. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించాలని పోలీస్ అధికారులకు స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా అంశాలపై కూడా ఈసీ బృందం ప్రత్యేకంగా ఆరా తీసింది. హైదరాబాద్,రంగారెడ్డి,మేడ్చల్ జిల్లాలోని అధికారులతో ఈ విషయమై ఎక్కువగా చర్చించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన పూర్తి స్థాయిలో జరగాల్సిందేనని, అర్హులందరికీ ఓటు హక్కు ఉండటంతో పాటు అనర్హులను తీసివేయాలని స్పష్టం చేసింది. డూప్లికేట్ ఓట్లు,తదితర విషయాల్లో మరింత సమర్థంగా పనిచేయాలని ఈసీ తెలిపింది.



## ఆరు రాష్ట్రాలకు తెలంగాణ యూరియా

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** దేశంలోని ఆరు రాష్ట్రాలకు తెలంగాణ యూరియా పంపిణీ జరుగుతోంది. రాష్ట్రంలోని రామగుండం ఎరువుల కర్మాగారంలో ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు నెలాఖరు వరకూ 5.71 లక్షల టన్నుల యూరియా ఉత్పత్తి జరిగింది. ఇందులో తెలంగాణలో 2.22 లక్షల టన్నులను సరఫరా చేసింది. అలాగే కర్నాటక రాష్ట్రానికి 1.13 లక్షల టన్నులు, ఆంధ్రప్రదేశ్‌కు 77 వేల టన్నులు, తమిళనాడుకు 53 వేల టన్నులు, మహారాష్ట్రకు 54 వేల టన్నులు, చత్తీస్‌ఘడ్‌కు 48 వేల టన్నులను సరఫరా చేసింది.

## వివేకానందరెడ్డి హత్యకేసు విచారణ వాయిదా

### సిబిఐ కోర్టుకు హాజరైన అవినాష్‌రెడ్డి

### భాస్కర్‌రెడ్డి ఎస్కార్టు బెయిల్ పొడిగింపు

**హైదరాబాద్, అక్టోబరు 4, ప్రభాతవార్త:** మాజీమంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసు విచారణ బుధవారం నాంపల్లి సిబి ఐ కోర్టులో జరిగింది. ఈ విచారణకు కడప ఎంపి అవినాష్ రెడ్డి హాజరు కాగా చంచల్‌గూడ జైల్లో నిర్బంధంలో వున్న ఎర్ర గంగిరెడ్డి, ఉమా శంకర్ రెడ్డి, శివశంకర్ రె డ్డి, మనోహర్‌లను జైలు అధికారులు ఎస్కార్టు మధ్య కోర్టుకు తరలించారు. అనంతరం ఈ కేసును విచారిం చిన కోర్టు తదుపరి విచారణను ఈ నెల 16కు వాయిదా వేసింది. దీని తరువాత జైలు నుంచి వచ్చిన నిందితులను ఎస్కార్టు మధ్య తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

**భాస్కర్‌రెడ్డి ఎస్కార్టు బెయిల్ పొడిగింపు**

ఇదిలావుండగా వివేకా హత్య కేసులో నిందితుడుగా వుండి ఎస్కార్ట్ బెయిల్‌పై వున్న వై.ఎస్ భాస్కర్ రెడ్డి బెయిల్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు అక్టోబర్ 10వ తేదీ వరకు పొడిగించింది. ఈ మేరకు కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. వివేకా హత్య కేసులో సిబిఐ ఆయనను అరెస్టు చేసి చంచల్‌గూడ జైల్లో వుంచడం తెలిసిందే. ఎస్కార్టు బెయిలు పొందిన తరువాత ఆయన కంటికి చికిత్స చేయించుకుని హైద రాబాద్‌లో విశ్రాంతి తీసుకుం టున్నారు. వాస్తవానికి ఈ ఎస్కార్టు బెయిల్ బుధవారంతో ముగిసింది. అంతకు వారం రోజుల ముందుగానే ఆయన మరో రెండు నెలల పాటు ఎస్కార్టు బెయిల్ ఇవ్వాలని సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దీనిని బుధవారం నాడు కోర్టు విచారించి ఎస్కార్టు బెయిల్‌ను వారం రోజులు మాత్రమే పొ డిగించింది. ఈ నెల పదవ తేదీన ఆయన సిబిఐ కోర్టులో లొంగిపోవాల్సి వుంది.

# నీరజ్‌కు స్వర్ణం

## 80కి చేరిన భారత్ పతకాల సంఖ్య



**హాంగ్జౌ:** ఏసియన్ గేమ్స్ 2023లో భారత్ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా గోల్డ్ మెడల్ సాధించాడు. ఇదే ఈవెంట్‌లో కిషోర్ జెనా రజత పతకం నెగ్గాడు. గత ఏషియన్ గేమ్స్‌లో ఇదే ఈవెంట్‌లో స్వర్ణం సాధించిన నీరజ్ ఈసారి జావెలిన్‌ను 88.88 మీటర్లు విసిరి స్వర్ణాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ ఈవెంట్‌లో రజతం సాధించిన కిషోర్ 87.54 మీటర్లు జావెలిన్‌ను విసిరి, నీరజ్‌కు గట్టి పోటీ ఇచ్చాడు.

ఈ ప్రదర్శనతో నీరజ్, కిషోర్ ఇద్దరు పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించారు. కాగా, జావెలిన్ త్రోలో రెండు పతకాలతో భారత్ పతకాల సంఖ్య 80కి చేరింది. పతకాల పట్టికలో భారత్ నాలుగో స్థానంలో కొనసాగుతుండగా చైనా 312 పతకాలతో అగ్రస్థానంలో దూసుకుపోతుంది. జపాన్ 144 మెడల్స్‌తో రెండో స్థానంలో, రిపబ్లిక్ ఆఫ్ కొరియా 145 పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి.




# నేటి నుంచి ప్రపంచకప్ సమరం

**12 యేళ్ల తర్వాత ఆతిథ్యం ఇస్తున్న ఇండియా**

**నేడు గుజరాత్ నరేంద్రమోడీ స్టేడియంలో తొలిమ్యాచ్**

**మొదటిమ్యాచ్‌లో తలపడనున్న ఇంగ్లాండ్ -న్యూజిలాండ్ జట్లు**

**అక్టోబర్ 8న ఆస్ట్రేలియాతో భారత్ తొలిమ్యాచ్**

**14న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో ఢీ**

**హైదరాబాద్, అక్టోబరు 4,ప్రభాతవార్త:** ఐసిసి వన్డేప్రపంచ కప్ సమరానికి రంగం సిద్ధమవుతుంది. ఇప్పటికే టీంఇండియా మ్యాచ్‌లకు సంబంధించి షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. భారత్ వేదికగా ఆక్టోబర్ -నవంబర్ నెలలో వరల్డ్‌కప్ జరగనుంది. మెయిన్ మ్యాచ్‌లకు ముందు క్యాలిఫయర్ మ్యాచ్‌లు జరగనున్నాయి. తొలిమ్యాచ్ గురువారం గుజరాత్ నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్ -న్యూజిలాండ్‌ల మధ్య జరగనుంది. అక్టోబర్ 8న చెన్నైలో భారత్ -ఆస్ట్రేలియా మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. 12ఏళ్ల తర్వాత ఇండియా ఆతిథ్యమిస్తున్న ఈమెగా టోర్నిలో కొన్ని వరల్డ్ రికార్డులు బ్రేకయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈటోర్నిలో ఫేవరెట్స్‌లలో ఒకటిగా ఇండియా బరిలోకి దిగుతుంది. అయితే రోహిత్ శర్మ సారథ్యంలోని భారతజట్టు మూడోసారి ప్రపంచ కప్ గెలవడంపై ఆశలు పెట్టుకుంది. నిజానికి గత 10ఏళ్లలో భారత జట్టు ఒక్కో ఐసిసి టోర్నిని కూడా గెలవలేకపోయింది. ఈపరంపరకు స్వస్తి పలకాలని ఇప్పుడుభావిస్తుంది. ఐసిసి వరల్డ్ వన్డే ర్యాంకింగ్‌లో భారత జట్టు ప్రస్తుతం టాప్ ప్లేసులో ఉంది. ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేమ్యాచ్‌ల సిరీలో భారత్ 2-1తేడాతో విజయం సాదించింది. కాగా ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో మొత్తం 10జట్లు పాల్గొంటాయి. టాప్2లో నిలిచిన జట్లు ప్రపంచకప్‌కు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయి. మొత్తం 48 మ్యాచ్‌లు 10వేదికల్లో జరగనున్నాయి. చెన్నై, ఢిల్లీ, అహ్మదాబాద్, పుణే, ధర్మశాల, లక్నో, ముంబై, కోల్‌కత, బెంగళూరు, హైదరాబాద్‌లలో భారత్ తమ మ్యాచ్‌లు అడనుంది.

**వరల్డ్‌కప్‌లో టీమిండియా షెడ్యూల్ ఇదే ..**

వరల్డ్‌కప్‌లో భారత్ ఆడే మ్యాచ్‌ల విషయానికి వస్తే రోహిత్ సేన అక్టోబర్ 8న చెన్నై వేదికగా ఆసీస్‌తో తలపడనుంది.ఆ తర్వాత అక్టోబర్ 11న ఆఫ్ఘనిస్తాన్‌తో (న్యూఢిల్లీ) తమ రెండో మ్యాచ్ అడుతుంది. దీని తర్వాత అక్టోబర్ 14న చిరకాల ప్రత్యర్థి పాక్‌ను ఢీకొట్టనుంది. ఆహ్మదాబాద్ వేదికగా ఈమ్యాచ్ జరగనుంది. అలాగే అక్టోబర్ 19న పూణేలో బంగ్లాదేశ్‌తో..అక్టోబర్ 22న ధర్మశాలలో న్యూజిలాండ్‌తో..అక్టోబర్ 29న లక్నోలో ఇంగ్లాండ్‌తో ..నవంబర్ 2న ముంబైలో శ్రీలంకతో ..నవంబర్ 5న కోల్‌కతాలో సౌతాఫ్రికాతో ..నవంబర్ 12న బెంగళూరులో నెదర్లాండ్‌తో మ్యాచ్‌లు ఆడుతుంది. లీగ్ దశలో భారత్ ఆడబోయే మ్యాచ్‌లలో 5మ్యాచ్‌లు ఆదివారం జరగనుండగా మిగతావి వివిధ వారాల్లో జరగనున్నాయి.

**వరల్డ్‌కప్‌కు భారత జట్టు..**

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, హార్థిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కేఎల్ రాహుల్, ఇషాన్ కిషన్, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మొహమ్మద్ షమీ ,మొహమ్మద్ సిరాజ్.



# భారత్ ఖాతాలో 18వ స్వర్ణం, ఆల్‌టైమ్ రికార్డు

**హాంగ్జౌ:** ఏషియన్ గేమ్స్ 2023 పతకాల వేటలో భారత్ దూసుకుపోతుంది. జావెలిన్ త్రోలో నీరజ్‌చోప్రా స్వర్ణం సాధించిన నిమిషాల వ్యవధిలోనే భారత పురుషుల రిలే టీమ్ 4,400 మీటర్ల రేసులో గోల్డ్ మెడల్ కైవసం చేసుకుంది. ఈ రేసును భారత అథ్లెట్లు 3:01:.58 సమయంలో పూర్తి చేశారు. ఈ పతకంతో భారత్ పతకాల సంఖ్య 81కి చేరింది. ఇవాళ ఉదయమే పతకాల సంఖ్య విషయంలో గత రికార్డును అధిగమించిన భారత్, నీరజ్, పురుషుల రిలే టీమ్ స్వర్ణాలతో ఏసియన్ గేమ్స్ ఆల్‌టైమ్ రికార్డును నెలకొల్పింది. ఈ క్రీడల్లో స్వర్ణాల విషయంలో భారత్ గత రికార్డు 16గా ఉండింది. 2018 జకార్తా క్రీడల్లో భారత్‌అత్యధికంగా 16 పతకాలు సాధించింది. తాజా క్రీడల్లో భారత్ స్వర్ణాల విషయంలో ఆల్‌టైమ్ రికార్డు సాధించింది. ప్రస్తుత క్రీడల్లో భారత్ ఇదే జోరును కొనసాగిస్తే 100కు పైగా పతకాలు సాధించడం ఖాయంగా కనిపిస్తుంది. ఇదిలా ఉంటే, మెన్స్ రిలే టీమ్ స్వర్ణంతో భారత్ పతకాల సంఖ్యను 81కి పెంచుకుని, పతకాల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతుండగా, చైనా 316 పతకాలతో అగ్రస్థానంలో దూసుకుపోతుంది. జపాన్ 147 మెడల్స్‌తో రెండో స్థానంలో, రిపబ్లిక్ ఆఫ్ కొరియా 148 పతకాలతో మూడో స్థానంలో ఉన్నాయి.

## వాణిజ్యం

# డీమార్ట్ నికర లాభం రూ.12,308 కోట్లు


**ముంబై, అక్టోబరు 4:** ప్రముఖ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్, బిలియనీర్ రాధాకిషన్ దమానీ కంపెనీ భారీ లాభాలను నమోదు చేసింది. డీమార్ట్ పేరుతో దుకాణాలను నడుపుతున్న అవెన్యూ సూపర్‌మార్ట్స్ తన రెండవ త్రైమాసిక ఫలితాలతో ఇన్వెస్టర్లను సంతోషంలోకి నెట్టింది. సెప్టెంబరుతో ముగిసిన రెండవ త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 18.51 శాతం పెరిగి రూ.12,307.72 కోట్లకు చేరుకుంది. యేడాది క్రితం జులై-సెప్టెంబరు త్రైమాసికంలో కంపెనీ ఆదాయం కేవలం రూ.10,384.66 కోట్లుగా ఉంది. పాజిటివ్ ఆదాయాల నేపథ్యంలో ఎన్ఎస్ఇలో 2 శాతం మేర లాభపడి రూ.3,800 రేటు వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తోంది. డీమార్ట్ అధినేత రాధాకిషన్ దమానీ ప్రస్తుతం ప్రపంచంలోని టాప్-100 మంది కుబేరుల్లో ఒకరుగా కొనసాగుతున్నారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం దమానీ విలువ 17.4బిలియన్ డాలర్లుగా ఉంది. ప్రస్తుతం ఆయన 97వ అత్యంత సంపన్నుడిగా కొనసాగుతున్నారు. ఆయన నేతృత్వంలోని రిటైల్




దుకాణాల చైన్ దేశవ్యాప్తంగా 336 స్టోర్లను నిర్వహిస్తోంది. ప్రస్తుతం కంపెనీకి మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో తన స్టోర్లను నిర్వహిస్తోంది. ప్రస్తుతం డీమార్ట్ షేర్లకు సిటీ బ్యాంకు సెల్ రేటింగ్ ఇచ్చింది. దీని కోసం టార్గెట్ ధరను రూ.3,060గా నిర్ణయించింది. పనితీరు మెరుగుపడాల్సిన అవసరం ఉందని బ్రోకరేజ్ వెల్లడించింది. ప్రతి చదరపు అడుగులు ఆదాయం నాసిరకం ఉత్పత్తి మిక్స్ ద్వారా ప్రభావితమవుతుందని భావిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుత త్రైమాసికంలో చిన్న పట్టణాల్లో 9 స్టోర్లను తెరిచింది. ఆదాయాల చుట్టూ ఉన్న రిస్క్ కారణంగా ప్రస్తుత వాల్యుయేషన్‌పై జాగ్రత్తగా ఉంటున్నట్లు వెల్లడించింది.

# మెటాలో మళ్లీ ఉద్యోగాల కోత!

**వాషింగ్టన్, అక్టోబరు 4:** ఐటి రంగంలో లేఆఫ్స్ పర్వానికి ఇంకా తెరపడే అవకాశాలు కనిపించడం లేదు. ముఖ్యంగా ప్రముఖ సోషల్ మీడియా సంస్థలు వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ మాతృసంస్థ మెటాలో మరోసారి ఉద్యోగాల కోత వార్త కలకలం రేపుతోంది. త్వరలోనే మరింత మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు తాజా నివేదికల ద్వారా తెలుస్తోంది. ముఖ్యంగా ఈ విడత తొలగింపుల్లో కంపెనీలోని చిప్ డెవలప్‌మెంట్ టీమ్‌పై ప్రభావం చూపుతుంది. గత నవంబర్ నుంచి 21వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించిన మెటా, ఈ సారి తన మెటావెర్స్ డివిజన్ నుంచి ఎంప్లాయిస్‌పై వేటు వేయనుంది. దీంతో ఆగ్మెంటెడ్, వర్చువల్ రియాలిటీ ఉత్పత్తుల సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రభావితం చేయవచ్చు. ఒక నివేదిక




ప్రకారం, ఫేస్‌బుక్ ఎజైల్ సిలికాన్ టీమ్ లేదా ఫాస్ట్ టీంలో ఉద్యోగులను సాగనంపాలని భావిస్తోంది. కంపెనీ ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫారమ్ ద్వారా బాధిత ఉద్యోగులకు సమాచారం అందిందనీ, దాదాపు 600 మంది ఉద్యోగుల తొలగింపుల ప్రక్రియ ఉంటుందని భావిస్తున్నారు. అయితే తొలగింపులపై మెటా ఎటువంటి అధికారిక ధృవీకరణ లేదు. కృత్రిమ మేధస్సు పనిపై దృష్టికేంద్రీకరించిన మెటాలోని మరొక చిప్-మేకింగ్ యూనిట్ కష్టాల్లోపడింది. ఆ ప్రయత్నాలకు బాధ్యత వహించిన ఎగ్జిక్యూటివ్ ఇటీవల రాజీనామా చేశారు. కాగా మెటా ప్రస్తుతం క్వెస్ట్ వంటి మిశ్రమ రియాలిటీ హెడ్‌సెట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ పరికరాలు ఏఐ వర్చువల్ అసిస్టెంట్ ద్వారా విడియోను ప్రసారం చేయగలవు మరియు ధరించిన వారితో కమ్యూనికేట్ చేయగలవని కంపెనీ తెలిపింది. కంపెనీ సాధారణ కళ్లద్దాలను పోలి ఉండే సరళమైన డిజైన్‌తో సాంకేతికంగా అభివృద్ధి చెందిన ఎఆర్ గ్లాసెస్, స్మార్ట్‌వాచ్‌లపై పనిచేస్తోంది. గ్లోబల్ ఆర్థిక మాంద్య పరిస్థితులు, ఆదాయాల క్షీణత నేపథ్యంలో ఐటి సహా చాలా కంపెనీలు ఖర్చులను తగ్గించుకునే పనిలో పడ్డాయి.

# ఆదిత్య పూరికి డెలాయిట్‌లో కీలక పదవి

**ముంబై, అక్టోబరు 4:** ప్రముఖ బ్యాంకర్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాజీ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ ఆదిత్య పూరికి ప్రముఖ ప్రొఫెషనల్ సర్వీసెస్ నెట్‌వర్క్ డెలాయిట్ కీలక పదవి ఇచ్చింది. కంపెనీ సీనియర్ సలహాదారుగా నియమించినట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా అగ్రశ్రేణి బిజినెస్ లీడర్లలో ఒకరిగా పేరుపొందిన ఆదిత్య పూరి 1994లో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సిఇఒగా నియమితులయ్యారు. సంస్థలో 26 సంవత్సరాల పాటు సేవలందించారు. 2020లో పదవీ విరమణ చేశారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థ అయిన డెలాయిట్‌లో చేరినందుకు సంతోషిస్తున్నానని ఆదిత్య పూరి పేర్కొన్నారు. విశేష అనుభవం, దూరదృష్టి గల ఆదిత్యపూరి నియామకంపై డెలాయిట్ సౌత్ ఏసియా సిఇఒ రోమల్ శెట్టి సంతోషం వ్యక్తం చేశారు. అంతకుముందు జూన్‌లో భారతి



ఎయిర్‌టెల్, సాఫ్ట్ బ్యాంకు ఇండియా మాజీ సిఇఒ మనోజ్ కోహ్లీని సీనియర్ సలహాదారుగా డెలాయిట్ నియమించుకుంది.

# చక్కెర ధరలు పైపైకి!

**ముంబై, అక్టోబరు 4:** ఈ యేడాది ప్రజలకు నిత్యావసర సరుకులు ఒకదాని తర్వాత మరొకటి షాక్ ఇస్తోంది. ధరలు గరిష్టాలకు చేరుకుంటున్న వేళ కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దిగి ఎగుమతులపై ఆంక్షలు విధిస్తోంది. ఇప్పటికే బియ్యం, కూరగాయలు, టమాటా, పప్పు దినుసులు, జీలకర్ర, ఉల్లిపాయలు, వంటనూనెలు అంటూ వంటింటి సామాను ధరలు పైపైకి పోతున్నాయి. ఇప్పుడు పంచదార ధరలు కూడా చేదెక్కుతున్నాయి. ప్రస్తుత సీజన్‌లో చక్కెర ఉత్పత్తి తగ్గడంతో ధరలు భారీగానే ఉంటాయని అంచనా. ఇదే క్రమంలో అంతర్జాతీయ మార్కెట్‌లో చక్కెర ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో భారత్ తన చక్కెర ఎగుమతులను పెంచే



అవకాశాలు సన్నగిల్లుతున్నాయి. దేశంలో చక్కెర ధరలను నియంత్రించడానికి ప్రభుత్వానికి మిగిలి ఉన్న ఏకైక సమర్థవంతమైన పరిష్కారం ఎగుమతులను తగ్గించడమేనని ప్రభుత్వానికి మిగిలి ఉన్న ఏకైక సమర్థవంతమైన పరిష్కారం ఎగుమతులను తగ్గించడమేనని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏప్రిల్-జులై మధ్య దేశీయ చక్కెర ధర కిలోకు రూ.36గా ఉండేదని ఇక్రా నివేదిక వెల్లడించింది. ఈ క్రమంలో పెరుగుతున్న డిమాండ్ కారణంగా చక్కెర ధరల్లో పెరుగుదల ఆగస్టు, సెప్టెంబరులో కనిపించింది. రానున్న రోజుల్లో ఇది మరింతగా పెరుగుతుందని ఇక్రా వెల్లడించింది. సెప్టెంబరు 15, 2023 వరకు దేశీయ చక్కెర ఉత్పత్తి దాదాపు 32.76మిలియన్ టన్నులుగా ఉంది. ఇది గత చక్కెర సీజన్ కంటే తక్కువ. మహారాష్ట్ర అసమాన వర్షపాతం కారణంగా చెరకు ఉత్పత్తి తగ్గడం ఉత్పత్తి తగ్గడానికి అసలు కారణం. దీంతో సగటు కిలో చక్కెర ధర రూ.35.6గాఉంది. ఈ క్రమంలో చక్కెర ధరలు వేగంగా పెరగకుండా ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని నిపుణులు చెబుతున్నారు. అందుకే గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ప్రభుత్వం ఎగుమతులను నియంత్రించడం ప్రారంభించింది.

# ఇన్వెస్టర్లను నిరాశపరిచిన లిస్టింగ్

**ముంబై, అక్టోబరు 4:** అప్‌డేటర్ సర్వీసెస్ ఐపిఒ బుధవారం మార్కెట్లోకి ఎంట్రీ ఇచ్చింది. ఇది నిరాశాజనకమైన లిస్టింగ్ నమోదుచేసింది. బిఎస్ఇలో స్టాక్ డిస్కౌంట్ ధర రూ.299.90 వద్ద జాబితా చేయబడింది. అలాగే లిస్టింగ్ తర్వాత చాలా మంది ఇన్వెస్టర్లు షేర్లను విక్రయించేందుకు ఎగబడ్డారు. దీని కారణంగా ఇంట్రాడే ట్రేడింగ్‌సమయంలో స్టాక్ 5శాతం పడిపోయి రూ.285 వద్దకు పడిపోయింది. ఐపిఒ కోసం స్టాక్ ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.80 నుంచి రూ.300గా నిర్ణయించిన విషయం విదితమే. తాజా ఐపిఒ ద్వారా అప్‌డేటర్ సర్వీసెస్ మార్కెట్ల నుంచి రూ.640 కోట్లను సమీకరించింది. దీని కోసం 1.33 కోట్ల తాజా ఈక్విటీ షేర్లను సెప్టెంబరు 25-27 మధ్య కాలంలో కంపెనీ విక్రయించింది. ఈ క్రమంలో ఒక్కో లాట్‌లో 50 షేర్లు చొప్పున విక్రయించింది. అంటే ఒక్క లాట్ కొనాలనుకున్న ఇన్వెస్టర్లు కనీసం రూ.15వేల పెట్టుబడి పెట్టాల్సి వచ్చింది. అప్‌డేటర్ సర్వీసెస్ ఐపిఒ చివరి రోజున 2.96 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. రిటైల్ విభాగంలో 1.45 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్ కొనుగోలుదారుల విభాగంలో 4.50 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషన్ ఇన్వెస్టర్ల విభాగంలో 0.89రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. అలాగే ఐపిఒ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.288 కోట్లను సమీకరించింది. దేశంలోని ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీస్ మేనేజ్‌మెంట్ మార్కెట్‌లో రెండవ అతిపెద్ద ప్లేయర్‌గా కొనసాగుతోంది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. ఏ దశలోనూ మార్కెట్లకు కొనుగోళ్ల అండ లభించలేదు. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాలు, బలహీన రూపాయి, అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, కీలక స్టాక్స్‌లో అమ్మకాలు మార్కెట్లను ప్రభావితం చేస్తున్నాయి. మిడ్, స్మాల్ క్యాప్స్‌లోనూ అమ్మకాలు వెల్లువెత్తడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం సెన్సెక్స్ 65,330.65 వద్ద నష్టాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 64,878,77వద్ద కనిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 286.06 పాయింట్లు క్షీణించి 65,226.04 వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 92.65పాయింట్లు క్షీణించి 19,436.10




పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, భారతీఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్స్, టాటాస్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, జెఎస్ డబ్ల్యూ స్టీల్, మారుతి సుజుకి, ఎల్‌అండ్‌టి, సన్‌ఫార్మా, బజాజ్‌ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# కాగ్నిజెంట్ నిర్ణయంతో విప్రో షాక్..

**ముంబై, అక్టోబరు 4:** ప్రస్తుతంవిప్రోలో జరుగుతున్న పరిణామాలు భారత ఐటి రంగంలో చర్చనీయాంశంగా మారింది. అగ్ర నాయక స్థానాలు వరుసగా ఖాళీ కావడం, వారికే ఇతర కంపెనీలు గ్యాలం వేయడంపై డిస్కషన్స్ నడుస్తున్నాయి. రెండు దశాబ్దాలకు పైగా విప్రోను ముందుకు తీసుకెళ్లడంలో అనేక స్థాయిల్లో ఇటీవల రాజీనామా చేసిన సీనియర్ అధికారి జతిన్ దలాల్ పని చేశారు. అయితే సడన్‌గా తాను కంపెనీని వీడాలనుకుంటున్నట్లు ఆయన చేసిన ప్రకటన బాంబు పేల్చింది. ప్రత్యర్థి టెక్ కంపెనీ కాగ్నిజెంట్‌లో చేరిక అటు




విప్రో యాజమాన్యంతో పాటు తోటి ఉద్యోగులను కూడా షాక్‌కి గురి చేసింది. అలాగే కాగ్నిజెంట్ జతిన్ దలాల్ కోసం యుఎస్‌లో నాన్-వర్కింగ్ వీసాను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న టెక్ దిగ్గజం కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ తన కొత్త చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్‌గా జతిన్ దలాల్‌ను ప్రకటించడం బ్రేకింగ్ న్యూస్ అయింది. ఇక్కడ అన్నింటి కంటే ముఖ్యంగా గమనించాల్సిన విషం ఆయనకు చెల్లిస్తున్న జీతంగురించి. అవును దలాల్ కొత్త కంపెనీలో తన పాత వేతనం కంటే దాదాపు 5రెట్లు అధిక వేతనాన్ని పొందుతున్నట్లు బయటకు రావడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిపోయింది. కాగ్నిజెంట్‌లో చేరిన జతిన్ దలాల్ వార్షిక మూల వేతనంగా 7,50,000 డాలర్లను పొందుతారు. ఇది విప్రో గతంలో అందించిన జీతం కంటే రెండింతలు ఎక్కువ. అలాగే దలాల్ వార్షిక ప్రాతిపదికన దాదాపు 52,00,000 డాలర్లు సంపాదించడానికి సిద్ధంగా ఉన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.